


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 7 జనవరి 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 77
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




- APPSC,TSPSC
- పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం శుద్ధ అష్టమి సా.4.37 వరకు, రేవతి సా.6.23, వర్జ్యం ఉ.7.26 నుంచి 8.56 వరకు
రాహుకాలం సా.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.24 నుంచి 9.12 వరకు తిరిగి రా.10.46 నుంచి 11.36 వరకు

# భారత్‌లో హెచ్‌ఎంపీవీ





6 లో

- మిగతా శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుంది
- ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- దేశంలో ఇన్‌ఫ్లుయెంజా మాదిరి వ్యాధులు లేదా తీవ్ర శ్వాసకోశ వ్యాధుల
- చిన్నారులు, వృద్ధుల్లో ఈ ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా కనిపిస్తుంది
- ఆందోళన అవసరం లేదన్న కేంద్ర ఆరోగ్యశాఖ

## చర్లపల్లి టెర్మినల్
# జాతికి అంకితం






3 లో

- చర్లపల్లి టెర్మినల్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ
- వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం చేసిన ప్రధాని
- హాజరైన సీఎం రేవంత్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్
- కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యమిస్తున్నామన్న మోడీ
- కేంద్రం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమీ సాధిస్తుందన్న సీఎం రేవంత్‌రెడ్డి



# పీకే దీక్ష భగ్నం

- అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఘర్షణకు దిగిన నిరసనకారులు
- బీపీఎస్సీలో అవకతవకలపై హైకోర్టులో పిటిషన్ వేస్తామని వెల్లడి
- 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ

వివరాలు-6లో

# తమిళనాడు అసెంబ్లీ నుంచి గవర్నర్ మళ్లీ వాకౌట్

### జాతీయ గీతాన్ని అవమానించారని ఆగ్రహం

తమిళనాడు రాష్ట్రంలో మరోసారి ప్రభుత్వానికి, గవర్నర్ కు మధ్య విబేధాలు తలెత్తాయి. ఈ సారి అసెంబ్లీలో జాతీయ గీతం వివాస్పదంగా మారింది. సోమవారం జనవరి 6, 2025న తమిళ నాడు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఆర్ ఎన్ రవి అసెంబ్లీ తన ప్రారంభ ప్రసంగాన్ని చద వాల్సి ఉండగా.. ఆయన ప్రసంగం చదవడానికి నిరాకరించారు. అసెంబ్లీ సమావేశం ప్రారంభంలో జాతీయ గీతం పాడలేదని ఆయన కారణం చూపించి.. ఇది జాతీయ గీతానికి జరిగిన అవమానమని అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు.



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# రెండో అతి పెద్ద ఫ్లైఓవర్

- ఫ్లైఓవర్ ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- రూ.799 కోట్లతో నిర్మించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జ్
- బెంగళూరు ప్రయాణీకులకు తప్పిన ట్రాఫిక్ ఇబ్బందులు



3 లో

## అభిమానులకు
# మెగా సాయం




2 లో

- అయిదు లక్షల సాయం ప్రకటించిన పవన్ కల్యాణ్
- నిర్మాత దిల్ రాజు సైతం ఆర్థిక సాయం అందజేత
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రకటన

రంగంపేట మండలం ఏడీబీ రోడ్డులో కార్గిల్ ఫ్యాక్టరీ సమీపంలో గేమ్ ఛేంజర్ ఈవెంట్‌కు వెళ్లి తిరిగి బైక్ పై వస్తుండగా వ్యాన్ ఢీకొట్టడంతో మణికంఠ (23), చరణ్ లు మరణించారు. విషయం తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వారి కుటుంబానికి సంతాప ప్రకటించారు.


# స్వర్ణ కుప్పం నా లక్ష్యం



2 లో

- రాష్ట్రానికి ముఖ్యమంత్రినైనా కుప్పానికి ఎమ్మెల్యేనే
- ఇక అన్ స్టాపబుల్ గా నియోజకవర్గ అభివృద్ధి
- మోడల్ నియోజకవర్గంగా, టూరిజం హబ్‌గా మార్చేందుకు నిర్దిష్ట ప్రణాళిక
- పీపీపీ విధానంతో కుప్పంను దశాదిశ మారుస్తా
- యువతకు ఉద్యోగ, ఉపాధి లక్ష్యంగానే అడుగులు
- స్వర్ణ కుప్పం విజన్-2029 డాక్యుమెంట్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

## అంతా ఇంతే!




ఈ రేస్ వల్లే మన 'కారు' ఢమాల్ అందేమో సార్

## రాజకీయాలకు అతీతంగా
# విద్యాభివృద్ధే మా లక్ష్యం




2 లో

- అందుకే స్ఫూర్తి ప్రదాతల పేర్లతో ప్రభుత్వ పథకాలు!
- చాగంటి సలహాలతో నైతిక విలువలపై పాఠ్యాంశాలు
- ఉండి అభివృద్ధికి రఘురామ చేస్తున్న కృషి భేష్
- టాటా సేవలకు గుర్తుగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్
- ఉండి నియోజకవర్గంలో మంత్రి లోకేష్ సుడిగాలి పర్యటన..

## బీసీల రాజ్యాంగ బద్ధమైన హక్కులు కోసం
# కేంద్రంపై ఒత్తిడి



3 లో

- పార్లమెంటులో బీసీ బిల్లుకై ఇరు రాష్ట్రాలు మద్దతు తెలపాలి
- తెలుగు రాష్ట్రాల సీఎంలు అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి
- కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ను ఏర్పాటు చేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

## సింగరేణి ఉద్యోగుల పిల్లల ఉన్నత
# విద్యకు ప్రభుత్వ కృషి

- చెమట చుక్కలకు తర్పీదు పథకాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు
- సింగరేణి యువతకు దేశ, విదేశాల్లో విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహనే లక్ష్యంగా వినూత్న కార్యక్రమం




3 లో

సింగరేణి విస్తరించి ఉన్న కోల్ బెల్ట్ ప్రాంతంలోని సింగరేణి ఉద్యోగుల పిల్లలు, స్థానిక యువతకు దేశ, విదేశాల్లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి వారిని మంచి స్థానాల్లో నిలిపేలా ప్రోత్సహించేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

సూర్య
విజయవాడ
మంగళవారం
7 జనవరి 2025



# వంద రోజుల్లో వంద రోడ్లు ప్రారంభం

పార్వతీపురం, : కూటమి ప్రభుత్వ పాలనలో వంద రోజులలో వంద పనులు సాధించి సాలూరు నియోజకవర్గం ఆదర్శంగా నిలిచింది. నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పించాలనే కృాఎతనిశ్చయంతో ఎమ్మెల్యేగా నియోజక వర్గాన్ని ముందుకు నడిపిస్తున్న స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్ని రకాల అవకాశాలను అందివుచ్చుకున్నారు. సిమెంట్ కాంక్రీట్ () రోడ్లు, డ్రైనేజీలను నిర్మించడానికి పల్లె పండగ పథకం క్రింద వచ్చిన అవకాశాన్ని చక్కగా అందివుచ్చుకున్నారు. సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల్లో రూ.357 లక్షలతో వందరోజుల్లో వంద పనులు విజయవంతంగా పూర్తి చేశారు. వీటితోపాటు గర్భిణుల సహాయకులు కోసం రూ.10.80 లక్షలతో అదనవు వసతి గృాహాన్ని నిర్మించి ఇప్పటికే ప్రారంభించారు. సాలూరు వంద పడకల ఆసుపత్రి పూర్తి చేయాలని చర్యలు చేపడుతున్నారు. పాచిపెంటలో రూ.1.80 కోట్లతో నిర్మించి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలకు అదనవు వసతి కల్పించారు. ఉపముఖ్యమంత్రి గత డిసెంబర్ 20న ప్రారంభోత్సవం చేసిన 19 పనుల్లో ఐదు రోడ్డు పనులు సాలూరు నియోజకవర్గానికి చెందిన పనులు ఉన్నాయి. సోమవారం మక్కువ మండలంలో నిర్మించిన 35 సి సి రహదారులను కాశీపట్నంలో మంత్రి సంధ్యా రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అన్ని మంచి రోజులేనని అన్నారు. రాష్ట్రంలోనే వినూత్నమైన వంద రోజుల్లో వంద రోడ్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో గుంతలతో రోడ్లు దారుణమైన స్థితిలో ఉన్నాయని, అభివృాఎద్ధి జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పల్లెలు, పట్టణాలు తేడా చూడకుండా తారు రోడ్లు, సీసీ రోడ్లను నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. గ్రామ కమిటీ గ్రామస్తులు అందరు ఏకగ్రీవంగా కోరుకున్న విధంగానే రోడ్ల నిర్మాణం పనులు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఆరు నెలల్లో మక్కువ మండపంలో 35 రోడ్లు, సాలూరు మండలంలో 22, పాచిపెంట మండలంలో 27 రోడ్లు, మెంటాడ మండలంలో 20 రోడ్లతో కలిపి మొత్తం 102 రోడ్ల నిర్మాణం పూర్తి చేసి, ప్రారంభోత్సవం చేసుకుంటున్నామని మంత్రి అన్నారు.



# స్వర్ణ కుప్పం నా లక్ష్యం

## గత ఐదేళ్ల విధ్వంస పాలనతో కుప్పం అభివృద్ధి నిలిచిపోయింది

● రాష్ట్రానికి ముఖ్యమంత్రినైనా కుప్పానికి ఎమ్మెల్యేనే ● ఇక అన్ స్టాపబుల్ గా నియోజకవర్గ అభివృద్ధి ● మోడల్ నియోజకవర్గంగా, టూరిజం హబ్‌గా మార్చేందుకు నిర్దిష్ట ప్రణాళిక ● పీపీపీ విధానంతో కుప్పంను దశాదిశ మారుస్తా ● యువతకు ఉద్యోగ, ఉపాధి లక్ష్యంగానే అడుగులు

● స్వర్ణ కుప్పం విజన్-2029 డాక్యుమెంట్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రదాన ప్రతినిధి: రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అయినా కుప్పానికి ఎమ్మెల్యేనే అని, 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన కుప్పం ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకులు కక్షపూరితంగా కుప్పం అభివృద్ధిని అడ్డుకున్నారని, టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై కుప్పం అభివృాఎద్ధి అన్ స్టాపబుల్ అని, అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకే స్వర్ణ కుప్పం విజన్ 2029 నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్ 2029 డాక్యుమెంట్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఆవిష్కరించారు. ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి వివరించారు.

**కుప్పంలో అభివృద్ధి పరుగులు**

2024 ఎన్నికల తర్వాత నేను 2వ సారి కుప్పం వచ్చాను. కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ఏర్పాటు చేసి దానికి స్పెషల్ ఆఫీసర్ గా యువ ఐఏఎస్ కు బాధ్యతలు అప్పగించా. కుప్పంలో దాదావు 65 వేల కుటుంబాల వరకూ ఉన్నాయి. ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకున్నాము. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేస్తాం. కుప్పం నియోజకవర్గంలో పేదరికం లేకుండా ఉండేందుకు ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. పెద్ద ఎత్తున పరిశ్రమలు స్థాపించి 15 వేల ఉద్యోగాల కల్పన,100 శాతం సోలరైజేషన్, రహదారుల నిర్మాణం, జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు, నైవుణ్య శిక్షణా కేంద్రాల ఏర్పాటు, కార్గో ఎయిర్ పోర్టు పూర్తిచేయడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం, అర్హులకు పెన్షన్లు, దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు పంపిణీ, సూపర్ స్పెషాలిటీ ఏరియా ఆస్పత్రి నిర్మాణం, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత నీరు, ఎలక్ట్రికల్ సైకిళ్ల పంపిణీ, డ్వాక్రా మహిళలకు ప్రోత్సాహకాలు అందించి కుప్పం నియోజకవర్గాన్ని మోడ్రన్, టూరిజం హబ్‌గా తయారు చేయడం వంటి నిర్దిష్ట ప్రణాళికతో స్వర్ణ కుప్పం విజన్ 2029 రూపొందించామని అన్నారు.

**ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం**

గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంస పాలన జరిగింది. వ్యవస్థలను భ్రష్టుపట్టించారు. ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. ఎవరినీ స్వేచ్ఛగా మాట్లాడనివ్వలేదు. ప్రజలను అణిచివేశారు. వారికి మంచి చేయాలనే ఆలోచన లేదు . రాష్ట్రం మళ్లీ అభివృద్ధి బాట పట్టాలంటే వైసీపీని ఓడించాలని నేనూ, నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్ ఇచ్చిన పిలువుకు మీరు స్పందించి బ్రహ్మరథం పట్టారు. నేను సుధీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేశాను. పదేళ్లు ప్రతిపక్షనేతగా పనిచేశాను. రాజకీయాలంటే ఆషామాషీగా తీసుకోకుండా పబ్లిక్ పాలసీ తీసుకొస్తే చరిత్ర తిరగరాయొచ్చని భావించాను. అదే అమలు చేసి అద్భుత ఫలితాలు సాధించాను. ఒక సమర్థ నాయకుడు ఉంటే ఏదైనా సాధ్యమని నిరూపించిన పార్టీ తెలుగుదేశమే. ద్రవిడ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్ దే. దురదృాఎష్టవశాత్తు దేవాలయం లాంటి యూనివర్సిటీలను కూడా రాజకీయ వునరావాస కేంద్రాలుగా వైసీపీ వాడుకుంది. వర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటాము.

**ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యం**

నేను నాడు విజన్-2020 అని నినాదం ఇస్తే కొంతమంది హేళన చేశారు. 1995లో నేను సీఎంగా ఉన్నప్పుడు సైబరాబాద్ ప్రాంతమంతా రాళ్లు, రప్పలు. అక్కడ ఐటీని అభివృద్ధి చేసేందుకు హై టెక్ సిటీ నిర్మించాను. ప్రపంచంలోనే ఐటీ సిటీగా హైదరాబాద్ తయారవుతుందని ఆనాడే చెప్పాను. నాడు టీడీపీ హయాంలో వేసిన వునాది కారణంగా తలసరి ఆదాయంలో నేడు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. కష్టపడి పనిచేస్తే సాధించలేనిదేమీ లేదు. మనమంతా సమిష్టిగా పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చు. మహాత్ముడు స్వాతంత్ర్యం సాధించారు. పేద కుటుంబంలో వుట్టిన అంబేద్కర్ రాజ్యాంగం రాశారు. మన తెలుగుబిడ్డ పీవీ. నరసింహారావు ప్రధానిగా దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో నీటి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాము. జూన్ లోగా హంద్రినీవా జలాలను పాలారు వాగుకు తీసుకొస్తా. ఈ వాగుపై చెక్ డ్యామ్ కూడా నిర్మిస్తా. నీటి భద్రత, కరవు నివారణ కోసం గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్లేందుకు ప్రణాళిక రూపొందించాం. టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మార్చడంతో పాటు ఖర్చు తగ్గించే విధానాలపై దృష్టి పెట్టాను. స్వర్ణాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి ఉధృాఎతంగా తీసుకెళ్తున్నాము. భవిష్యత్ లో డీప్ టెక్నాలజీ దే హవా. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చి 150 సేవలు అందించబోతున్నాము. దక్షిణ భారతదేశంలో సంవత్సరాల తరబడి జనాభా పెరుగుదల రేటు క్షీణించడం ఆందోళన కలిగిస్తోంది. ఏపీ జనాభా గ్రోత్ రేట్ 1.5 % .దక్షణ కొరియా .5% గా ఉంది. దీనిపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం ద్రవిడ యూనివర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానమిచ్చి కుప్పం అభివృద్ధికి తీసుకుంటున్న ప్రణాళికలను వివరించారు.


# అభిమానులకు మెగా సాయం

● అయిదు లక్షల సాయం ప్రకటించిన పవన్ కల్యాణ్
● నిర్మాత దిల్ రాజు సైతం ఆర్థిక సాయం అందజేత
● బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రకటన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రంగంపేట మండలం ఏడీబీ రోడ్డులో కార్గిల్ ఫ్యాక్టరీ సమీపంలో గేమ్ ఛేంజర్ ఈవెంట్‌కు వెళ్లి తిరిగి బైక్ పై వస్తుండగా వ్యాన్ ఢీకొట్టడంతో మణికంఠ (23), చరణ్ లు మరణించారు. విషయం తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వారి కుటుంబానికి సంతాప ప్రకటించారు.. తక్షణసాయం ఒక్కొకరికి అయిదు లక్షలు చొప్పున ఆర్థికసాయం అందజేస్తునట్లు ప్రకటించారు.. అదేవిధంగా చేమ్ ఛేంజర్ చిత్ర యూనిట్ తరుపున దిల్ రాజు సైతం ఒక్కొక్క కుటుంబానికి అయిదు లక్షలు అందజేయనున్నట్లు తెలిపారు.. అలాగే వారి కుటుంబాలు చిత్ర యూనిట్ అండగా ఉంటుందని ప్రకటించారు.

# వక్ఫ్ బోర్డ్ చైర్మన్ నివాసానికి పుదుచ్చేరి సీఎం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వుదుచ్చేరి ముఖ్యమంత్రి, ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ అధినేత ఎన్. రంగస్వామి ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ నివాసానికి సోమవారం విచ్చేవారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అజీజ్ నివాసంలో అల్పాహారం సేవించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ..తను వక్ఫ్ చైర్మన్ గా ఎన్నిక కావడంతో ముఖ్యమంత్రి కి తనకి ఉన్న సాన్నిహిత్యం వల్ల తనను అభినందించేందుకు నెల్లూరులోని తన నివాసానికి వచ్చారని తెలిపారు. చంద్రబాబు ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావటం ఆంధ్ర రాష్ట్ర ప్రజల అదృాఎష్టమని చంద్రబాబు అడ్మినిస్ట్రేషన్ చాలా బాగుంటుందని రంగస్వామి కొనియాడారు అని తెలిపారు.

# రాజకీయాలకు అతీతంగా విద్యాభివృద్ధే మా లక్ష్యం

● అందుకే స్ఫూర్తి ప్రదాతల పేర్లతో ప్రభుత్వ పథకాలు! ● చాగంటి సలహాలతో నైతిక విలువలపై పాఠ్యాంశాలు ● ఉండి అభివృద్ధికి రఘురామ చేస్తున్న కృషి భేష్ ● టాటా సేవలకు గుర్తుగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ● ఉండి నియోజకవర్గంలో మంత్రి లోకేష్ సుడిగాలి పర్యటన..




భీమవరం, సూర్య బ్యూరో : విద్యార్థులు భవిష్యత్ మార్గ నిర్దేశకులు అని, పాఠశాల విద్య నుండే ఉన్నతంగా చదివి మంచి భవిష్యత్తుకు ఏర్పరచుకోవాలని రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, మానవ వనరుల అభివృాఎద్ధి శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.సోమవారం ఉండి నియోజకవర్గంలో పలు అభివృాఎద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ విద్యను రాజకీయాలకు అతీతంగా ఉంచేందుకే విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను, సంస్కృాఎతిని గుర్తుచేసేలా విద్యారంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి, వాటిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నామని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దాలన్నదే తమ అభిమని అన్నారు. విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని నేను మొదటి నిర్ణయం తీసుకున్నాను అన్నారు. నేను మంత్రి అయిన వెంటనే రాజకీయ నాయకుల ఫోటోలు, రంగులు తీసేయమని ఆదేశాలు జారీ చేసానన్నారు. స్కూల్స్ లో ఒక్క జాబ్ మేళాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు నిర్వహించకూడదు అని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. రాజకీయ కార్యక్రమాలకు పిల్లల్ని తీసుకోని వెళ్ళకూడదు అని స్ట్రిక్ట్ గా చెప్పానని లోకేష్ తెలిపారు. 108 ఏళ్ల చరిత్ర కలిగి ఇటీవల ఆధునీకరించిన ఉండి జెడ్పి హై స్కూల్ భవనంతోపాటు బ్యాడ్మింటన్, టెన్నిస్ కోర్టులను మంత్రి లోకేష్ ప్రారంభించారు. హైస్కూలునుంచి గ్రామంలోకి రూ.18లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఉండి హైస్కూలు నుంచి పెదఅమిరంలో దివంగత రతన్ టాటా విగ్రహాన్ని ఆవిష్కరించారు. తర్వాత రతన్ టాటా మార్గ్ గా నామకరణం చేసిన భీమవరం ఉండి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. సాగి ప్రసాదరాజు సౌజన్యంతో 35లక్షలతో వాటర్ ప్లాంట్ ను మంత్రి లోకేష్ వేదికపై నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన అమిరంలోని ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... 108ఏళ్ల చరిత్ర కలిగిన ఈ స్కూలు ప్రారంభోత్సవానికి రావడం నా అదృాఎష్టంగా భావిస్తున్నా. మనసున్న మహారాజు పీవీజీ రాజు విద్యాభివృాఎద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేసారన్నారు. ఆయన ఆస్తులు దానం చేసి ఎన్నో స్కూల్స్ ఏర్పాటు చేసారన్నారు. విద్యను అందరికీ అందుబాటులోకి తెచ్చారని, ఎయిడెడ్ స్కూల్స్ వ్యవస్థను ప్రారంభించడం జరిగిందన్నారు. సిరీస్ రాజు గారి లాంటి ఎంతో మంది గొప్ప వాళ్ళు ఈ స్కూల్ లో చదువుకున్నారనీ తెలిసిందన్నారు. సమావేశానికి వచ్చిన విద్యార్థులను చూస్తే కాలేజి రోజులు గుర్తు వస్తున్నాయన్నారు. కాలేజీలో ఫ్రెండ్ షిప్ జీవితాంతం గుర్తుంటుందన్నారు. 2019-24వరకు కుటుంబం ఇబ్బందులు పడినప్పుడు నాకు స్నేహితులు అండగా నిలిచారనీ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తల్లిదండ్రులకు చెప్పలేని విషయాలను మిత్రులకు చెప్పి పరిష్కరించుకోవాలన్నారు. నాకు కఠినమైన ప్రయాణం ఇష్టం. మంగళగిరిలో 1985 తర్వాత టిడిపి గెలవలేదు. 2019లో 5,300 ఓట్లతో ఓడిపోయా. అయిదేళ్లు నియోజకవర్గానికి వదలకుండా కష్టపడ్డా. ప్రజల ఆశీస్సులతో 91వేల మెజారిటీతో గెలిచాను. దేవుడు ఒక్కొకరికి ఒక్కో రకమైన పరీక్ష పెడతాడు. పరీక్షను జయించే శక్తి మనకు ఇస్తాడు. సంకల్పంతో పనిచేస్తే ఏదైనా సాధించగలం. నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి జీవన ప్రయాణం చేయాలన్నారు.

**టాటా గ్రూవును అగ్రగామిగా తీర్చిదిద్దిన రతన్**

టాటా గ్రూప్ రతన్ టాటా హయాంలోనే 10 వేల కోట్ల డాలర్ల వ్యాపార సామ్రాజ్యంగా అవతరించింది. టాటా గ్రూవును సాల్ట్ నుంచి సాఫ్ట్ వేర్ వరకు తీసుకెళ్లారు. లక్షలాదిమందికి ఉద్యోగాలు కల్పించారు. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు 50 స్టార్టప్ లలో పెట్టుబడి పెట్టారు. తన సమర్థ నాయకత్వంలో ఆయన టాటా మోటార్స్, టాటా స్టీల్, టీసీఎస్, టాటా పవర్, టాటా కెమికల్స్, ఇండియన్ హోటల్స్, టాటా టెలీ సర్వీసెస్ సంస్థలను అగ్రశ్రేణి సంస్థలుగా తీర్చిదిద్దారు. టీసీఎస్ ను.. దేశంలో వెయ్యికోట్ల డాలర్ల వార్షిక ఆదాయం మైలురాయి దాటిన తొలి భారత ఐటీ కంపెనీగా నిలిపారు. ఇండికా కారును దేశీయంగా అభివృాఎద్ధి చేయడం ద్వారా, భారత ఆటోమొబైల్ కంపెనీలకు సొంతంగా కార్లను అభివృాఎద్ధి చేసే సత్తా లేదన్న వాదానికి ఆయన తెరదించారు. టాటా గ్రూప్ నుంచి గతంలో ప్రభుత్వ పరమైన ఎయిరిండియాను మళ్లీ టాటాల పరిధిలోకి తేవాలన్నది రతన్ టాటా చిరకాల వాంఛ. అందులో భాగంగానే తమ గ్రూప్ వ్యవస్థాపకుడు జేఆర్డీ టాటా ప్రారంభించిన ఎయిర్ ఇండియాను మళ్లీ తమ పరిధిలోకి తేవాలనే ఏకైక లక్ష్యంతోనే ఎయిర్ ఇండియాను టాటా కొనుగోలు చేశారు. టాటా ను ఇండియాలోనే కాకుండా ప్రపంచ పటం పై పెట్టిన గొప్ప వ్యక్తి పద్మవిభూషణ్ రతన్ టాటా. 1961లో టాటా గ్రూప్లో చేరిన రతన్ టాటా దేశ పారిశ్రామిక, వాణిజ్య రంగ వురోగతిలో కీలకపాత్ర పోషించించారు. వ్యాపారాలు చేయడం వేరు...విలువలతో కూడిన వ్యాపారాలు చేయడం వేరు. అలాంటి వారు అరుదుగా ఉంటారు. ఆ కోవలోకి వచ్చే మహనీయుడు రతన్ టాటా. అహర్నిశలు దేశం గురించి ఆలోచించిన రతన్ టాటా విగ్రహం పెట్టిన రఘురామ కృష్ణంరాజుకు అభినందనలు.

**దేశాభివృద్ధిలో రతన్ టాటా కీలకపాత్ర**

ఒక వ్యాపార వేత్తగా ఉండి కంట్రీ ఫస్ట్ అనే నినాదానికి కట్టుబడి చివరి వరకు పనిచేసిన వారు రతన్ టాటా. భారతీయ కంపెనీల సమర్థను ప్రపంచానికి చాటిన గొప్ప పారిశ్రామిక వేత్త, విజనరీ రతన్ టాటా. ఇతర దేశాల కంపెనీలను కొనుగోలు చేసి విజయవంతంగా నడిపిన గొప్ప వ్యక్తి ఆయన. టాటా కంపెనీ పేరు వినగానే ఒక గౌరవం, ఒక ఆదరణ, ఒక నమ్మకం కలుగుతుంది. కోట్ల మంది విశ్వాసాన్ని పొందడం, దాన్ని దశాబ్దాలుగా కొనసాగించడం చిన్న విషయం కాదు. దీని వెనక ఎంతో దీక్ష, పట్టుదల, చిత్తశుద్ధి ఉంది. రతన్ టాటా సామాజిక కార్యక్రమాలకు కూడా పెద్ద ఎత్తున ఆర్థిక సాయం చేసి ఉదారతను చాటుకున్నారు. మా అమ్మమ్మ క్యాన్సర్ తో చనిపోతే ఎన్టీఆర్ గారు హైదరాబాద్ లో వరల్డ్ క్లాస్ వైద్యం ఉండాలనే ఉద్దేశంతో బసవతారకం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుచేశారు. ఆ సంస్థ కోసం 1992లో రతన్ టాటా 25కోట్లు విరాళం ఇచ్చారు. 2014 హుద్ హుద్ తుపాను సమయంలో టాటా ట్రస్ట్ సిఇఓకు నేను ఫోన్ చేస్తే 30సెకన్లలో 3కోట్లు సమకూర్చారు. డబ్బివ్వడం గొప్పకాదు, మాకు ఎటువంటి ప్రచారం అవసరం లేదన్నారు. ఆ మహనీయుడు చనిపోయేముందు నేనే బాంబే హౌస్ కు వెళ్లారు. అప్పటికే తీవ్ర అనారోగ్యంతో ఉన్నారు. టాటా చైర్మన్ చంద్రశేఖరన్ టిసిఎస్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి 10వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు.

# రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా మార్చడమే లక్ష్యం

● ఆంధ్రప్రదేశ్ శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు
● ఘనంగా ప్రారంభమైన విజ్ఞాన్ స్రవంతి క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్గా మార్చడమే లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు అన్నారు. స్థానిక గుంటూరు నగరం పెదపలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించే విజ్ఞాన్ స్రవంతి క్రీడా, సాంస్కృాఎతిక ఉత్సవాలు2025 ఘనంగా ప్రారంభించారు. తొలిరోజు సోమవారం కబడ్డీ, క్రికెట్ వంటి క్రీడాంశాలతో పాటు నృాఎత్యం, సంగీతం, సాహిత్యం, చిత్రలేఖనం వంటి అంశాల్లో పోటీలు నిర్వహించారు. తొలిరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చిందని తెలియజేసారు. స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ఒలింపిక్స్ క్రీడల్లో బంగారు పతకం సాధించిన వారికి రూ.7 కోట్లు నగదు ప్రోత్సాహకంతో పాటు గ్రూప్1 ఉద్యోగాన్ని తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఆసియా క్రీడలు, ఖేలో ఇండియా.. తదితర క్రీడల్లో సత్తాచాటిన వారికి అందుకు అనుగుణంగా పారితోషికాలు అందిస్తుందని వెల్లడించారు. క్రీడాకారులకు చేయూతనందిచాలనే ఉద్దేశంతో ట్రస్ట్ బోర్డు ఏర్పాటు, స్పోర్ట్స్ మెటీరియల్ అందుబాటులోకి తేవడం, ఇన్సెంటివ్స్ అందించడం, ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించడంతో పాటు తగిన శిక్షణ అందించాలనే అంశాలను స్పోర్ట్స్ పాలసీలో చేర్చినట్లు వివరించారు. అలాగే ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ శాతాన్ని తమ ప్రభుత్వం పెంచిందని.. క్రీడల్లో సత్తాచాటిన వారికి డైరెక్ట్ యూనిఫామ్ జాబ్స్ అందించేలా చర్యలు తీసుకుందని తెలిపారు. అమరావతి ప్రాంతంలో ఒకే చోట అన్ని క్రీడలను ఆడే విధంగా జాతీయ స్థాయి ప్రామాణాలతో కూడిన అమరావతి స్పోర్ట్స్ క్యాపిటల్ను తీసుకురావాలనే కృాఎత నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని వెల్లడించారు. ప్రతి స్కూల్కి కూడా గ్రౌండ్ ఉండాలని జీవో జారీ చేయడం జరిగిందని తెలిపారు. క్రీడలంటే కేవలం ఆటలే కాదు.. క్రీడలు ఆత్మగౌరవానికి సంబంధించినవని, దేశం ప్రతిష్టను పెంచేవని చెప్పారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృాఎష్ణదేవరాయలు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటుగా క్రీడలు, ఇతర రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చి వారి విద్యాభివృాఎద్ధికి, ఉజ్వల భవిష్యత్కు కృాఎషి చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులందరూ కొత్త టెక్నాలజీలను నేర్చుకోవడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలన్నారు. ఎల్లప్పుడూ భవిష్యత్తు ప్రయత్నాలకు సంబంధించి మిమ్మల్ని మీరు సిద్ధంగా ఉంచుకోండి. నేర్చుకునే క్రమంలో ఉండటానికి ప్రయత్నించండి. ఎప్పటికప్పుడు మీరు మిమ్మల్ని అప్డేట్ చేసుకుంటూ ఉండండని పిలువునిచ్చారు. కార్యక్రమంలో విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీ.అనురాధ, నిరుల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.రాధిక, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈడీ విచారణకు విజయసాయిరెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ఇవాళ ఈడీ విచారణకు హాజరయ్యారు. కాకినాడ సీ పోర్టు, సెజ్ కేసులో ఆయన హైదరాబాద్ బషీర్ బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి వచ్చారు. కాకినాడ సీ పోర్టు, సెజ్ కు సంబంధించి అక్రమంగా షేర్లను బదలాయించుకున్నట్టు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి.కర్నాటి వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు ఏపీ సీఐడీ గతంలో కేసు నమోదు చేసింది. సీఐడీ కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసింది. కేసు విచారణకు హాజరుకావాలంటూ ఈడీ ఇచ్చిన నోటీసుల మేరకు ఆయన ఈడీ కార్యాలయానికి వచ్చారు.

# రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరిగేలా నిబంధనలు సరళతరం చేస్తున్నాం




● బిల్డర్లు,డెవలపర్లు నిబంధనలు పాటించి ప్రభుత్వానికి సహకరించాలి ● రెండు రోజుల్లో భవన నిర్మాణాలకు కొత్త రూల్స్ జారీ చేస్తాం ● రెరా,టీడీఆర్ ల పెండింగ్ దరఖాస్తులను ఈ నెలాఖరులోగా పరిష్కరిస్తాం ● ఏపీ రెరా లో గ్రీవెన్స్ స్పెషల్ డ్రైవ్ తర్వాత మీడియాతో మాట్లాడిన మంత్రి నారాయణ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరగాలనేది సీఎం లక్ష్యమని...దానికనుగుణంగానే నిబంధనలు సరళతరం చేస్తున్నామన్నారు మంత్రి నారాయణ...రెరాలో అపరిష్కృాఎతంగా ఉన్న పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై మంత్రి నారాయణ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.విజయవాడ పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్ లో ఉన్న రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) కార్యాలయంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి,రెరా ఛైర్మన్ కన్నబాబు,రెరా సభ్యులు, అధికారులతో కలిసి మంత్రి ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.క్రెడాయ్,నరెడ్కో ప్రతినిధులతో పాటు బిల్డర్లు,డెవలపర్లు,ప్రజల నుంచి మంత్రి నారాయణ స్వయంగా వినతులు స్వీకరించారు...ప్రతి దరఖాస్తుకు సంబంధించి వూర్తిగా వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు పెండింగ్ లో ఎందుకు పెట్టాల్సి వచ్చిందో అధికారులను వివరణ అడిగారు మంత్రి...ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

**బిల్డర్లు,డెవలపర్లు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి**

భవనాలు,ప్లాట్లు కొనుగోలుచేసేవారు ప్రకటనలు చూసి మోసపోకుండా ఉండేలా చూడటమే రెరా లక్ష్యం అన్నారు మంత్రి..కేంద్ర చట్టం ప్రకారం రాష్ట్రంలో 2016లో రెరా చట్టం అమల్లోకి వచ్చింది...అప్పటి నుంచి కేంద్రం ఇచ్చిన నిబంధనలు రాష్ట్రంలో తూ.చ.తప్పకుండా అమలుచేసేలా ముందుకెళ్తున్నామన్నారు...రెరాలో ఇప్పటివరకూ 167 దరఖాస్తులు వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్నాయి..కొన్ని దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని ఫిర్యాదులు వచ్చాయి...దీంతో ఈ రోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాం..రాష్ట్రం నలుమూలల నుంచి 30 మంది క్లయింట్లు,బిల్డర్లు,డెవలపర్లు తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చారు...ఆయా దరఖాస్తుల కు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసాం..పెండింగ్ అప్లికేషన్లు అన్నీ ఈ నెలాఖరులోగా క్లియర్ చేస్తాం.ఇతర రాష్ట్రాల్లో అమలు చేసిన విధానాలను కూడా కొన్ని పరిశీలించాం...అయితే రెరా నిబంధనలు మరింత సరళతరం చేసేలా కమిటీ వేసి ముందుకెళ్తామన్నారు

రెరా అనుమతులు ఆఫ్ లైన్ లో కాకుండా ఆన్ లైన్ లో జరిగేలా త్వరలో మార్పులు చేస్తున్నామన్నారు .167 దరఖాస్తు లు పెండింగ్లో ఉండగా ఈనెలాఖరుకు పరిష్కరించాలని ఆదేశించాం...గత ప్రభుత్వంలో బిల్డర్లు,డెవలపర్లతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారు...రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరగాలనేది సీఎం చంద్దరబాబు లక్ష్యమని...అందుకు అనుగుణంగా భవన,లేఅవుట్ల అనుమతులను సరళతరం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు..భవన నిర్మాణాలకు సంబంధించి కొత్తగా రూపొందించిన నిబంధనలను వచ్చే గురువారం జారీ చేస్తామని మంత్రి చెప్పారు...బిల్డర్లు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

**ఈనెలాఖరులోగా పెండింగ్ టీడీఆర్ బాండ్లు అన్నీ జారీ చేస్తాం**

తణుకు,తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీలో అక్రమాలు జరగడంతో వాటితో పాటు కొన్నాళ్లపాటు అన్నిచోట్లా బాండ్ల జారీ నిలిపివేసాం...తాజాగా ఒకట్రెండు చోట్ల మినహా మిగిలిన అన్నిచోట్లా పెండింగ్ లో ఉన్న టీడీఆర్ బాండ్లను జారీ చేస్తున్నామన్నారు...గత మూడు రోజులుగా ప్రతి రోజూ అన్ని మున్సిపాల్టీల కమిషనర్ లతో టీడీఆర్ బాండ్ల జారీపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మంత్రి చెప్పారు...తణుకులో టీడీఆర్ కుంభకోణంపై విచారణ వూర్తయిన తర్వాత సీఎం చంద్రబాబుతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు...ప్రస్తుతం రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న వాటిలో 321 టీడీఆర్ ల వెరిఫికేషన్ వూర్తయిందని....మరో 501 టీడీఆర్ ల వెరిఫికేషన్ జరగాల్సి ఉందన్నారు..విశాఖపట్నంలో 184,తిరుపతిలో 153,కర్నూలు లో 93,గుంటూరులో 120,కాకినాడలో 91,రాజమండ్రిలో 50,కడపలో 46,విజయవాడలో 30తో పాటు ఇతర కార్పొరేషన్ లలో మరికొన్ని పెండింగ్ లో ఉన్నాయన్నారు.మొత్తంగా 822 టీడీఆర్ లకు సంబంధించి ఈనెలాఖరుకల్లా జారీ ప్రక్రియ వూర్తిచేస్తామన్నారు మంత్రి నారాయణ.

**బీపీఎస్,ఎల్ ఆర్ ఎస్ లపై కోర్టు ఆదేశాలపై అధ్యయనం చేస్తున్నాం**

రాష్ట్రంలో అనధికారిక లే అవుట్లు చాలా వరకూ ఉన్నాయన్నారు మంత్రి నారాయణ...ఎక్కడెక్కడ ఎన్నెన్ని అక్రమ లే అవుట్లు ఉన్నాయనే దానిపై ఇప్పటికే ఒక క్లారిటీ వచ్చిందన్నారు...అలాంటి అనుమతులు లేని లే అవుట్ల లో ప్లాట్లు కొనడం ద్వారా కొనుగోలుదారులు అనేక ఇబ్బందులు పడతారన్నారు.మరోవైవు భవన,లేఅవుట్ల క్రమబద్దీకరణపై కోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై అధ్యయనం చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

# బలపడుతున్న విశ్వహిందూ పరిషత్

● ప్రధాన ఎజెండాగా ఆలయాల పరిరక్షణ, హిందూ ధర్మ పరిరక్షణ
● అన్ని పార్టీల్లోని అభిమానుల కలయిక

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశ్వహిందూ పరిషత్ శంఖం పూరించింది. తెలుగు రాష్ట్రాల్లో హిందూత్వ నినాదం మారు మ్రోగింది. కృాఎష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలోని ఒక స్కూలు ఆవరణలో ఏర్పాటు చేసిన సభకు సమారు 3లక్షల మంది హిందూత్వ వాదులు హాజరయ్యారు. ఈ సభకు పార్టీలకు సంబంధం లేకుండా వచ్చారు. అన్ని పార్టీల్లో పనిచేస్తున్న కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు. శంఖారావ సభకు విశ్వహిందూ పరిషత్ జాతీయ అధ్యక్షుడు అలోక్ కుమార్, ఉపాధ్యక్షుడు గోకరాజు గంగరాజు, కొండవీటి జ్యోతిర్మయి వంటి నేతలు హాజరయ్యారు. వీరితో పాటు పలు పీఠాలకు చెందిన పీఠాధిపతులు, గొప్ప దేవాలయాలుగా భావిస్తున్న కమిటీల నేతలు 'హైందవ శంఖారావ' సభలో పాల్గొని మాట్లాడారు. ఆలయాల పరిరక్షణ, హిందూ ధర్మ పరిరక్షణ ప్రధాన ఎజెండాగా సభ జరిగింది. ఆలయాలపై ప్రభుత్వ అజమాయిషీ ఉండకూడదట.. ఆలయాలపై ప్రభుత్వ అజమాయిషీ ఉండకూడదు. ఆలయాలకు వచ్చే ఆదాయం కొత్త ఆలయాల నిర్మాణం, వూజారుల జీతాలు వంటి వాటికి మాత్రమే ఖర్చు పెట్టాలి. వూజారులకు రిటైర్డ్ మెంట్ అంటూ ఉండకూడదు. బదిలీలు ఉండ కూడదు. జీవిత కాలం అక్కడే పనిచేయాలని వక్తలు సభలో ఉద్ఘాటించారు. అయోధ్యలోని రామాలయంపై ప్రభుత్వ అజమాయిషీ లేదు. మందిర నిర్వహణ, వూజా విధానాలు, ఉత్సవాల నిర్వహణ, అర్చకుల ఎంపిక, అన్నీ పారదర్శకంగా జరుగుతున్నాయి. ఎక్కడా ప్రభుత్వ జోక్యం లేదు.



# నేడు మన ఆలోచన ఆధ్వర్యంలో బీసీలకు రాజకీయ శిక్షణ తరగతులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మన ఆలోచన ఆధ్వర్యంలో బీసీలకు రాజకీయ చైతన్య శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు ఆలోచన వ్యవస్థాపకులు అవేర్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కటకం నర్సింగరావు తెలిపారు. జనవరి 6-01-2024 సోమవారం సాయంత్రం నుండి 7-01-2024 మంగళవారం సాయంత్రం వరకు యాదగిరిగుట్ట లోని పద్మశాలి సత్రం పాత లక్ష్మీనరసింహ స్వామి టెంపుల్ రోడ్డు యాదగిరిగుట్ట లోని పద్మశాలి సత్రంలో శిక్షణ శిబిరాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ శిక్షణ శిబిరంను బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. పొలిటికల్ సైన్స్ రిటైర్డ్ ప్రొఫెసర్ శ్రీనివాసులు, విజీఆర్ నారగోని, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, బీసీ సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యారావు లు సలహాలు అంద జేస్తారని తెలిపారు. సమాలోచన శిక్షణ శిబిరం కోసం గ్రూపు లీడర్లు సభ్యులందరు తప్పని సరిగా సాయంత్రం 4 గంటల వరకు నాగోల్ లోని మన ఆలోచన కేంద్ర (అవేర్ ఫౌండేషన్) కార్యాలయం వద్దకు చేరుకోగలరు. అందరం సామూహికంగా బయలుదేరాలి కాబట్టి సభ్యులు సమయానికి రావాల్సిందిగా కోరారు. ఇప్పటి వరకు "ఆలోచన" పేరుతో కార్యక్రమాలు నిర్వహించుకున్నాము. ఇకముందు సంస్థ యొక్క పేరును శిబిరంలో ప్రకటించడం జరుగుతుంది కాబట్టి సభ్యులు సంస్థ యొక్క పేరు ఎలా ఉండాలో మంచి పేరును ఆలోచించి తమ, తమ అభిప్రాయాలను లిఖిత పూర్వకంగా శిబిరంలో తెలియజేయాల్సి ఉంటుందని కటకం నరసింగ రావు తెలిపారు.



# చర్లపల్లి టెర్మినల్ జాతికి అంకితం

■ వర్చువల్ గా ప్రారంభించి చేసిన ప్రధాని ■ కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యమిస్తున్నామన్న మోడీ ■ హాజరైన సీఎం రేవంత్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ■ కేంద్రం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమీ సాధిస్తుందన్న సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: చర్లపల్లి రైల్వే టెర్మినల్ను ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్గా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. సాంకేతికత, అత్యాధునిక సౌకర్యాలతో రూ.413 కోట్లతో దీన్ని నిర్మించారు. కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి వర్చువల్గా పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు కిషన్రెడ్డి బండి సంజయ్ హాజరయ్యారు. గత ఏడాది డిసెంబరు 28న ఈ టెర్మినల్ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరిగాయి. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంతో ఆ కార్యక్రమం వాయిదా పడింది.

కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మెట్రో నెట్వర్క్ 1000 కిలోమీటర్లకు పైగా పరిధి విస్తరించిందని చెప్పారు. జమ్మూ కశ్మీర్, ఒడిశా, తెలంగాణ లో కొత్త కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయని పేర్కొన్నారు. "ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. రైల్వే రంగంలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఆధునికీకరణతో పాటు ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరుస్తున్నాం. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. వందే భారత్ ఎక్స్ప్రెస్ వంటి హైస్పీడ్ రైళ్లు పరుగులు పెడుతున్నాయి. వీటిలో స్లీపర్ వంటి సౌకర్యాలను కల్పించనున్నాం. కొత్త రైల్వే ట్రాక్లతో పాటు అండర్ బ్రిడ్జి నిర్మాణాలు వేగవంతం చేస్తున్నాం. చర్లపల్లి టెర్మినల్ ద్వారా సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లపై ఒత్తిడి తగ్గుతుంది. దేశవ్యాప్తంగా హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోంది. దేశంలో 35 శాతం విద్యుదీకరణ పూర్తయింది. వందేభారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు తెచ్చాం. దశాబ్ద కాలంలో రైల్వే కొత్త రూపు సంతరించుకుంది. రైల్వేల ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్నే మారుస్తోంది." అని మోదీ చెప్పారు




**ధన్యవాదాలు తెలపిన సీఎం రేవంత్**

చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధానికి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. బందర్ పోర్టు రైల్వే లైన్కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నానని అన్నారు. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటుకు ఉపయోగకరంగా ఉంటుంది.. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్ గా ఉందని చెప్పారు. అంతేకాకుండా.. ఎలక్ట్రిక్ వెహికిల్ తయారీకి అనుమతి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మరోవైపు.. రీజినల్ రింగ్ రోడ్డు 374 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతోంది.. రీజినల్ రైల్ అవసరం కూడా ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. రైల్ రింగ్ కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నానని అన్నారు. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణంకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. 5 ట్రిలియన్ ఎకానమీ సకారం కావాలంటే అన్ని రాష్ట్రాల




అభివృద్ధి జరగాలని ప్రధాని కోరుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుందని పేర్కొన్నారు. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. 1 ట్రిలియన్ ఎకానమి కాంట్రిబ్యూట్ చేసేందుకు తమకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు



# రెండో అతి పెద్ద ఫ్లైఓవర్ ప్రారంభించిన సీఎం

■ రూ.799 కోట్లతో నిర్మించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జ్

■ బెంగళూరు ప్రయాణీకులు తప్పిన ట్రాఫిక్ ఇబ్బందులు

తెలంగాణ బ్యరోప్రతినిధి: ఆరాంఘర్- జూ పార్క్ ఫ్లైఓవర్ ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రూ.799 కోట్ల జీహెచ్ఎంసీ నిధులతో ఆరాంఘర్ చౌరస్తా నుంచి జూపార్క్ వరకూ 6 లైన్ల ఫ్లైఓవర్ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. 4.08 కిలోమీటర్ల పొడువు, 23 మీటర్ల వెడల్పుతో అధికారులు దీన్ని నిర్మించారు. నగరంలో పీవీ ఎక్స్ప్రెస్ ఫ్లైఓవర్ తర్వాత ఇదే రెండో అతి పెద్ద ఫ్లైఓవర్. కాగా, సోమవారం మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రులు, అధికారులతో కలిసి దీన్ని ఘనంగా ప్రారంభించారు. ఫ్లై ఓవర్ ప్రారంభం కావడంతో నగరంలో ట్రాఫిక్ కష్టాల నుంచి ప్రజలకు ఉపశమనం లభించనుంది. ఆరాంఘర్ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే బెంగళూరు హైవే నుంచి హైదరాబాద్ నగరంలోకి ట్రాఫిక్ అంతరాయం లేకుండా తేలికగా ప్రవేశించవచ్చు. అలాగే ఎంజీబీఎస్ బహదూర్పుర నుంచి ఎయిర్పోర్ట్, బెంగళూరు హైవేకు ఈజీగా వెళ్లొచ్చు. తాడ్ బన్ జంక్షన్, దానమ్మ హట్స్, శాస్త్రీపురం, హసన్ నగర్, శివరాంపల్లి జంక్షన్ల వద్ద ట్రాఫిక్ చిక్కులు లేకుండా ఫ్లైఓవర్ పైనుంచి



నగర వాసులు సులభంగా ప్రయాణించవచ్చు. ఎస్ఆర్డీపీ కింద నిర్మిస్తున్న 42 ప్రాజెక్టుల్లో ఇప్పటివరకూ 36 ఫ్లైఓవర్లు, అండర్ పాసులు అందుబాటులోకి వచ్చాయి. కాగా, 37వ ప్రాజెక్టుగా ఆరాంఘర్-జూ పార్క్ ఫ్లైఓవర్ తాజాగా అందుబాటులోకి వచ్చింది.

# బీసీల రాజ్యాంగ బద్ధమైన హక్కుల కోసం కేంద్రంపై ఒత్తిడి

■ పార్లమెంటులో బీసీ బిల్లుకై ఇరు రాష్ట్రాలు మద్దతు తెలపాలి

■ తెలుగు రాష్ట్రాల సీఎంలు అఖిల పక్ష నేతల ను ఢిల్లీకి తీసుకెళ్లాలి

■ కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ను ఏర్పాటు చేయాలి

■ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః పార్లమెంట్ లో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆంధ్ర ప్రదేశ్ బి.సి సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, చంద్రబాబు, రేవంత్ రెడ్డి అఖిల పక్షాన్ని డిల్లీకి తీసుకొని వెళ్ళి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకొని రావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బి.సి పక్షాన నిలబడి బి.సి బిల్లు పెట్టిస్తే చరిత్రలో నిలుస్తారని అభిప్రాయ పడ్డారు. కేంద్రంలో బీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధికి కార్యక్రమాలు చేపట్టడానికి, ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. సోమవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం బోను దుర్గా నరేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశం నందు జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలలో ఉన్న మాదిరిగా అన్ని రాష్ట్రాలలో ఫీజు రియంబర్స్మెంట్ స్కీం, ప్రతి ఒక్కరికి స్కాలర్ షిప్ మంజూరు చేయుట, హాస్టల్ లో మంజూరు చేయుట, గురుకులాల మంజూరు, బీసీ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయడం లాంటి స్కీములు దేశమంతట అన్ని రాష్ట్రాలలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

బిసిల డిమాండ్లు బీసీల అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టారని గత 30 సంవత్సరాలుగా ఢిల్లీ పార్లమెంటు వద్ద 102 సార్లు ధర్నాలు జరిపాము. 66 సార్లు ప్రధాన మంత్రులను కలిసి చర్చలు జరిపాం. వందలాది పార్లమెంటు సభ్యులను, ప్రతిపక్ష పార్టీలను కలిసి విజ్ఞప్తి చేశాము. కేంద్ర ప్రభుత్వానికి 18 డిమాండ్లు సమర్పించగా 3 డిమాండ్లను పరిష్కరించింది.

1. జాతీయ బిసి కమిషన్ కు రాజ్యాంగబద్ధమైన హెూదా,



2. కేంద్ర ఓబిసి రిజర్వేషన్లను గ్రూపులుగా వర్గీకరించడానికి అంగీకరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం వివిధ వృత్తుల వారికి 90కోట్ల సబ్సిడీ రుణాలు ఇవ్వడానికి చర్చలు తీసుకొంది. జీవోలు జారీ చేశారు. ఇంకా అంగీకరించిన నాలుగు డిమాండ్లలో రెండు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, కేంద్ర బడ్జెటు బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్ పూర్తి ఫీజురియంబర్స్ మెంట్ డిమాండ్లు పరిష్కారం కాలేదు. బీసీ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇస్తే అదికూడా సకారం అవుతుంది..ఇది ప్రజస్వామ్యదేశం అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి, వారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలి. అప్పుడు దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి ఉంటుంది. అందుకోసం బి.సి లకు రావలసిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరుగాలి. బి.సి లకు రాజ్యాంగబద్ధమైన హక్కులు- వాటా కల్పించవలసిన సమయం ఆసన్నమైనదని కృష్ణయ్య తెలియజేశారు.

**సమావేశంలో ఈ తీర్మానాలు ఆమోదించారు**

పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో బి.సి లకు 50 శాతం రిజవేషన్లు కల్పించాలి.

కేంద్రంలో బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బి.సి ల అభివృద్ధికి విద్యా అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలి. ప్రత్యకంగా కేంద్ర స్థాయి లో స్కాలర్ షిప్ లు, ఫీజుల రియంబర్స్ మెంట్, ఉపాధి రంగంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.

బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి "బి.సి యాక్టు"ను తీసుకరావాలి.

# సింగరేణి ఉద్యోగుల పిల్లల ఉన్నత విద్యకు ప్రభుత్వ కృషి

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సింగరేణి విస్తరించి ఉన్న కోల్ బెల్ట్ ప్రాంతంలోని సింగరేణి ఉద్యోగుల పిల్లలు, స్థానిక య-వతకు దేశ, విదేశాల్లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి వారిని మంచి స్థానాల్లో నిలిపేలా ప్రోత్సహించేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు "చెమట చుక్కలకు తర్ఫీదు" పేరిట సింగరేణి యాజమాన్యం ఈ పథకానికి రూపకల్పన చేసింది. సోమవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం ఎదుట ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, మహ్మద్ అలీ షబ్బీర్లు ఈ పథకం లోగోను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశాన్ని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ వివరించారు. సింగరేణి కార్మికుల పిల్లలు కేవలం కార్మికులుగానో లేదా ఇతర చిన్న ఉద్యోగాలకే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేందుకు ఉన్న అవకాశాలపై వర్క్షాప్లు, సెమినార్లు, కెరీర్ గైడెన్సను ప్రముఖ నిపుణులతో సింగరేణి ప్రాంతంలో ఏర్పాటు చేయిస్తామన్నారు. దీనివల్ల జాతీయంగా, అంతర్జాతీయంగా ఉన్న అవకాశాలను వారు అందిపుచ్చుకొని వివిధ రంగాల్లో ఉజ్వల కెరీర్లను మలచుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో




రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో సీఎండీ శ్రీ కృష్ణ భాస్కర్, జెన్ కో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్వి డ్రామాలు : ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: మాజీ మంత్రి కేటీఆర్ జైలుకు పోతానని చెప్పారు కదా ఇప్పుడు ఎందుకు ఏడుస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. దేనికైనా సిద్ధమని కేటీఆర్ చెప్పారు కదా ఇప్పుడేందుకు ఇలా చేస్తున్నారన్నారు. కేటీఆర్ నిజంగానే డ్రామారావులా వ్యవహారిస్తున్నారని ఎద్దేవా చేశారు. మంత్రిగా చేసి జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేటీఆర్, కేసీఆర్ డబ్బులను ఇష్టారీతిగా ట్రాన్స్ఫర్ చేశాడు, దానినే విచారణ అధికారులు అడుగుతున్నారని అన్నారు. వాటికి సమాధానం చెప్పకుండా కేటీఆర్ డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. జీవితాంతం అధికారంలో ఉంటామని కేటీఆర్ భావించారని చెప్పారు. ముఖ్యమంత్రి వస్తే మంత్రులు లేవలేదని సోషల్ మీడియా ద్వారా చిల్లర కామెంట్లు చేస్తున్నారన్నారు. కేసీఆర్ లాగా రేవంత్రెడ్డి కాళ్లు పట్టించుకోరని చెప్పారు. సీఎం అంటే రాష్టానికి ఓనర్ కాదని తెలిపారు. కేటీఆర్ను రాజకీయ నాయకుడిగా చూడటం బంద్ చేయాలన్నారు. రూ. 85 వేల కోట్లు పదేళ్లలో ఖర్చు చేస్తే తాము ఒక్క ఏడాదిలోనే రూ.53 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని గుర్తుచేశారు. కాంగ్రెస్ నిబద్ధతకు ఇదే నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ ఏడాదికి ఖర్చు చేసింది రూ.7 వేల కోట్లు కూడా కాలేదన్నారు. రియల్ ఎస్టేట్ వాళ్లకు లబ్ధి చేకూర్చేందుకే కొండలు గుట్టలకు రైతుబంధు వేసి రూ.20 వేల కోట్లు వృథా చేశారన్నారు. హామీల అమలు చేయలేకపోవడానికి బీఆర్ఎస్ చీకటి జీవోలే కారణమన్నారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీసేలా బీఆర్ఎస్ పదేళ్ల పాలన సాగిందన్నారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలను గమనించాలన్నారు. సాగు చేసే రైతులకు ఎన్ని ఎకరాలు ఉన్నా కేంద్ర ప్రభుత్వం ఇచ్చేది రూ.6 వేలు మాత్రమేనని చెప్పారు. రైతులపై బీజేపీ నేతలకు ప్రేమ ఉంటే రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలను మోదీని ఒప్పించి దేశమంతా ఇప్పించేలా చూడాలని కోరారు. రాజకీయ నేతలు రాజకీయాలు చేసేందుకు చెప్పే ప్రచారాలను నమ్మకుండా ప్రజలు వాస్తవాలను గమనించాలన్నారు. రూ. 20 వేల కోట్లు రోడ్లకు, పాడవుబడ్డ భూములకు, బిల్డింగ్లకు ఎందుకు ఇచ్చారో కేటీఆర్ చెప్పాలన్నారు. ప్రజలే కేటీఆర్కు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వరి వేస్తే ఉరి అని నిబంధనలు పెట్టిన బీఆర్ఎస్కు రైతుల గురించి మాట్లాడే అర్హతలేదన్నారు. రూ.55 కోట్లు అక్రమంగా విదేశీ కంపెనీకి పంపిస్తే....ఈడీ ఫార్ములా ఈ కార్ కేసులో విచారణకు పిలిస్తే కేటీఆర్ డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. సోషల్ మీడియాలో చిల్లర ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి నిజాం నవాబులా వ్యవహారించడం లేదు, తమ మంత్రులు నిలబడలేదని ఇష్టరీతిన ప్రచారం చేస్తున్నారని అన్నారు. సోషల్ మీడియా ద్వారా సీఎంను చిన్నబుచ్చే కుట్ర కేటీఆరే చేస్తున్నారని మండిపడ్డారు. తెలుగు రాష్ట్రాల్లోని యాంకర్లకు సీఎంలు ఎవరో తెలవని స్థితిలో ఉన్నారా అని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు

# బిఆర్ఎస్ సర్కార్లా కాంగ్రెస్ పరిపాలన

## బీసీల సంక్షేమాన్ని మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో గత ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లు ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఏ హామీ ఇచ్చినా అమలు చేయడంలో మాత్రం చిత్తశుద్ధి ఎక్కడా కనిపించడం లేదు.రాష్ట్రంలో బీసీల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టుగా మారింది. బీసీలకు సముచిత స్థానం కల్పించడంలేదు.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు సిద్ధరామయ్య సమక్షంలో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ను విడుదల చేసింది. బీసీల సంక్షేమం కోసం బీసీ సబ్ ప్లాన్ ను ఏర్పాటు చేసి ప్రతి ఏటా రూ. 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్షకోట్ల నిధులు కేటాయిస్తామన్నరు. గడిచిన రెండు బడ్జెట్లలో బీసీల ఊసేలేదు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 23 శాతం నుంచి 42 శాతం పెంచి, వెంటనే ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 23,973 మంది బీసీలకు అధికారం కల్పిస్తామని గొప్పగా చెప్పారు. రిజర్వేషన్ల పెంపు అతీగతి లేకుండా పోయింది.కాంగ్రెస్ ఏడాది పాలనలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై కమీషన్ ఏర్పాటు చేసి కులగణన చేసిన్రు. మరి ఆ రిపోర్టును, వివరాలను ఎందుకు బయటపెట్టడం లేదు? తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సకలజనుల సర్వే చేపట్టి ఎలాంటి వివరాలు ప్రజలకు స్పష్టం చేయలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు వెల్లడించలేదు.బీసీ డిక్లరేషన్ లో బీసీ యువతకు రూ. 10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తామన్నరు. మరి ఇప్పుడు ఎంతమందికి ఇచ్చారో సమాధానం చెప్పాలి. ప్రతి మండలంలో నవోదయ విద్యాలయాలకు సమానంగా బీసీలకు గురుకులాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్ని గురుకులాలు ఏర్పాటు చేశారో చెప్పాలి.కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఎంబీసీలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని చెప్పారు. మరి ఇంతవరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖను ఎందుకు ఏర్పాటు చేయలేదు? ప్రతి జిల్లా కేంద్రంలో రూ. 50 కోట్లతో కన్వెన్షన్ హాల్, స్టడీ సర్కిల్, కన్వెన్షన్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నరు. అందుకోసం ఇప్పటివరకు ఎటువంటి ప్రణాళికలు రూపొందించారు?కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. లేదంటే బీసీలను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్ కు ఎదురైన పరిస్థితే.. కాంగ్రెస్ పార్టీకి ఉత్పన్నమవుతుంది. బీసీలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. రైతుబంధును రైతుభరోసాగా మారు-స్తమని చెప్పి.. రూ. 15 వేల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చి, మళ్లీ పాత పథకాన్నే అమలుపర్చేలా వ్యవహరిస్తోంది. కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 10వ తేదీ నుంచి అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలు, ఆర్డీవోలకు వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమం చేపడుతాం అని హెచ్చరించారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరిట రాష్ట్రంలో అత్యధికంగా బీసీల ఓట్లు పొందింది సంవత్సరం పాలన గడిచినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల గురించి ఆలోచించలేదని రాష్ట్ర బిజెపి ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అన్నారు. హామీలు నెరవేర్చలేదు. బీసీలు అధికారానికి, పదవులకు పనికిరారని గతంలో రేవంత్ రెడ్డి మాట్లాడిండు. ఇప్పుడు అదేవిధంగా ప్రభుత్వ పథకాలకు అర్హులు కారనే విధంగా వ్యవహరిస్తున్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును వ్యతిరేకిస్తూ, బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వ్యవహరిస్తున్న తీరును వ్యతిరేకిస్తూ బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రమంతటా జనవరి 6, 7వ తేదీల్లో రెండు రోజుల పాటు రాష్ట్రంలో అన్ని మండల కేంద్రాల్లో నిరసన వ్యక్తం చేసి, జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం సమర్పించే కార్యక్రమాన్ని చేపడుతాం అని స్పష్టం చేశారు. గ్రామ గ్రామన కాంగ్రెస్ నాయకులను నిలదీస్తాం. ఉద్యమరీతిలో పోరాడుతాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడలు వంచి బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటాం అని అన్నారు.

# కేటీఆర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఫార్ములా ఈ-రేస్ కేసులో భాగంగా ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. ఇందుకు సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్ ఇంట్లో ఎసిబి సోదాలు నిర్వహిస్తోంది. గచ్చిబౌలిలోని ఓరియన్ విల్లాస్ లో ఏసీబీ సోదాలు నిర్వహించింది. సోమవారం ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. న్యాయవాదులతో కలిసి విచారణకు అనుమతించాలని కేటీఆర్ కోరారు. అయితే ఉదయమే కేటీఆర్ ఏసీబీ అధికారులు తన ఇంట్లో తనిఖీలు చేయబోతున్నట్లు తెలియజేశారు. తనపై తప్పుడు కేసులు బనాయించాలని చూస్తున్నట్లు, తన ఇంటిపై ఏసీబీతో దాడులు చేయించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించిన సంగతి తెలిసిందే.

# రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు: మంత్రి పొంగులేటి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో సోమవారం 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు.

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## మహిళా భద్రత ఎండమావేనా ?

మహిళల భద్రత ఎంతో ముఖ్యమైనది. మహిళలపై నేరాలు క్షమించరానివని ప్రతి రాష్ట్రానికి చెబుతున్నా. నేరస్థులు ఎవ్వరైనా సరే.. వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదు. మహిళలపై నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా శిక్షించేందుకు చట్టాలను మరింత పటిష్ఠ పరుస్తున్నాం అని ఒక పక్క ప్రభుత్వాలు ప్రకటిస్తున్నా దేశంలో మహిళలపై అత్యాచారాలు ఆగడం లేదు.కొన్ని నివేదికల ప్రకారం, కనీసం 3 మంది స్త్రీలలో ఒకరు శారీరకంగా మరియు లైంగికంగా వేధింపులకు గురయ్యారు. కోల్‌కతాలోని ఆర్‌జి కర్ ఆసుపత్రిలో ట్రైనీ మహిళా వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటనతో దేశం మొత్తం ఆగ్రవేశాలు వ్యక్తమయ్యాయి. సరిగ్గా పుష్కరకాలం క్రితం ఢిల్లీలో జరిగిన నిర్భయ్ ఘటన సైతం ఇటువంటి ఆందోళనలకే దారితీసింది. మన దేశంలో ప్రతి గంటలో నలుగురు మహిళలు అత్యాచారం సంబంధిత ప్రమాదాలు ఎదుర్కొంటున్నట్లు స్వయంగా జాతీయ క్రైమ్ రికార్డులే స్పష్టం చేస్తున్నాయి. మహిళలపై హింసకు సంబంధించి యాసిడ్ దాడులు, శారీరక వేధింపులు (కొట్టడం), రేప్, లైంగిక వేధింపులు,వరకట్న హత్యలు, ఆడ శిశుహత్య, పరువు హత్య ఇలా పలు రకాలుగా వున్నాయి. ఉమెన్స్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రకారం, భారతదేశంలోని 26% మంది మహిళలు తమ జీవితకాలంలో ఒక్కసారైనా గృహ హింసను ఎదుర్కొన్నారు. ప్రతి 2 గంటలకు ఒక మహిళ ఆత్మహత్య వైపు నెట్టబడుతోంది లేదా వరకట్నం కోసం వేధించబడుతోంది మరియు ప్రతి 40 నిమిషాలకు ఒక మహిళ లైంగిక వేధింపులకు గురవుతోంది. భారతదేశంలో మహిళలపై హింసకు సంబంధించి విస్తృతమైన చట్టాలు ఉన్నాయి, ఇందులో తక్షణ చర్యలు, హెల్ప్‌లైన్ నంబర్‌లు మొదలైనవి ఉంటాయి. అయినప్పటికీ, ఈ సమస్య దేశంలో నానాటికీ పెరుగుతూ వస్తోంది.ప్రతి రోజూ దేశంలో ఎక్కడో ఓ చోట మహిళలపై అత్యాచారాలు, దాడులు, హింసలు, వేధింపులు పెరుగుతూనే ఉన్నాయి. మహిళలపై అత్యాచారాలే కాదు గృహ హింస, ఉద్యోగ స్థలంలో వేధింపులు, రోడ్డు మీదికి వస్తే పోకిరీల వేధింపులు ఒకటేమిటి అడుగడునా మహిళలపై జరుగుతున్న నేరాలకు అడ్డు ఆపూ లేకుండ పోతోంది. ఇక బాలికల పట్ల జరుగుతున్న హింస చాలా మటుకు రికార్డుల్లోకి కూడా ఎక్కడం లేదు. దేశంలో బాలికలపై అత్యాచారాల సంఘటనలు ఆందోళన కలిగించే స్థాయిలో ఉంటున్నాయి.జాతీయ మహిళా కమిషన్ ప్రకారం 2021లో మహిళపై చోటుచేసుకున్న నేరాలకు సంబంధించి దాదాపు 31,000 కు పైగా ఫిర్యాదులు అందాయి. 2020తో పోలిస్తే 2021లో మహిళలపై నేరాల ఫిర్యాదులు 30 శాతం పెరిగాయి. ఇందులో సగానికి పైగా యూపీకి చెందినవే కావడం గమనార్హం. ఇక నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్బీ) 2021 సెప్టెంబర్ లో విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం 2020లో మహిళలపై రోజుకి సగటున 77 అత్యాచారాలు జరిగాయి. దేశవ్యాప్తంగా 28,046 అత్యాచార ఘటనలు వెలుగులోకి వచ్చాయి. మహిళలపై జరిగిన వివిధ నేరాలకు సంబంధించి 3,71,503 కేసులు నమోదయ్యాయి.నిర్భయ్ తర్వాత అత్యాచారం నేరానికి మరణశిక్ష విధించడం ద్వారా దేశంలో మహిళలపై అత్యాచారాలను తగ్గించగలిగారా? అత్యాచారం తర్వాత సాక్ష్యాధారాలు లేకుండా చేయడం కోసం మహిళలను హత్య చేయడం దేశంలో మరింతగా పెరుగుతూ వస్తోంది. ప్రజా రవాణా సదుపాయం సరిగ్గా లేకపోవడం వల్ల చాలా మంది మహిళలు నేరాల బారిన పడుతున్నట్లు చాలా అధ్యయనాలు సూచించాయి. ప్రపంచబ్యాంకు అభివృద్ధి సూచీల ప్రకారం 'పనిలో మహిళల భాగస్వామ్యం' విషయంలో భారత్ అట్టడుగు నుంచి 12వ స్థానంలో ఉంది. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ నిర్వహించిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే కూడా 'పనిలో మహిళల భాగస్వామ్యం' మరింత తగ్గిపోతున్నట్లు చెబుతోంది.దేశ వ్యాప్తంగా మహిళలు, పిల్లలపై అత్యాచారాలు, హింస బాగా పెరిగాయి. వీటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. పని ప్రదేశాల్లో శ్రామిక మహిళలు వివక్ష, వేధింపులకు గురవుతున్నారు. మహిళలకు సమాన హక్కులు, శ్రమకు గుర్తింపు, సమాన వేతనాలు, సమాన హక్కుల కోసం, మహిళలపై అత్యాచారాలు, హింసను అరికట్టడం, నేరస్థులకు కఠిన శిక్షలు అమలు చేయడంలో మన వ్యవస్థలు మరింత క్రియాశీలకంగా పని చేయాలి.నిబద్ధతకు ప్రసిద్ధి చెందిన జస్టిస్ వర్మ కమిటీ ఎంతో లోతైన పరిశీలన జరిపి చేసిన సూచనలను అమలు పరచే విధానం తక్షణం అమలులోకి రావాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H.
NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## ముఖ్యమంత్రి హెూదాకు తగనిపని

హైటెక్ ముఖ్యమంత్రిగా పేరుతెచ్చుకున్న మన ముఖ్యమంత్రి చంద్రబాబుగారు నాయుడు గారు నిన్న గణపతి సచ్చితానందగా పిలవబడే సత్యనారాయణను కలవడం చంద్రబాబు గారి హెూదాకు తగనిపని. ఒక భూఅక్రమణదారుడు , పూర్వాశ్రమంలో పోస్టు మాన్ గాపనిచేస్తు ఏదోకేసులో ఆఉ ద్యోగంలోనుండి తొలగించగా, మైసూరు వెళ్లి వేషము, పేరు, మార్చుకొని సచ్చితానందంగా అవతారం ఎత్తి అశ్రమం ఎర్పరచుకున్నాడు.గణపతి ఆశ్రమానికి పక్కనేఉన్న సర్వేనంబరు 106/2 భూమి ఒక డాక్టరు ది .ఈభూమిని ఈస్వామిగారు అక్రమించాడు.డాక్టరు గారి పేరు అనిల్ కుమార్ . ఈవిషయం తెలుసుకున్న డాక్టరు గారు స్వామిని ప్రశ్నించగా , స్వామి ఉగ్ర నరసింహుడై ప్రాణాలతోఉండాలంటే ఈభూమిని మరచిపొమ్మన్నాడు. స్వామి పత్రాల్లోకూడా డాక్టరుగారి సంతకాలు ఫోర్జరీచేశాడట. డాక్టరు గారు 19/3/2008 నాడు మైసూరు పోలీసులకు పిర్యాదు చెసాడు. అంతకుముందే కొన్నికేసులు ఈస్వామిమీద ఉండగా , పోలీసు కమిషనర్ పి .రవీంద్రనాద్ ఆదేశాలమేర , పోలీసులు మే 25 .2008 నాడు గణపతి సచ్చితానందను అరెస్టు చెసారు. ఐపీసీ 467 సెక్షను ప్రకారం ఫోర్జరీ నేరము మరియు 420 సెక్షను ప్రకారం స్వామిపై ఆరోజు కేసులునమోదులైనాయి .
స్వాములందరు దాదాపు పూర్వశ్రమంలో ఇలాఉన్నవారే. మరి ఇలాంటివారి దగ్గరకి ముఖ్యమంత్రులు వెళ్తే ప్రజలకు ఏరకమైన సంకేతాలు వెళతాయి? ఆలోచించాలి. బాబాలు స్వాములు చేసే తప్పుడు పనులను ముఖ్యమంత్రులు సమర్థించినట్లు ప్రజలు భావిస్తారు. ఇప్పటికే కొంతమంది స్వాములు స్వరూపానంద , దొంగరామదూత , కల్కి లాంటివారు ప్రభుత్వభూములు ఆక్రమించి ఆశ్రమాలపేరుతొ మోసం చేస్తున్నారు . ప్రభుత్వంలోని పెద్దల ఇప్పటికయినా ఈదొంగస్వాముల గుట్టురట్టుచేసి వారుఅక్రమించిన భూములని స్వాదీనం చేసుకొవాలి .ఈరోజు ముఖ్యమంత్రిగారు గణపతి అశ్రమానికి వెళ్లినందున ఆయనహెూదా తగ్గింది అనుకోవాలి.

నార్నెవెంకటసుబ్బయ్య. 9290617819

## రాజ్యాంగ మౌలిక తత్వాన్ని ఈ తీర్పులు ప్రతిబింబిస్తాయా!?

■ ఏసుప్రీం తీర్పులకు విరుద్ధంగా క్రింది కోర్టుల ఆదేశాలు ■ "ఆలస్యం" కారణంగా న్యాయ పరిశీలన చేయాలా?వద్దా? ■ "న్యాయశీలత"ను వ్యక్త పరచకుండా "ఆలస్యం" అనటం దేనికి సంకేతం
■ ఆలస్యం అనేది రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ప్రతిబింబిస్తుందా!
■ విభిన్నమైన తీర్పుల కారణంగా ఏది సరైనదన్నదే పెద్ద మీమాంశ



భాస్కర్ యలకంటి
8919464488

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 నోటిఫికేషన్ వెలువడ్డప్పటి నుండి వివాదాలు చుట్టుముడుతూనే ఉన్నాయి. నియామక ప్రక్రియలో భాగంగా జీవో 55కు బదులుగా తెచ్చిన కొత్త జీవో 29 మీద దాఖలైన వివిధ కేసులను కొట్టివేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇటీవల ఇచ్చిన తీర్పు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పిటిషన్లు ఆలస్యంగా వేయడాన్ని తప్పు పడుతూ జస్టిస్ సుజోయ్ పాల్,జస్టిస్ జి.రాధా రాణి ధర్మాసనం మొత్తంగా దాఖలైన ఏడు పిటిషన్ లను కొట్టివేసింది. రూల్ ఆఫ్ రిజర్వేషన్లు ప్రిలిమ్స్ లోనూ, మెయిన్స్ లోనూ వర్తింపచేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్ ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం ఇరుపక్షాల వాదనలను పూర్తిస్థాయిలో విన్న తర్వాత "ఆలస్యం" అయ్యిందనే కారణంతో అన్ని పిటిషన్లను కొట్టివేయడం విస్మయాన్ని కలిగించిందని పలువురు న్యాయకో విదులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో "ఆలస్యం" కారణంగా న్యాయ పరిశీలన చేయాలా?వద్దా? అనే సరికొత్త అంశం తెరపైకి వచ్చింది.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత 2022లో తొలిసారిగా గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల కావడం, ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించడం, అది కాస్త లీకేజీ కారణంగా రద్దవ్వడం, ఆ తర్వాత నిర్వహించిన రెండవ ప్రిలిమ్స్ సైతం నిబంధనలు పాటించలేదనే కారణంతో మళ్లీ అది రద్దు కావడం జరిగింది. తిరిగి ప్రిలిమ్స్ నిర్వహించమని కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ రాష్ట్రంలో కొత్తగా కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నోటిఫికేషన్ ను పూర్తిగా రద్దుచేసి 2024 ఫిబ్రవరిలో మరో 60 పోస్టులను అదనంగా కలిపి మొత్తం 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ విడుదల చేసింది. పాత నోటిఫికేషన్లోని జీవో 55 స్థానంలో జీవో 29 ను తీసుకురావడం జరిగింది. జీవో 55 ద్వారా రిజర్వేషన్ల వారీగా 1:50 చొప్పున మెయిన్స్‌కు ఎంపిక జరగగా జీవో 29 ద్వారా మొత్తం పోస్టులకు 1:50 చొప్పున మెయిన్స్ కు ఎం పిక చేస్తూ ఆయా రిజర్వేషన్లలో తక్కువగా ఉన్న అభ్యర్థులను అదనంగా తీసుకోవడం జరిగింది.

ఓపెన్ కేటగిరిలో ఎంపికయిన రిజర్వేషన్ అభ్యర్థులను రిజర్వేషన్ కేటగిరీ కింద పరిగణించరాదని సౌరవ్ యాదవ్ కేసులో పేర్కొనగా, అన్ని స్థాయిలలో సామాజిక రిజర్వేషన్లు అమలు పరచాలని దీపేంద ర్ యాదవ్ కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. జీవో 29 సుప్రీం కోర్టు తీర్పులకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నదని పేర్కొంటూ రాంబాబు అనే అభ్యర్థి హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ ను పరిశీలించి, క్షుణ్ణంగా ఇరు వర్గాల వాదనలను విన్న తర్వాత కూడా తుదితీర్పులో "న్యాయశీలత"ను వ్యక్త పరచకుండా "ఆలస్యం"గా కోర్టును ఆశ్రయించారు అనే కారణంతో పిటిషన్లనుకొట్టివేయడం జరిగింది. జీవో 29 విడుదల చేసినప్పుడు పబ్లిక్ డొమైన్‌లో పెట్టలేదని ప్రిలిమ్స్ ఫలితాలు వెలువడ్డ తర్వాతనే బహిర్గతం చేశారని, అప్పుడే దాని ప్రభావాన్ని అంచనా వేయగలిగామని, అప్పుడే న్యాయం కోసం కోర్టును ఆశ్రయించడం జరిగిందని అలాంటప్పుడు ఆలస్యమైనదని ఎలా భావిస్తామని పిటిషన్ తరపు న్యాయవాది వాదించినను దానిని పెద్దగా పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం. పిటిషన్లు దాఖలు అయిన సమయంలోనే ఆలస్యం అయినదా?లేదా? అనే విషయం సంబంధిత న్యాయమూర్తులకు తెలుసు కదా! అలాంటప్పుడు ఇరుపక్షాల వాదనలు వినడం దేనికి? విన్న తర్వాత జీవో 29 మీద నిర్ణయాన్ని వెలిబుచ్చకుండా తుది తీర్పులో "ఆలస్యం" అనే మాట చేర్చి పిటిషన్ లను కొట్టివేయడంలో ఆంతర్యం ఏమిటని రాజ్యాంగ నిపుణులు సైతం ప్రశ్నిస్తున్నారు. ఆలస్యం అనేది రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ప్రతిబింబిస్తుందా! అనేది చర్చనీయాంశంగా మారింది.

ఇదిలా ఉండగా "ఆలస్యం"గా కోర్టులను ఆశ్రయించినంత మాత్రాన "న్యాయ పరిశీలన" ను విస్మరించరాదని, ఆలస్యం అనే కారణంతో పిటీషన్ ను కొట్టివేయరాదని జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన సుప్రీం కోర్ట్ త్రిసభ్య ధర్మాసనం అంతకుముందే తీర్పు వెలువరించింది. అంతేకాక రామ్ ఆధూర్ సింగ్‌యాదవ్ వర్సెస్ ది స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ కేసులోనూ ప్రాథమి క హక్కులు మరియు రాజ్యాంగం దృష్ట్యా "ఆలస్యం"మరియు "ఉద్దేశపూర్వక అలసత్వం" అనే కారణాలతో పిటిషన్లను కొట్టివేయరాదని డిసెంబర్ 4, 2024 న సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం తీర్పు వెలువరించింది. అంతకుముందు అశోక్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ కేసులోనూ, అభిజీత్ సిన్హా కేసులోనూ, మనీష్ కుమార్ షాహి కేసులోనూ సుప్రీంకోర్టు ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తీర్పులకు ఇటీవల తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పు విరుద్ధంగా ఉన్నది. ఇలా విరుద్ధమైన తీర్పులు వెలువడిన నేపథ్యంలో తుదకు అత్యున్నత న్యాయస్థానం తీర్పే చెల్లుబాటు అవుతుందనేది రాజ్యాంగం తెలుపుతుంది. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పరిశీలన చేసి కిందిస్థాయి కోర్టులు తీర్పు ఇవ్వవలసి ఉండేదని న్యాయకోవిదులు, రాజ్యాంగ నిపుణులు సైతం అబి ప్రాయపడుతున్నారు. హైకోర్టులో చుక్కెదురైన అభ్యర్థులు సుప్రీంకోర్టు ను ఆశ్రయించడానికి సిద్ధమవుతున్నారు.

మరోపక్క 2011 గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష 'కీ'లో దొర్లిన రెండు తప్పిదాల దృష్ట్యా అప్పటికే మెయిన్స్ పరీక్షలు నిర్వహించబడి ఇంటర్వ్యూలు సైతం పూర్తి చేసుకుని సెలక్షన్ లిస్టు ప్రచురించిన తర్వాత కూడా జస్టిస్ జాస్తి చలమేశ్వర్ తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రక్రియను రద్దు చేస్తూ తిరిగి మెయిన్స్ పరీక్షలు నిర్వహించమని ఆదేశించింది. ఆ తీర్పులో'కీ' లో తప్పిదాలు జరగడం వల్ల నియామక ప్రక్రియ సహేతుకంగా ఉండదని అభిప్రాయపడుతూ 'కీ'ని సరిచేసి మెయిన్స్ జాబితాను పునరుద్ధరించి పరీక్షలు నిర్వహించమని పేర్కొంది. కానీ ఇటీవల జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష 'కీ' విషయంలో 14 తప్పులు దొర్లాయని అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా వాటిని ఏమాత్రం పరిశీలన చేయకుండా ఒకట్రెండు తప్పులు జరగడం సహజమని అంతమాత్రాన ప్రక్రియను ఆపలేమని ఆ పిటిషన్లను ఆదిలోనే కొట్టివేసింది. నియామక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షలో దొర్లిన తప్పిదాల విషయంలో ఇలా విభిన్నమైన తీర్పులు వచ్చిన నేపథ్యంలో ఏది సరైనదో వివరణ ఇవ్వాలని అటు అభ్యర్థులు, ఇటు సగటు పౌరులు మొరపెట్టు కుంటున్నారు.పైన పేర్కొన్నట్లు "ఆలస్యం" అనే కారణంగా పిటిషన్ లను కొట్టివేయడం, న్యాయశీలతను పరిశీలించకపోవడం అనేది రాజ్యాంగ మౌలిక తత్వాన్ని ప్రదర్శిస్తున్నదా? అనేది అత్యున్నత న్యాయస్థానం తేల్చాల్సి ఉన్నది. రాజేష్ కుమార్ దారియా కేసు లో వికలాంగుల కోటాను సమాంతరంగా భర్తీ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ రిజర్వేషన్ కోటాను వర్టికల్ గా భర్తీ చేయడాన్ని హైకోర్టు డివిజన్ బెంచ్‌లో సవాలు చేస్తూ వేసిన మరో పిటిషన్ ను కూడా హైకోర్టు కొట్టివేయడం గమనార్హం. అట్లే పరీక్ష 'కీ'లో తప్పులు ఉన్ననూ నియామక ప్రక్రియ ను కొనసాగించవచ్చా? అనే విషయంలో కూడా అత్యున్నత న్యాయ స్థానమే స్పష్టత ను ఇచ్చిన్యాయవ్యవస్థ స్వతంత్రతను ఏకీకృత లక్షణాన్నికాపాడవలసిన ఆవశ్యకతఉన్నదని న్యాయనిపుణులు కోరుతున్నారు.

## ఏపీ మంత్రుల పేషీల్లో టెన్షన్ వాతావరణం

బి.వి.రమణ
94407 40015

■ పేషీల్లో తిష్టవేసిన అవినీతి సిబ్బంది ప్రభావం ■ ఎంతవారైనా ఉపేక్షించవద్దు అని సీఎం చంద్రబాబు స్ట్రిక్ట్ ఆదేశాలు ■ బాబు దగ్గర మార్కులు కొట్టేయటానికి మంత్రులు నానా యత్నాలు ■ మంత్రులలో ఏడుగురుపైనే సిఎం సానుకూలత ■ మిగిలిన వారిలో కొందరిని మార్చేసే అవకాశం

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలోని మంత్రుల పేషీల్లో టెన్షన్ వాతావరణం మొదలైంది. కొత్తగా వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో మంత్రుల పేషీల్లో తిష్టవేసిన అవినీతి సిబ్బందిపై ప్రారంభమైంది. మంత్రులతో ఉన్న సన్నిహితులుగా పేషీల్లో చేరిన సిబ్బంది చేతివాటంపై ప్రభుత్వం సీరియస్ అయ్యింది.

టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడి నుంచి పదేపదే హెచ్చరికలు ఉన్నప్పటికీ...కొంతమంది మంత్రులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అయితే ఈ ఆరోపణలు ఎక్కడ నుంచి వస్తున్నాయి అని సీఎం చంద్రబాబు టీం ఆరా మ్మెదలు పెట్టింది. ఈ ఆరాలలో కొందరు మంత్రులవద్ద పనిచేస్తున్న సిబ్బంది వల్లేనని తేలింది. దీంతో అలాంటి వారి వల్ల ప్రభుత్వానికి పార్టీలకు చెడ్డపేరు వస్తుందని భావించిన సీఎం చంద్రబాబు నాయుడు ఉపేక్షించవద్దు అని స్ట్రిక్ట్ ఆదేశాలు జారీ చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రంగంలోకి దిగిన అధికార యంత్రాంగం పలువురిని తొలగిస్తుంది. ఇలాంటి క్రమంలో

ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రి వంగలపూడి అనిత వద్ద ప్రైవేటు పీఏగా పనిచేస్తున్న సంధు జగదీష్పై వేటు పడింది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో జగదీష్ను ఆ పోస్టు నుంచి తొలగించారు. వివరాలు.. వంగలపూడి అనిత వద్ద జగదీష్ ప్రైవేటు పీఏగా పని చేస్తు_న్నారు. అయితే జగదీష్పై పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. బదిలీలు, పోస్టింగులు, సిఫార్సుల కోసం అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా సెటిల్మెంట్ దందాలు కూడా చేస్తున్నారని కూడా పలువురు ఆరోపిస్తున్నారు. పాయకరావుపేట నియోజకర్గంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు అనితను కలవడానికి వెళ్లిన సమయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే మంత్రి అనిత తర్వాత తానే అన్నట్టుగా జగదీష్ వైఖరిపై టీడీపీ క్యాడర్ సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అయితే జగదీష్పై ఎన్ని ఆరోపణలు, విమర్శలు వచ్చినప్పటికీ హెూం మంత్రి అనిత మాత్రం వాటిని పట్టించుకోలేదు. దీంతో అనిత అండతోనే జగదీష్ ఇష్టానుసారంగా రెచ్చిపోతున్నాడనే ప్రచారం కూడా తెరమీదకు వచ్చింది. అయినప్పటికీ అనిత వైపు నుంచి ఎలాంటి చర్యలు లేవు. ఈ నేపథ్యంలో జగదీష్ వ్యవహారంపై ప్రభుత్వానికి, టీడీపీ అధిష్టానానికి ఫిర్యాదులు అందాయి. దీంతో జగదీష్ను అనిత పీఏ పోస్టు తొలగించారు. ఈ విషయాన్ని అనిత స్వయంగా కార్యకర్తల సమావేశంలో వెల్లడించడం గమనార్హం. బదిలీల నుంచి టిటిడి లేఖల వరకు ప్రతిదానికీ ఒక రేటు ప్రకటించి మరీ పిండుకుంటున్నారనే ఫిర్యాదులు ప్రభుత్వం దృష్టికి వెళ్ళాయి. దీనితో వారి కార్యకలాపాలపై ఇంటెలిజెన్స్ నిఘాను ఏర్పాటు చేయడంతో పలువురు పేషీ అధికారుల అక్రమార్జన వెలుగుచూసింది. ఇప్పటికే హెూంమంత్రి అనిత పేషీలోని పీఏ జగదీష్ పై వేటు పడింది. పోలీస్ ట్రాన్స్‌ఫర్స్‌ల్లో చేతి వాటం ప్రదర్శించినట్లు ఆరోపణలు వచ్చాయి. అలాగే ఉత్తరాంధ్ర



ప్రాంతానికి చెందిన మరో మంత్రి పేషీ సిబ్బందిపై ఆరోపణలు వచ్చాయి. గుంటూరుకు చెందిన మంత్రి సిబ్బందిపైనా పలు ఫిర్యాదులు ఉన్నాయి. మంత్రుల పేషీల్లో ఏం జరుగుతుందో ఆరా తీసిన ఇంటెలిజెన్స్ కు పలు అంశాలపై ఆధారాలు లభించాయి. ఈ మేరకు ఇంటెలిజెన్స్ నుంచి సీఎంకు నివేదికను అందించారు. కోనసీమ ప్రాంతానికి చెందిన ఓ మంత్రి సిబ్బందిపై ఇప్పటికే సీఎం దగ్గర నివేదిక సిద్దంగా ఉన్నట్లు సమాచారం. అలాగే నేరుగా హైకమాండ్ కు ఫిర్యాదు చేసిన కొందరు పార్టీ కార్యకర్తలు. ఈ పరిణామాలతో ఎప్పుడు ఏం జరుగుతుందో అనే టెన్షన్ లో మంత్రుల పేషీల్లో సిబ్బంది వణికిపోతున్నారు.

ఈ క్రమంలోనే చంద్రబాబు అంచనాలకు అనుగుణంగా ఏడుగురు మంత్రులు మాత్రమే బాగా పనిచేస్తున్నట్లు తేలింది. అందులో మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణ ముందున్నారు. చంద్రబాబుకు బాగా సన్నిహితంగా మెలుగుతూ రాజధాని నిర్మాణ వ్యవహారాల్లో ఆయన చెప్పినట్టల్లా పనిచేస్తుండడంతో ఆయనకు అగ్రతాంబూలం దక్కింది. విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంఎస్ఎంఈ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డీబీవీ స్వామి కూడా బాగా పనిచేస్తున్నారని ఆయన భావిస్తున్నారు. కూటమిలో జనసేన పార్టీ తరఫున మంత్రిగా ఉన్న నాదెండ్ల మనోహర్, బీజేపీ తరఫున మంత్రిగా ఉన్న సత్యకుమార్ పనితీరు బాగుందని అంచనా వేశారు. తొలిసారి మంత్రి పదవి నిర్వహిస్తున్న కొండపల్లి శ్రీనివాస్ పెట్టుబడుల ఆకర్షణలో అత్యంత చాకచక్యంగా వ్యవహరిస్తూ సీఎం మన్ననలు పొందారు. ఐటీ శాఖ మంత్రిగా లోకేష్ ఉన్నా విదేశీ కంపెనీలకు రాష్ట్రానికి తీసుకురావడంలో ఆయన ముందున్నారు. విషయ పరిజ్ఞానం, అవగాహన స్థాయి కూడా చాలామందితో పోల్చుకుంటే ఎక్కువగా ఉందట. అందుకే చంద్రబాబు ఆయనకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

ఎన్డీయే కూటమిలో అత్యంత కీలకంగా ఉన్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనితీరుపై చంద్రబాబు ఏమీ మాట్లాడడంలేదు. సమావేశాల్లో ఆయన్ను పొగడడం తప్పించి పనితీరు గురించి ప్రస్తావించడంలేదు. తన కుమారుడు, ఐటీ, మానవవనరుల శాఖ మంత్రిగా ఉన్న లోకేష్ పనితీరుపైనా చంద్రబాబు అంత సానుకూలం గా లేనట్లు తెలుస్తోంది. విద్యా శాఖ నిర్వహణలో ఆయన వెనుకబడినట్లు ఆయా వర్గాలు కూడా చెబుతున్నాయి. ప్రభుత్వంలోని ఇతర కీలకమైన వ్యవహారాల్లో ఆయన తలమునకలై ఉండడంతో విద్యా శాఖపై అంతగా దృష్టి సారించలేకపోతున్నట్లు చెబుతున్నారు.

అలాగే కూటమిలో బీజేపీ తరఫున మంత్రిగా ఉన్న సత్యకుమార్ను ఆ పార్టీ నేతలంతా విమర్శిస్తుంటే చంద్రబాబు మాత్రం బాగా పనిచేస్తున్నట్ల కితాబిస్తున్నారు. ప్రకాశం, గుంటూరు జిల్లాలకు చెందిన మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్పై అవినీతి ఆరోపణలు వస్తున్నా వారిని వెనుకేసుకుని వస్తున్నారు.

మంత్రులు వాసంశెట్టి సుభాష్, మండిపల్లి రాంప్రసాద్రెడ్డి, టీజీ భరత్, గుమ్మడి సంధ్యారాణి, కేపీ సారథి, వంగలపూడి అనిత పనితీరు సరిగా లేదని భావిస్తున్నారు. శాఖలపై ఏమాత్రం పట్టు సాధించలేకపోవడం, జిల్లాల్లోనూ చురుగ్గా వ్యవహరించలేకపోవడం, అప్పగించిన బాధ్యతలను సరిగా నిర్వర్తించలేకపోవడాన్ని బట్టి వారు అనవసరమనే అభిప్రాయానికి వచ్చినట్లు టీడీపీ నేతలు చర్చించుకుంటున్నారు. పట్టభద్రుల ఓట్ల నమోదుకు సంబంధించి వాసంశెట్టి సుభాష్పై కొద్దిరోజుల క్రితం సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నువ్వు రాజకీయాలకు పనికిరావని వ్యాఖ్యానించారు. సుభాష్తో చంద్రబాబు ఆగ్రహంగా మాట్లాడుతున్న ఆడియో ఒకటి అప్పట్లో వైరల్ అయింది. ఇటీవల కేపీ సారథి పార్టీ క్యాడర్ మనోభావాలకు విరుద్ధంగా వ్యవహరించి గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణలో పాల్గొన్నారనే దానిపై ఆగ్రహంగా ఉన్నారు. మరికొన్ని అంశాలపైనా ఆయన వ్యవహార శైలి సీఎంకు నచ్చలేదని చెబుతున్నారు.

అచ్చెన్నాయుడు తన సొంత మనిషే అయినా వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలను సరిగా నడిపించలేకపోతున్నారనే అభిప్రాయంతో ఉన్నట్లు తెలిసింది. అత్యంత కీలకమైన హెూం శాఖను వంగలపూడి అనితకు ఇస్తే ఆమె అందుకు తగ్గ రీతిలో ప్రతిభ చూపడంలేదని, కొన్నిసార్లు వివాదాస్పదంగా మాట్లాడుతూ పార్టీకి ఇబ్బంది కలిగిస్తున్నారనే భావిస్తున్నారు. పయ్యావుల కేశవ్ ఆర్థిక శాఖ వ్యవహారాలను సమర్థవంతంగా నడపడంలో వెనుకబడుతుండడం వల్ల ఇబ్బంది పడాల్సివస్తోందని భావిస్తున్నారు.అయితే చంద్రబాబు అభిప్రాయాలపై మంత్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రాతిపదికన తమ పనితీరు అంచనా వేశారో తెలియడంలేదని సీనియర్ నేతలైన అచ్చెన్నాయుడు, ఆనం రామనారాయణరెడ్డి, పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు వంటి నేతలు వాపోతున్నారు. తమ శాఖలకు చెందిన కీలక నిర్ణయాలు లోకేష్ తీసుకుంటుంటే వాటికి తమను బాధ్యులను చేయడం ఏమిటని ఆందోళన చెందుతున్నారు. అన్ని పనులు వారే చేసుకుంటూ తమ పనితీరు బాగోలేదని ఎలా చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మన తెలుగు పండుగలను గౌరవిద్దాం

గత సంత్సరంకు వీడ్కోలు లపలి కి ఆంగ్ల నూతన సంత్స రంలోకి అడుగు పెడుతున్నాం జీవితం రాసుకునే డైరీ వంటిదిచేడు ను దూరం చేసుకొని మం చిని ఆహ్వానిద్దాం.అసలుతాగడం,తినడం,తుళ్లడం కాదుదిన చర్య రాస్తూ మనంఎంతమంచి గా ఉంటున్నాం అనేది రాసుకో వాలి. భారతీ య సంస్కృతి , తెలుగు సంస్కృతిని గౌరవిం చాలి.క్యాలండర్ లోతేదీ మాత్ర మే ఇంగ్లీ ష్ నెలలో మార్పు కానీ శాస్త్రీయత ఉండదు. ఎవ రి ఆనందం కాదనలే నిది. జన వరి 1కి చూపిన ఉత్సాహం ఉగాది కి చూపక పోవడంవిచా రకరం మనపండుగలకు శాస్త్రీ యత తో ముడి పడిన సంస్కృతి మరియు ఆరోగ్య సం గమం. తిథి నక్షత్ర గమనం కాలగమ నం పై మన పండగ లు ఆధారపడి ఉంటా యి.వాటి లో సైన్స్ దాగి ఉంటుంది. పిల్లలకు కూడానేర్పుదాం.

ఉదాహరణకు ఉగాదిఉగాదిని తీసుకుంటే కష్టము, సుఖము, సంతోషము, బాధ ఇలాఅన్నిం టిని స్వీకరించాలని. ఆరోజు సేవించే పచ్చడిలో పులుపు, ఓగరు,తీపి, చేదు,కారం,ఉప్ప షడ్రు రుచుల సమ్మేళనం ఇది శరీరానికి కావాల్సిన విటమిన్స్,రోగనిరోధకశక్తిగాపనిచేస్తుంది.ఎండాకాలంలో వేడి నుండి శరీరంను చల్ల బరు స్తుంది శ్రీరామ నవమి, భార్య - భర్తల అనుబంధాన్ని గొప్పగా చెప్పుకోవడానికి,ఆరోజు పెట్టె పప్పు బెల్లం,బెల్లం పానకం ఐరన్,కార్బో హైడ్రేట్లు ఇస్తుం ది.అక్షయ తృతీయ విలువైన వాటిని కూడబెట్టుకోమని. వ్యాస గురుపౌర్ణమి: జ్ఞానాన్ని అందించిన గురువును మరువొ ద్దు అని,నాగుల చవితి ప్రాణా ల్ని తీసేదయిన సరే తోటి జీవు లను ప్రేమగా అధరించమని. వరలక్ష్మి వ్రతం నీకున్న ఐశ్వర్య మును అందరికీ పంచుతూ,అందరితో కలిసి సంతోషంగా ఉం డమని.రాఖీ పౌర్ణమి తోడబు ట్టిన బంధం ఎప్పటికి విడరా దు అని. రాఖీ కట్టడం నాడీ సంబంధ వైద్యంలో ఒక రకమైన ప్రక్రియ.వినాయక చవితి నవరాత్రులు ఊరంతా ఒక్కటిగా కలవడానికి,పితృ అమావా స్య చనిపోయిన వారినిఎప్ప టికి మరువకు అని చెపుతూ. దసరా ఆయుధ పూజ ఎప్పు డు నీకు అండగా నిలిచి నీ పనులు చేసే దానినిగౌరవించమనితెలిపేది. ,దీపావళి పదిమంది కి వెలుగు చూపేజీవనంనీదవా లని. కార్తీక పౌర్ణమి చలికాలం చన్నీటి స్నానం చేసి ఇంద్రియ ములనుగెలువమని.సంక్రాంతిమనం జీవించే ఉన్నాము అంటే కారణం వ్యవసాయం,అలాం టి దానిని మ-రువకుండా సంబ రాలుజరుపమని. మహాశివరాత్రి కాలం మారుతోంది నీ శరీ రాన్ని నీ అదుపులో ఉంచుకో అని,స్మశానం వైరాగ్యం ద్వార జీవిత సత్యాన్ని బోధి స్తుంది హెూలీ వివిధ రంగులవలెనున్న వివిధ మనుషులు, వివిధ అ నుభూతులను పిల్లలు, పెద్ధలు అందరూ కలిసి సంతోషంగా ఆస్వాదిం చమని తెలుగు వారి పండుగలలోదాగిఉన్ననిజం.మూఢనమ్మకాలు వద్దు శాస్టి యతతో ఉన్న సంస్కృతి మ రవద్దు.సర్వే జనో సుఖినోభా వంతు .భారతీయ మూల సూ త్రం మనపండుగలదిఆధునిక తలో కొట్టుకపోతున్నవి వాటిని కాపాడు కోవాలి.

ఉమాశేషారావు వైద్య
9440408080

సూర్య
విజయవాడ
మంగళవారం
7 జనవరి 2025




# పాక్ ఆర్మీ కాన్వాయ్‌పై ఆత్మాహుతి దాడి

- 47 మంది సైనికులు మృతి, 30 మందికి గాయాలు!
- బెలూచిస్తాన్‌లోని తుర్బత్ నగర శివార్లలో ఘటన
- చేసింది తామేనని ప్రకటించిన బీఎల్‌ఏ

బెలూచిస్తాన్ : పాకిస్తాన్ మరోసారి రక్తమోడింది. శనివారం రోజు బెలూచిస్తాన్‌లోని తుర్బత్ నగర శివార్లలోని బెహ్మన్ ఏరియాలో పాకిస్తాన్ ఆర్మీ కాన్వాయ్ లక్ష్యంగా బెలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) అనే మిలిటెంట్ సంస్థ ఆత్మా హుతి దాడి జరిపింది. ఈ ఘటనలో 47 మంది పాక్ సైనికులు మృతిచెందగా, 30 మందికిపైగా జవాన్లు గాయపడ్డారంటూ బెలూచిస్తాన్ పోస్ట్ సంచలన వార్తను ప్రచురించింది. బీఎల్ఏకు చెందిన మజీద్ బ్రిగేడ్ అనే ఫిదాయీ యూనిట్ ఈ ఆత్మాహుతి దాడి చేసిందని వార్తలో ప్రస్తావించింది. ఈ దాడి వివరాలను బీఎల్ఏ అధికార ప్రతినిధి జీయండ్ బెలూచ్ తమకు తెలియజేశారని కథనంలో బెలూచిస్తాన్ పోస్ట్ పేర్కొంది. ఈ ఆత్మాహుతి దాడికి పాల్పడిన వ్యక్తిని 'ఫిదాయీ సంగత్ బహర్ అలీ'గా గుర్తించారు. అతడు తుర్బత్ నగరంలోని దష్త్ హోచత్ ఏరియాకు చెందినవాడని బీఎల్ఏ వర్గాలు వెల్లడించాయి. 2017 నుంచి అతడు బెలూచిస్తాన్ నేషనల్ మూవ్‌మెంట్‌లో పనిచేస్తున్నాడని, 2022లో ఫిదాయీ మిషన్‌లో భాగమయ్యాడని తెలిపాయి.


**ఒక బస్సు, ఒక సైనిక వాహనం పూర్తిగా ధ్వంసం**

"తుర్బత్ నగరానికి దాదాపు 8 కిలోమీటర్ల దూరంలోని బెహ్మన్ ఏరియాలో శనివారం సాయంత్రం 5 గంటల 45 నిమిషాలకు పాకిస్తాన్ ఆర్మీ కాన్వాయ్‌పై మేం దాడి చేశాం. ఆ కాన్వాయ్‌లో మొత్తం 13 వాహనాలు ఉన్నాయి.

# భారత్‌లో హెచ్ఎంపీవీ వైరస్..

- ఆందోళన అవసరం లేదన్న కేంద్ర ఆరోగ్య-శాఖ





న్యూఢిల్లీ: చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ విజృంభిస్తోన్న వార్తలు వస్తోన్న నేపథ్యంలో.. భారత్‌లోనూ ఈ కేసులు వెలుగు చూడటం కలవరపాటుకు గురిచేస్తోంది. దీనిపై స్పష్టతనిచ్చిన కేంద్ర ఆరోగ్య శాఖ.. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా హెచ్ఎంపీవీ ఇప్పటికే వ్యాప్తిలో ఉందని తెలిపింది. మిగతా శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. దేశంలో ఇన్‌ఫ్లుయెంజా మాదిరి వ్యాధులు లేదా తీవ్ర శ్వాసకోశ వ్యాధులు అసాధారణ రీతిలో ఏమీ లేవని కేంద్ర ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది.

"ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే హెచ్ఎంపీవీ ఉంటుంది. సాధారణ జలుబు, ఫ్లూ మాదిరి లక్షణాలు కనిపిస్తాయి. చిన్నారుల్లో, వృద్ధుల్లో ఈ ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా కనిపిస్తుంది" అని కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ పేర్కొన్నారు. సీజనల్ శ్వాసకోశ సంబంధిత కేసులను ఎదుర్కొనేందుకు అవసరమైన వైద్య సామగ్రి, పడకలు, ఇతర వసతులతో భారత్‌లోని ఆసుపత్రులు సంసిద్ధంగా ఉన్నాయన్నారు. శీతాకా లంలో అవసరమైన జాగ్రత్తలు వహించడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

భారత్‌లో హెచ్ఎంపీవీ వైరస్ కలకలం.. ముగ్గురికి పాజిటివ్

మరోవైపు జన్యు పరివర్తన జరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొనడం మినహాయించి హెచ్ఎంపీవీ వైరస్ గురించి పెద్దగా భయపడాల్సిన అవస రం లేదని ఐసీఎంఆర్ మాజీ శాస్త్రవేత్త డాక్టర్ రామన్ గంగాఖేడ్కర్ ఓ మీడియా సంస్థతో చెప్పారు. ప్రస్తుత రకం వైరస్‌తో ఎటువంటి ఆందోళన అవసరం లేదన్నారు.

**సాధారణ వైరస్..?**

హ్యూమన్ మెటానిమోవైరస్ అనేది ఇదివరకే తెలిసిన వైరస్. ప్రపంచవ్యాప్తంగా పిల్లల్లో సంభవించే శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లలో 12శాతం వరకు ఇదే కారణమవుతోందని అంచనా. రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ ని పోలి ఉండే ఈ వైరస్.. ఇతర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల మాదిరిగానే కనిపిస్తుంది. తక్కువ రోగనిరోధక శక్తి కలిగిన వాళ్లలోనే ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. కొన్ని సందర్భాల్లో మాత్రమే ఆసుపత్రిలో చికిత్స అవసరం అవుతుంది. సాధారణంగా 11ఏళ్ల చిన్నారుల్లోనే ఎక్కువగా కనిపిస్తుంది. తొలిసారిగా దీనిని 2001లో నెదర్లాండ్స్‌లో 28 మంది చిన్నారుల్లో గుర్తించారు.

# జవాన్ల వాహనం పేల్చేసిన మావోయిస్టులు

- 9 మంది జవాన్ల మృతి - ఛత్తీస్‌గఢ్‌లో ఘటన
- ఎన్ కౌంటర్ కు ప్రతీకారంగా అని భావిస్తున్న పోలీసులు



బీజాపూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జవాన్లు ప్రయాణిస్తున్న వాహనాన్ని మావోయిస్టులు ఐఈడీ బాంబుతో పేల్చేశారు. ఈ ఘటనలో 8 మంది డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్-డీఆర్జీ సిబ్బందితోపాటు ఓ డ్రైవర్ మృతి చెందినట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. మరో ఆరుగురికి గాయాలైనట్లు తెలుస్తోంది. దాడి జరిగిన సమయంలో వాహనంలో 15 మంది భద్రతా సిబ్బంది ఉన్నట్లు సమాచారం.

దాడికి గురైన బస్సులోని సిబ్బంది దంతెవాడ, నారాయణ్‌పూర్, బీజాపూర్‌లో యాంటీ నక్సలైట్ అపరేషన్ పూర్తి చేసుకుని బేస్ క్యాంప్నకు తిరుగుప్రయాణమయ్యారు. భద్రతా బలగాల కాన్వాయ్ బీజాపూర్లోని కుట్రూ హరదారిపై వెళుతున్న క్రమంలో అంబేలీ గ్రామం వద్ద మావోయిస్టులు ఐఈడీ పేల్చేశారు. భారీ పేలుడు ధాటికి కాన్వాయ్‌లోని వాహనం చెల్లాచెదురుగా పడిపోయింది. దీంతో ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది. పేలుడు జరిగిన ప్రాంతంలో పెద్ద గుంత ఏర్పడింది.

దీనిపై సమాచారం అందుకున్న వెంటనే సహాయక చర్యల కోసం ఘటనాస్థలికి రీఇన్ఫోర్స్మెంట్ టీమ్స్ను పంపించినట్లు ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. ఇదిలా ఉండగా, గత రెండేళ్లలో భద్రతా సిబ్బందిపై నక్సలైట్లు జరిగిన అతిపెద్ద దాడి ఇదేనని ఓ అధికారి వెల్లడించారు.

**'జవాన్ల బలిదానం వృథా కాదు'**

మావోయిస్టుల చేసిన ఈ దాడిపై ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయ్ స్పందించారు. "బీజాపూర్‌లోనక్సలైట్లు జరిపిన దాడిలో 8 మంది జవాన్లు వీరమరణ పొందారనే వార్త చాలా బాధాకరం. అమరుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. అమరులైన జవాన్ల ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను. బస్తర్‌లో జరుగుతున్న నక్సల్స్ నిర్మూలన చర్యలపై నక్సలైట్లు విసుగు చెందుతున్నారు. అందుకే ఈ పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారు. జవాన్ల బలిదానం వృథా కాదు, నక్సలిజాన్ని అంతం చేసేందుకు మా పోరాటం బలంగా కొనసాగుతుంది" అని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ ఎక్సులో పోస్ట్ చేశారు.

'నక్సలిజం అంతం తథ్యం' నక్సలైట్ల దాడిలో జవాన్లు మరణించడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా విచారం వ్యక్తం చేశారు. "మన జవాన్ల త్యాగాలను వృథా కానివ్వం. 2026 మార్చి నాటికి భారత్లో నక్సలిజం లేకుండా చేస్తాం" అని స్పష్టం చేశారు.

**ఎన్‌కౌంటర్‌కు ప్రతీకారం?**

శనివారం అర్ధరాత్రి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా ఓ డీఆర్జీ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే గత రెండు రోజులుగా భద్రతా దళాలు మావోయిస్టుల కోసం గాలిస్తున్నాయి. ఈ క్రమంలోనే మావోయిస్టులు జవాన్ల కాన్వాయ్పై దాడి చేశారు.

# పీకే దీక్ష భగ్నం

- అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఘర్షణకు దిగిన నిరసనకారులు
- బీపీఎస్సీలో అవకతవకలపై

హైకోర్టులో పిటిషన్ వేస్తామని వెల్లడి

- 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ



పట్నా : బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ) పరీక్ష పేపర్ లీక్‌కు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలంటూ జనవరి 2 నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న జన్ సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిషోర్‌ను పాట్నా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పాట్నాలో పీకే దీక్ష చేస్తున్న గాంధీ మైదాన్‌కు సోమవారం తెల్లవారు జామున పెద్దఎత్తున పోలీసులు చేరుకున్నారు. ఆయనతో పాటు నిరసనకారులను అందరినీ అదుపులోకి తీసుకొని దీక్షా స్థలాన్ని ఖాళీ చేయించారు. అత్యవసర చికిత్సను అందించేందుకుగాను ప్రశాంత్ కిశోర్‌ను పోలీసులు అంబులెన్స్‌లో తరలించారు. ఈ క్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, 'బీపీఎస్సీలో జరుగుతున్న అవకతవకలపై తమ పార్టీ జనవరి 7న హైకోర్టులో పిటిషన్ వేస్తుంది. ఈ దీక్షను కొనసాగిస్తామా లేదా అన్నది తమకు ముఖ్యం కానే కాదు, బీపీఎస్సీ అవకతవకల అంశంపై పోరాటాన్ని కొనసాగించడం మాత్రమే మాకు ముఖ్యం' అన్నారు. బీపీఎస్సీలో జరుగుతున్న అవకతవకలపై తమ పోరాట పథాన్ని మార్చుకునే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

**పోలీసులతో ఘర్షణ...** ప్రశాంత్ కిశోర్ను అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఆయన అభిమానులు పోలీసులతో ఘర్షణకు దిగారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చివరికి పోలీసులు వారిని నిలువరించారు. జన్ సురాజ్ చీఫ్ ప్రశాంత్ కిషోర్ కు పాట్నా సివిల్ కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించింది. దీనికి ముందు కోర్టు బెయిలు మంజూరు చేసినప్పటికీ ష్యూరిటీ బాండ్ ఇచ్చేందుకు ఆయన నిరాకరించారు. దీంతో ఆయనను జ్యుడిషియల్ కస్టడీలోకి తీసుకోవాలని కోర్టు ఆదేశించింది.

**తేజస్వి వస్తే పక్కకు తప్పుకుంటా: పీకే**

**నిరసనల్లో బీజేపీ బీ టీమ్: తేజస్వి**

శనివారం రోజు ఇదే అంశంపై ఆర్జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ స్పందిస్తూ, బీపీఎస్సీ నిరసనల అంశాన్ని బీజేపీ రాజకీయం చేస్తోందని ఆరోపించారు. విద్యార్థుల స్వతంత్ర ఉద్యమానికి రాజకీయ రంగులు అద్దారని మండిపడ్డారు. ఆ నిరసనల్లో చేరిన వారిలో బీజేపీకి చెందిన బీ టీమ్ ఉందన్నారు. బీజేపీ బీ టీమ్‌ను గుర్తించాలని బిహార్ ప్రజలను తేజస్వి కోరారు. "యువత చేస్తున్న బీపీఎస్సీ ఉద్యమాన్ని అంతం చేసే కుట్ర జరిగింది. వ్యానిటీ వ్యాన్‌లో నటులు కూర్చుంటున్నారు. నిర్మాత, దర్శకుడు వారిని అందులో కూర్చోబెడుతున్నారు. నిర్మాత ఎవరో మాకు తెలుసు. దర్శకుడు, నటుడిని ఎందుకు కూర్చోబెట్టారో అందరికీ తెలుసు" అని ఆయన కామెంట్ చేశారు. కాగా, డిసెంబర్ 13న బీపీఎస్సీ నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ కంబైన్డ్ (ప్రిలిమినరీ) పోటీ పరీక్ష 2024ని రద్దు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

# పుష్ప టు ది గోట్


- ఢిల్లీలో పోస్టర్ల పాలి'ట్రి'క్స్- ఎవరూ తగ్గేదేలే!
- ఎన్నికల కోసం అప్పుడే మొదలైన ఎన్నికల యుద్ధం
- పరస్పరం విమర్శల దాడులు చేసుకుంటున్న బీజేపీ, ఆప్

న్యూఢిల్లీ: త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఢిల్లీలో రాజకీయ వాతావరణం అప్పుడే వేడెక్కింది. ఇంకా నోటిఫికేషన్ కూడా విడుదల కాకపోయినప్పటికీ ప్రధాన పార్టీలు పరస్పరం విమర్శల దాడులను మొదలుపెట్టాయి. ప్రధాని మోదీ ఆప్‌ను ఆపదగా అభివర్ణిస్తే- కేజ్రీవాల్ ఆయన వ్యాఖ్యలను అదేస్థాయిలో తిప్పికొట్టారు.

పోస్టర్ల పాలి'ట్రి'క్స్...ఇదిలా ఉండగా, ఓటర్లదృష్టిని ఆకర్షించేం దుకు ఇరుపార్టీలు పోస్టర్ల యుద్ధానికి తెరలేపాయి. భారీ ప్రజాదరణ పొందిన పుష్ప, గోట్ చిత్రాల పోస్టర్లతో విమర్శలు సంధించుకున్నాయి. పుష్పలో అల్లు అర్జున్ తుపాకీ పట్టుకున్న పోస్టర్‌ను ఆప్ కేజ్రీవాల్ చీపురు పట్టుకుని తగ్గేదేలే అనే విధంగా మార్చి విడుదల చేసింది. దానికి పోటీగా బీజేపీ కూడా ఆ పార్టీ ఢిల్లీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవా ఫొటోతో 'అవినీతిని అంతమొందిస్తాం రప్పా రప్పా' అంటూ మరో పోస్టర్‌ను విడుదల చేసింది. హర్షద్‌మెహతా స్కామ్ తరహాలో 2024 పేరుతో కేజ్రీవాల్ చిత్రాన్ని బీజేపీ సోషల్ మీడియాలో పోస్టు చేయగా, ఆయన్ను దేశభక్తుడిగా పేర్కొంటూ ఆప్ గోట్ పోస్టర్‌ను విడుదల చేసింది.

**వరుడు లేని గుర్రం- నెక్స్ట్ మాదే అధికారం!**





తాజాగా బీజేపీని విమర్శిస్తూ ఆప్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ వీడియో పోస్టు చేసింది. అందంగా అలంకరించిన గుర్రంపై వరుడు లేని వీడియోను సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేసిన ఆప్ బీజేపీ ఇంకా సీఎం అభ్యర్థిని ప్రకటించలేదని వ్యంగ్యాస్త్రాలు సంధించింది. బీజేపీ కూడా దీటుగానే స్పందించింది. దేశ రాజధానిలో బీజేపీ అధికారం చేపడుతుందని ఢిల్లీ ప్రజలకు ఆపద తొలగిపోతుందని ఓ పోస్టర్‌ను షేర్ చేసింది.

**అవినీతిలో ఆప్ – మీరు చేసింది తుస్!**

ప్రభుత్వం ఢిల్లీకి ఆపదగా మారిందని ప్రధాని మోదీ ఇటీవల విమర్శలు గుప్పించారు. ప్రధాని వ్యాఖ్యలను కేజ్రీవాల్ గట్టిగా తిప్పికొట్టారు. ఢిల్లీకి కేంద్రం చేసింది ఏమీ లేదని అందుకే ఆయన తన ప్రసంగం ఆప్ ప్రభుత్వంపై దూషణలకే పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి ఏదైనా చేసి ఉంటే చెప్పేవారు కదా అని కేజ్రీవాల్ సూటిగా ప్రశ్నించారు.

**పదేళ్లుగా ఆప్ పాగా – ఇకనైనా సాగుతుందా బీజేపీ సాగా!**

ఢిల్లీలోని మొత్తం 70శాసనసభ స్థానాలు ఉండగా ఫిబ్రవరిలో ఎన్నికలు జరిగే అవకాశముంది. 2015 నుంచి పదేళ్లుగా అధికారంలో కొనసాగుతున్న ఆప్ ముచ్చటగా మూడోసారి అధికారం నిలబెట్టుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఈసారి ఎలాగైనా ఢిల్లీలో పాగా వేయాలనే పట్టుదలతో ఉంది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీలో మాజీ ఎంపీ పర్వేశ్‌వర్మను బీజేపీ తమ అభ్యర్థిగా ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ మాజీ సీఎం షీలాదీక్షిత్ కుమారుడు, మాజీ ఎంపీ సందీప్ దీక్షిత్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. మొత్తంగా ఢిల్లీ పోరు ఈసారి రసవత్తంగా ఉండే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇండియా కూటమిలో భాగంగా ఉన్న కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు పొత్తు లేకుండా బరిలోకి దిగుతున్నాయి. అంతకుముందు ఆదివారం రోజు ప్రశాంత్ కిశోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నిరసన ఉద్యమాన్ని లీడ్ చేయాలని ఆర్జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్‌కు పిలుపునిచ్చారు. బిహార్ అసెంబ్లీలో విపక్ష నేతగా ఉన్న తేజస్విని పెద్ద నాయకుడిగా అభివర్ణించారు. ఆయన వచ్చి నిరసనలను లీడ్ చేస్తానంటే, పక్కకు తప్పుకునేందుకు తాను సిద్ధమని పీకే చెప్పారు. రాష్ట్రంలో విపక్ష నేతగా ఉన్న తేజస్వి బాధ్యతాయుతంగా, స్వచ్ఛందంగా ముందుకొచ్చి బీపీఎస్సీ అవకతవకలపై పోరాటా నికి సారథ్యం వహించి ఉండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. "మేం ఏ పార్టీ బ్యానర్ లేకుండా ఈ ఉద్యమం చేస్తున్నాం. ఎవరైనా వచ్చి విద్యార్థులు, యువత కోసం మాట్లాడొచ్చు" అని పీకే తెలిపారు. "ఇది ధర్నా కాదు. బిహార్ ప్రజలు తమ పరిస్థితులను మెరుగుపర్చుకోవడం కోసం, మంచి భవిష్యత్తును నిర్మించుకోవడం కోసం చేస్తున్న ఉద్యమం" అని ఆయన పేర్కొన్నారు.

# ఇంటర్‌పోల్ తరహాలో 'భారత్‌పోల్'..

నేడు ప్రారంభించనున్న హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ : అంతర్జాతీయ నేరస్థుల నెట్‌వర్క్ ను పట్టుకోవడం మరి కొద్ది రోజుల్లో సులభతరం కానుంది. విదేశాల్లో కూర్చొని భారతదేశంలో నేరాలు చేసి విదేశాలకు పారిపోయే లేదా భారతదేశంలో క్రైమ్ సిండికేట్‌లను నడుపుతున్న నేరస్థులపై రాష్ట్రాల పోలీసులకు ఇప్పుడు ఇంటర్‌పోల్ వంటి శక్తివంతమైన ఆయుధం లభిస్తుంది. వాస్తవానికి, హోంమంత్రిత్వశాఖ భారతదేశంలో 'భారత్‌పోల్' ప్రారంభించబోతోంది, ఇది నేరస్థుల గురించి సమాచారాన్ని పంచుకోవడానికి.. ఇంటర్‌పోల్ తరహాలో వారిపై తక్షణ చర్యలు తీసుకోవడానికి మార్గం సుగమం చేస్తుంది. దీన్ని జనవరి 7న న్యూఢిల్లీలో హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఇది ఎలా పని చేస్తుంది.. ఇన్నేళ్ల తర్వాత ఇది ఎందుకు అవసరమైంది, దాని ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..

**భారత్‌పోల్ అంటే ఏమిటి?**

నేరస్తులను పట్టుకోవడమే కాకుండా సకాలంలో వారిపై ఉక్కుపాదం మోపడం, నేరాలను నిర్మూలించడం భారత్‌పోల్ లక్ష్యం. ఇది అధునాతన ఆన్‌లైన్ పోర్టల్, దీనిని సీబీఐ తయారు చేసింది. ఇది ఇంకా అధికారికంగా ప్రారంభం కావాల్సి ఉంది.

ఇంటర్‌పోల్ అంటే ఏమిటి?

ఇంటర్‌పోల్ అంటే ఇంటర్నేషనల్ క్రిమినల్ పోలీస్ ఆర్గనైజేషన్ ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ పోలీసు సంస్థ. ఇది అంతర్జాతీయ స్థాయిలో అన్ని దేశాల పోలీసుల మధ్య సమన్వయం చేసే సంస్థ. ఇది 195 దేశాల పరిశోధనా సంస్థల సంస్థ. దీని ద్వారా నేరస్థులకు సంబంధించిన సమాచారం ఇచ్చిపుచ్చుకోవడంతోపాటు వారిని అరెస్టు చేసేందుకు అంతర్జాతీయ నోటీసులు జారీ చేస్తారు. దీనితో భారత్ వైపు నుంచి సీబీఐకి సంబంధం ఉంది. వారి అధికారులను అక్కడ నియమిస్తారు. ఈ సంస్థ 1923 నుండి పని చేస్తోంది. ఇంటర్‌పోల్ ప్రధాన కార్యాలయం ఫ్రాన్స్ లోని లియోన్ నగరంలో ఉంది.

ఇంటర్‌పోల్ ఎలా పని చేస్తుంది?

భారతదేశంలో ఒక వ్యక్తి నేరం చేశాడనుకుందాం. ఆ తర్వాత స్విట్జర్లాండ్‌కు పారిపోయాడు. ఇప్పుడు సమస్య ఏమిటంటే, భారతీయ పోలీసుల వాదన స్విట్జర్లాండ్‌లో పని చేయదు. ఇలాంటి పరిస్థితుల్లో నేరస్థుడిని పట్టుకునేందుకు ఇంటర్‌పోల్ కృషి చేస్తుంది. ఆ నిందితుడి గురించి భారత్ ఇంటర్‌పోల్‌కు సమాచారం అందించనుంది. ఆ తర్వాత అతని పేరు మీద నోటీసు జారీ చేస్తారు. ఇంటర్‌పోల్ అనేక రకాల నోటీసులు జారీ చేస్తుంది. కానీ రెండు ప్రధానమైనవి ఉన్నాయి. ఒక యెల్లో, ఇది తప్పిపోయిన వ్యక్తుల కోసం. రెండవ రెడ్ నోటీసు, ఇది వాంటెడ్ క్రిమినల్స్/నిందితుల కోసం.

భారత్‌పోల్ ఎందుకు అవసరం?

భారతదేశంలో, విదేశాలలో దాక్కున్న నేరస్థులను అరెస్టు చేయడానికి లేదా సమాచారాన్ని పొందడానికి రాష్ట్ర పోలీసులు, దర్యాప్తు సంస్థలు తరచుగా ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించాల్సి ఉంటుంది. ప్రస్తుత ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం ముందుగా సీబీఐని సంప్రదించాలి. దీని తర్వాత సీబీఐ ఇంటర్‌పోల్‌ను సంప్రదించి అవసరమైన నోటీసులు జారీ చేస్తుంది. ఈ మొత్తం ప్రక్రియ సంక్లిష్టంగా ఉండటమే కాకుండా చాలా సమయం పడుతుంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు భారత్‌పోల్‌ను ప్రారంభించింది. దీని సహాయంతో నేరస్థులకు వ్యతిరేకంగా రెడ్ నోటీసులు, డిఫ్యూజన్ నోటీసులు, ఇతర అవసరమైన ఇంటర్‌పోల్ నోటీసులు జారీ చేసే ప్రక్రియ వేగంగా, సరళంగా మారుతుంది.

# తమిళనాడు అసెంబ్లీ నుంచి గవర్నర్ మళ్లీ వాకౌట్

- జాతీయ గీతాన్ని అవమానించారని ఆగ్రహం



చెన్నై: తమిళనాడు రాష్ట్రంలో మరోసారి ప్రభుత్వానికి, గవర్నర్ కు మధ్య విబేధాలు తలెత్తాయి. ఈ సారి అసెంబ్లీలో జాతీయ గీతం వివాస్పదంగా మారింది. సోమవారం జనవరి 6, 2025న తమిళనాడు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఆర్ ఎన్ రవి అసెంబ్లీ తన ప్రారంభ ప్రసంగాన్ని చద వాల్సి ఉండగా.. ఆయన ప్రసంగం చదవడానికి నిరాకరించారు. అసెంబ్లీ సమావేశం ప్రారంభంలో జాతీయ గీతం పాడలేదని ఆయన కారణం చూపించి.. ఇది జాతీయ గీతానికి జరిగిన అవమానమని అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు.

అయితే తమిళనాడు సంప్రదాయ ప్రకారం.. అసెంబ్లీ సమావేశాల ప్రారంభ సమయంలో తమిళనాడు రాష్ట్ర గీతం 'తమిళ థయ్ వాల్తు గీతాన్ని' పాడుతారు. అసెంబ్లీ సెషన్ ముగిసిన తరువాత జాతీయ గీతం జనగణ మన పాడుతారు. కానీ తమిళనాడు గవర్నర్ రవి ఈ సంప్రదాయానికి వ్యతిరేకిస్తూ.. అసెంబ్లీ సమావేశాలకు ప్రారంభం, ముగింపు.. రెండు సందర్భాల్లోనూ జాతీయ గీతం ఆలపించాలని చెప్పారు.

ఈ ఘటన తరువాత గవర్నర్ కార్యాలయమైన రాజ్ భవన్ నుంచి ఒక అధికారిక ప్రకటన జారీ చేశారు. "ఈ రోజు భారత రాజ్యాంగం, జాతీయ గీతానికి మరోసారి తమిళనాడు అసెంబ్లీలో అవమానం జరిగింది. రాజ్యాంగం ప్రకారం.. జాతీయ గీతాన్ని గౌరవించడం మనందరి మౌళిక బాధ్యత. అన్ని రాష్ట్ర అసెంబ్లీలలో గవర్నర్ ప్రసంగానికి ముందు జాతీయ గీతాన్ని పాడుతారు. కానీ ఈ రోజు తమిళనాడు అసెంబ్లీలో తమిళ థయ్ వాల్లు గీతాన్ని ఆలపించారు. ఈ సంఘటన తరువాత అసెంబ్లీ స్పీకర్ కు, రాష్ట్ర ముఖ్యమంత్రికి జాతీయ గీతాన్ని పాడాల్సిన బాధ్యత గురించి గవర్నర్ గౌరవప్రదంగా గుర్తు చేశారు. కానీ వారు అమర్యాదగా అలా చేసేందుకు నిరాకరించారు. ఇది చాలా విచారకర అంశం. ఒక రాజకీయ పార్టీ రాజ్యాంగాన్ని, జాతీయ గీతాన్ని అవమానించింది. దీంతో గవర్నర్ ఆవేదనతో అసెంబ్లీ నుంచి బయలు దేరి వచ్చేశారు. " అని ఆ ప్రకటనలో ఉంది.

అయితే అసెంబ్లీ సమావేశం తరువాత గవర్నర్ చేయాల్సిన ప్రసంగాన్ని అసెంబ్లీ స్పీకర్ ఎం అప్పావు చేశారు. ఇలా గవర్నర్ ప్రసంగం చేయకుండా అసెంబ్లీ నుంచి వెళ్లిపోవడం ఇదే తొలిసారి కాదు. ఇంతకుముందు 2022లో కూడా రాష్ట్ర ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగంలో చాలా అసత్యాలు ఉన్నాయని, కొందరి ప్రముఖులు పేర్లు ఉన్నాయని చెబుతూ గవర్నర్ ఆర్ ఎన్ రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. ప్రసంగంలో తమిళనాడుతో ద్రవిడ మాడల్ ప్రకారం శాంతి, భద్రతలు, చట్టాలు ఉంటాయని ఉంది, పైగా బిఆర్ అంబేద్కర్, పెరియార్, సిఎన్ అన్నాదురైల పేర్లున్నాయని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ సమయంలో ఆయన జాతీయ గీతం పాడేంతవరకు ఉండకుండా అసెంబ్లీ నుంచి కోపంగా వాకౌట్ చేశారు. అప్పటి నుంచి అసెంబ్లీలో అధికార పార్టీ ఓ తీర్మానం చేసింది. గవర్నర్ ప్రసంగానికి బదులు అధికార పార్టీ ప్రసంగం ఉండేలా మార్పులు చేసింది.

2021 లో గవర్నర్‌గా ఆర్ ఎన్ రవి బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచే ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ నాయకత్వంలోని అధికార డిఎంకె పార్టీతో ఆయనకు మధ్య మాటల యుద్ధ కొనసాగుతూనే ఉంది. గవర్నర్ రవి బిజేపీ చేతిలో కీలుబొమ్మగా, బిజేపీ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని డిఎంకె ప్రభుత్వం ఆరోపణలు చేసింది. అసెంబ్లీలో ఆమోదం పొందిన కొన్ని బొల్లులను గవర్నర్ ఆర్ ఎన్ రవి ఆమోదించకుండా తన కార్యాలయంలోనే చాలా కాలం పాటు పెండింగ్ లో పెట్టేశారు. దీంతో ఈ అంశం సుప్రీం కోర్టు, రాష్ట్రపతి వరకు వెళ్లింది.

ఇలాంటి కేసులో సుప్రీం కోర్టు, మద్రాస్ హై కోర్టులు గవర్న్ లు రాష్ట్ర మంత్రి వర్గంతో కలిసి మెలిసి పనిచేయాలని హితువు పలికాయి.అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా ప్రజాస్వామిక నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మన్మోహన్ ప్రధానిగా ఉన్న సమయంలోనే కేసీఆర్ ఆయన క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. మంత్రిత్వ శాఖ విషయంలో ఓ సమస్య వచ్చింది. మన్మోహన్ కేసీఆర్‌కు షిప్పింగ్ శాఖ కేటాయిస్తే భాగస్వామ్య పక్షంగా ఉన్న డీఎంకే నేతలు అభ్యంతరం తెలిపారు. ఆ శాఖ ఇస్తామని తమకు మాటిచ్చారన్నారు. దీంతో కేసీఆర్ ఒక్క క్షణం కూడా సంకోచించకుండా ఆ పోర్ట్ ఫోలియోను వదులుకున్నారు.

# పాకిస్థాన్‌కు ప్రపంచ బ్యాంకు లక్షా 70 వేల కోట్లు రుణం

ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కేందుకే నంటున్న ఆర్థిక నిపుణులు

పాకిస్థాన్ : కొంత కాలంగా పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి దయనీయంగా తయారైంది. కనీసం తిండానికి తిండి లేకుండా జనాలు నానా ఇబ్బందులు పడుతున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టేందుకు పాకిస్థాన్ కొన్ని సంవత్సరాల నుంచి సతమతమవుతోంది. ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కేందుకు రుణసాయం విషయంలో నానా పాట్లు పడుతోంది. ఈ క్రమంలోనే ప్రపంచ బ్యాంకు పాకిస్థాన్‌కు 20 బిలియన్ డాలర్లు (భారత రూపాయలలో సుమారు రూ. 1 లక్షా 70 వేల కోట్లు) ఇవ్వబోతోంది. త్వరలోనే దీని ఆమోదం రావచ్చు. పాకిస్తాన్ వార్తాపత్రిక ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ అధికారిక పత్రాల ఆధారంగా ఈ దావా వేసింది. ఇది ఒక రకమైన రుణం, ఇది రాబోయే 10 సంవత్సరాలలో దేశంలోని ఆరు ముఖ్యమైన రంగాల పథకాలను దృష్టిలో ఉంచుకుని ఇవ్వబడుతుంది. రాజకీయ మార్పుల వల్ల వచ్చే పదేళ్లపాటు ఆ ప్రాజెక్టులను సజావుగా నడపడమే ప్రపంచబ్యాంకు సహాయం ఉద్దేశం.

**ఈ విషయాలపై పని చేసేందుకు రుణం**

పాకిస్తాన్ కంట్రీ పార్ట్‌నర్‌షిప్ ఫ్రేమ్‌వర్క్ 2025-35 అనే ప్రోగ్రామ్ ఉద్దేశ్యం సమాజంలోని చాలా ముఖ్యమైన పాయింట్‌లపై పని చేయడం, కానీ అది శ్రద్ధ వహించడం లేదు. ప్రపంచ బ్యాంకు సహాయం చేయబోయే అంశాలు మొదటిది పిల్లల అభివృద్ధిలో లోపం, రెండవది కొత్త విషయాలను నేర్చుకోవడంలో లోపాలను తొలగించడం, మూడవది వాతావరణ మార్పులను ఎదుర్కోవటానికి సన్నాహాలు, నాల్గవది పర్యావరణాన్ని డీకార్బనైజ్ చేయడం, ఐదవది ప్రభుత్వ ఖజానాను విస్తరించడం, ఆరవది ఉత్పాదకతను పెంచడానికి ప్రైవేట్ పెట్టుబడిని ప్రోత్సహించడం. ఈ ఆరు విషయాలపై దృష్టి పెడితేనే పాకిస్తాన్ కు ప్రపంచ బ్యాంక్ రుణం ఇస్తానని కండీషన్ పెట్టింది. ప్రస్తుతం పరిస్థితుల్లో ఏ కండీషన్ కైనా ఒప్పుకునేందుకు రెడీగా ఉంది పాకిస్తాన్.

**10 సంవత్సరాల వ్యూహంపై ఆమోదం**

ఈ విధంగా కనీసం, 2025-2035 మధ్య జరిగే మూడు సార్వత్రిక ఎన్నికలలో మార్పుల తర్వాత కూడా, ఈ 6 ఫ్రంట్‌ల పని పాకిస్తాన్‌లో ఎటువంటి ఆటంకాలు లేదా సమస్య లేకుండా కొనసాగుతుంది. ప్రపంచ బ్యాంకు బోర్డు జనవరి 14న ఈ 'కంట్రీ పార్ట్‌నర్‌షిప్ ఫ్రేమ్‌వర్క్'ని ఆమోదించబోతోంది. ఆమోదం పొందిన తర్వాత, ప్రపంచ బ్యాంకు ప్రతినిధి ఇస్లామాబాద్‌ను సందర్శించవచ్చు. 10 ఏళ్ల వ్యూహంతో పని చేసే మొదటి దేశంగా ప్రపంచ బ్యాంక్ పాకిస్థాన్‌ను ఎంపిక చేసిందని ఈ విషయంపై అవగాహన ఉన్న పాకిస్థాన్ అధికారి ఒకరు వార్తా సంస్థ పీటీఐకి తెలిపారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ప్రపంచ బ్యాంకు 20 బిలియన్ డాలర్లు ఇవ్వబోతోంది. ఈ 20 బిలియన్ డాలర్లలో, 14 బిలియన్ డాలర్లు ప్రపంచ బ్యాంక్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ రాయితీ శాఖ ద్వారా ఇవ్వబడుతుంది.



# అల్లు అర్జున్‌కు మరోసారి నోటీసులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కి హైదరాబాద్ రాంగోపాల్పేట్ పోలీసులు మరోసారి నోటీసులు అందించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న శ్రీతేజ్ ను పరామర్శించాలంటే ముందుగా తమకు సమాచారం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. బాలుడిని చూసేందుకు ఎప్పుడు రావాలనుకున్నా.. ముందుగానే ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని, ఆ తర్వాత మాత్రమే అక్కడికి వెళ్లాలని సూచించారు. అల్లు అర్జున్ మేనేజర్ కరుణాకర్కు నోటీసులు అందజేశారు. కిమ్స్ ఆస్పత్రికి అల్లు అర్జున్ ఎప్పుడు వద్దామనుకున్నా తాము భద్రత కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రాంగోపాల్ పేట్ పోలీసులు తెలిపారు. కానీ గంట లోపలే ఈ ప్రక్రియ అంతా పూర్తయ్యేలా ఆయన చూసుకోవాలని సూచించారు. సందర్శనంత గోప్యంగా ఉంచాలని, ఇటీవల జరిగిన దురదృష్టకర ఘటన దృష్టిలో ఉంచుకొని సహకరించాలని కోరారు. సమాచారం ఇవ్వకుండా ఆస్పత్రికి రావొద్దంటూ తెలిపారు. ఒకవేళ అలా వెళ్తే జరిగే పరిణామాలకు అల్లు అర్జునే బాధ్యత వహించాలని పోలీసులు పేర్కొన్నారు. కాగా, గతేడాది డిసెంబర్ 4న గాయపడిన శ్రీతేజ్ను పరామర్శించేందుకు అల్లు అర్జున్ వెళ్తారనే సమాచారం రాంగోపాల్పేట్ పోలీసులకు చేరింది. దీంతో ఆదివారం ఉదయం పోలీసులు మొదటిసారిగా బన్నీకి నోటీసులు ఇచ్చారు. హైదరాబాద్లోని అల్లు అర్జున్ ఇంటికి వెళ్లి ఆయన మేనేజర్ మూర్తికి నోటీసులు అందజేశారు. శాంతిభద్రతల దృష్ట్యా శ్రీతేజ్ను చూసేందుకు రావొద్దని తెలిపారు. బాలుడిని పరామర్శించేందుకు రావాలనుకుంటే తాము చెప్పే సూచనలు పాటించాలని, ఆ సమయంలో అనుకోని ఘటనలు జరిగితే దానికి బన్నీనే బాధ్యత వహించాలని చెప్పారు. అయితే నిన్న నోటీసులు అందించిన పోలీసులు తాజాగా ఇవాళ కూడా మరోసారి అందజేశారు. అల్లు అర్జున్ నటించిన పుష్ప-2 ప్రీమియర్ షోను గతేడాది డిసెంబర్ 4వ తేదీన హైదరాబాద్ సంధ్య థియేటర్లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఐకాన్ స్టార్ అక్కడికి వెళ్లారు. అయితే బన్ని వస్తున్నట్లు ముందుగానే అభిమానులకు సమాచారం వెళ్లడంతో థియేటర్ వద్దకు పెద్దఎత్తున చేరుకున్నారు. అల్లు అర్జున్ రాగానే ఆయన్ను చూసేందుకు ఎగబడ్డారు. దీంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో సినిమా చూసేందుకు వచ్చిన రేవతి, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డారు. రేవతి మృతిచెందగా.. శ్రీతేజ్కు కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స అందుతోంది.

## గ్రీన్ కో ఎలక్టోరల్ బాండ్లు

# కాంగ్రెస్, బీజేపీకి కూడా ఇచ్చింది



- ఈ- కార్ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది
- ఎలక్టోరల్ బాండ్లపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- గ్రీన్ కో ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చింది 2022లో ఫార్ములా ఈ- రేస్ జరిగింది 2023లో
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: గ్రీన్కో సంస్థ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి రూ. కోట్ల లబ్ది చేకూరినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గ్రీన్కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చింది. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్కో బాండ్లు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది. అందుకే మరుసటి ఏడాది స్పాన్సర్షిప్ నుంచి తప్పుకుంది. అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న దుష్ప్రచారం. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుంది. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ నిర్వహించిన గ్రీన్కో సంస్థ ద్వారా బీఆర్ఎస్కు రూ. కోట్ల లబ్ది చేకూరినట్లు ప్రభుత్వం పేర్కొంది. బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 41 కోట్లు చెల్లించినట్లు వెల్లడించింది. గ్రీన్కో, అనుబంధ సంస్థలు 26 సార్లు బాండ్లు కొన్నట్లు తెలిపింది. 2022లో ఏప్రిల్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లు కొన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏప్రిల్ 8న 20 బాండ్లు, అక్టోబర్ 10న 6 బాండ్లు కొన్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఫార్ములా-ఈ కారు రేసు కేసులో విచారణ నిమిత్తం కేటీఆర్ ఏసీబీ ఆఫీస్కు చేరుకున్నారు. అయితే న్యాయవాదులతో కలిసి విచారణకు రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏసీబీ ఆఫీస్ ప్రధాన గేటు వద్దే కేటీఆర్ కారును అడ్డుకున్నారు. దీంతో సుమారు 45 నిమిషాలపాటు అక్కడే వేచి ఉన్నారు. తనను అడ్వకేట్ల సమక్షంలోనే విచారించాలని పట్టుబట్టారు. పోలీసులు అనుమతించకపోవడంతో విచారణకు హాజరు కాకుండా అక్కడి నుంచి వెనుతిరిగారు. అయితే ఈ క్రమంలో తన లిఖితపూర్వక స్టేట్మెంట్ను ఏసీబీ డీఎస్పీకి అందించారు. ఏసీబీ తనపై నమోదు చేసిన కేసులో తాను తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయాన్ని అందులో ప్రస్తావించారు. అలాగే 'తనకు పంపిన నోటీసులు కేసుకు సంబంధించి తన నుంచి సమాచారం తోపాటు సంబంధిత పత్రాలను ఏసీబీ కోరింది. అయితే అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇవ్వలేదు. అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇచ్చి.. తనకు కొంత సమయం ఇవ్వాలని అందులో కోరారు. అదేవిధంగా రాజ్యాంగం, చట్టం తనకు కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే.. కేసు దర్యాప్తునకు హాజరై సహరిస్తానని తెలిపారు. అయితే హైకోర్టులో తాను వేసిన క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వులో ఉందని, తీర్పు వచ్చేదాకా తనకు గడువు ఇచ్చే అవకాశం పరిశీలించాలని' ఏసీబీ డీఎస్పీ మజిద్ ఖాన్ని కోరారు

**కేటీఆర్కు మరోసారి ఏసీబీ నోటీసులు**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు మరోసారి ఏసీబీ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విచారణకు రాకపోవడంతో మళ్లీ నోటీసులు ఇవ్వాలని ఏసీబీ నిర్ణయించినట్లు సమాచారం. నోటీసులు ఇచ్చి విచారించాలని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. న్యాయవాది సమక్షంలో విచారణ చేయాలని కేటీఆర్ కోరుతున్నారు. ఇప్పటికే కేటీఆర్ క్వాష్ పిటిషన్ తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో కేటీఆర్పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూరితంగా అక్రమకేసు బనాయించిన విషయం తెలిసిందే. విచారణ నిమిత్తం రావాలంటూ ఏసీబీ అధికారులు కేటీఆర్కు నోటీలు జారీచేశారు. ఇందులో భాగంగా న్యాయవాదులతో కలిసి ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. అంతకుముందు నందినగర్లోని తన నివాసంలో న్యాయవాదులతో చర్చించారు. అనంతరం వారితో కలిసి ఏసీబీ ఆఫీస్కు బయల్దేరారు. అయితే ఏసీబీ కార్యాలయం వద్ద కేటీఆర్ కారును పోలీసులు అడ్డుకున్నారు. లీగల్ టీమ్కు అనుమతి లేదంటూ నిలిపివేశారు. వారిని దించిన తర్వాతే ఆఫీస్లోకి రావాలన్నారు. అయితే లీగల్ టీమ్ ఉంటే అభ్యంతరం ఏంటంటూ ప్రశ్నించారు. న్యాయవాదుల సమక్షంలోనే విచారణ జరగాలన్నారు. పోలీసులపై నమ్మకం లేదు కాబట్టే లాయర్లతో వచ్చానన్నారు. లీగల్ టీమ్తో రావద్దని నోటీసుల్లో ఉందా, ఉంటే చూపించాలని పోలీసు అధికారులను ప్రశ్నించారు

# మళ్లీ కరోనా తరహా నిబంధనలు

## హెచ్ఎంపీవీ వ్యాప్తిపై ఐఎంఏ కీలక సూచన



తెలంగాణ బ్యూరోప్రతినిధి: హెచ్ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ పరిధిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రజలకు కీలక విజ్ఞప్తి చేసింది. 'నమస్కారం ముద్దు %-% హ్యాండ్షేక్ వద్దు' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. షేక్ హ్యాండ్స్ కారణంగా వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపింది. సీజనల్ వ్యాధులు తరుచుగా పిల్లలు, వృద్ధుల్లో అధికంగా వచ్చే అవకాశం ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభు కుమార్ తెలిపారు. హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందితే శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. కాబట్టి వీలైనంత వరకు ఈ వైరస్ నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వైరస్ సోకిన వారికి షేక్హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా కూడా వైరస్ వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో చల్లని గాలులకు దూరంగా ఉండడంతో పాటు దూర ప్రయాణాలను వాయిదా వేసుకుంటే మంచిదని చెప్పారు.

# రైతు భరోసాపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు

## వరంగల్ డిక్లరేషన్ హామీ పత్రాలను భోగి మంటల్లో కాల్చిన రైతులు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రైతు భరోసాపై కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల నుంచి ఆందోళనలు మొదలయ్యాయి. తాజాగా వనపర్తి జిల్లా పెద్దగూడెం గ్రామంలో మహిళా కూలీలు నాట్లు వేస్తున్న నిరసన వ్యక్తం చేశారు. 'రేవంత్ రెడ్డి మాటలు నమ్మి మోసపోయాం. మహిళకు రూ.2,500 ఇస్తామంటే గంప గుత్తగా ఓట్లు వేశాం. కానీ కేసీఆర్ హయాంలో వచ్చే రైతు బంధును బొందపెట్టి మానోట్లో మట్టి కొట్టారు' అని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఎకరానికి15,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. సంపూర్ణ రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చేవరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం పెద్దగూడెం చౌరస్తాలో రైతులు వరంగల్ డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ ఆ హామీల పత్రాలను భోగిమంటల్లో వేసి కాల్చి తమ నిరసన వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ ప్రజలది... కాపాడుకొని ముందుకు తీసుకుపోవాలి

- హనుమకొండ హయగ్రీవ గ్రౌండ్ లో 50 ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవం
- ముఖ్య అతిధులుగా హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధి: హనుమకొండ జిల్లా హయగ్రీవ గ్రౌండ్లో ఆర్టీసీ 50 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ హాజరయ్యారు. ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాగరాజు, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు. వరంగల్కి 112 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించింది ప్రభుత్వం.. మొదటి దశగా ఈరోజు 50 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ జెండా ఊపి ప్రారంభించారు. సంక్రాంతి లోపు మరో 25 బస్సులు రోడ్డెక్కనున్నాయి.. అంతరం మిగిలిన బస్సులను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి వరకు 125 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు.. మహిళలు 4350 కోట్ల రూపాయల విలువైన ప్రయాణం ఉచితంగా చేశారని అన్నారు. ఆక్యుపెన్సీ గతంలో కంటే రెట్టింపు అయింది.. ఆర్టీసీ ఉద్యోగుల వల్లే సాధ్యం అవుతుంది.. వారు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన ఆర్టీసీ ఉద్యోగులు.. బస్ కా పెయ్య నై చెలిగ అనే ఉద్యమాన్ని చేపట్టారని అన్నారు. వారికి 2013 బాండ్స్ ఇచ్చాం.. 21 శాతం పీఆర్సీ ఇచ్చాం.. ఆర్టీసీలో కారుణ్య నియామకాలు చేపట్టాం.. 3 వేల ఉద్యోగాలకు నియామకాలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు రాష్ట్రంలో ప్రారంభించుకున్నామని చెప్పారు. ఆర్టీసీ ప్రజలది.. ఆర్టీసీని కాపాడుకొని ముందుకు తీసుకుపోయి బాధ్యత అందరిపై ఉందన్నారు. భవిష్యత్లో ప్రజల కోసం ఆర్టీసీ మరిన్ని చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే ఆరోగ్య శ్రీ 5-10 లక్షలు, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కి గ్యాస్, 2 లక్షల రైతు రుణమాఫీ, 40 శాతం డైట్ చార్జీలు పెంచాం.. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రూ.5 వేల కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కడుతున్నామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా 12 వేలు ఇస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మన్ యోజన రూల్స్ రైతు భరోసాకి పెడితే ఎవరికి రాదని చెప్పారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తున్నాం.. భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ కానుక కింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. అలాగే.. జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం.. గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని వెల్లడించారు

# పంచాయితీ ఎన్నికల కోసమేనా?

- ఓటర్ల జాబితాను ప్రకటించిన ఎన్నికల కమిషన్
- రాష్ట్రంలో మొత్తం 3,35,27,925 ఓటర్లు
- పురుష ఓటర్లు 1,66,41,489
- మహిళా ఓటర్లు 1,68,67,735.




తెలంగాణ బ్యూరోప్రతినిధి: పంచాయతీల ఎన్నికలకు షెడ్యూల్ రాకముందే అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. ఈ నివేదికలో తెలంగాణ రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3,35,27,925 ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో పురుష ఓటర్లు 1,66,41,489 మంది, మహిళా ఓటర్లు 1,68,67,735 మంది, థర్డ్ జండర్ ఓటర్లు 2,829 మంది ఉన్నట్లు తెలిపారు. అలాగే యువ ఓటర్లు (వయస్సు 18-19 సంవత్సరాలు) 5,45,026 మంది, సీనియర్ ఓటర్లు (వయస్సు 85, అంతకంటే ఎక్కువ) 2,22,091 మంది, ఓవర్సీస్ ఎన్ఆర్ఐ ఓటర్లు 3,591 మంది, పీడబ్లూడీ ఓటర్లు 5,26,993 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇకపోతే, ఈ ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల అధికారులు పంచాయతీల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని విడుదల చేసినట్లుగా కనపడుతోంది. రాష్ట్ర ఎన్నికల అధికారులు ఇప్పుడు ఓటర్ల జాబితా విడుదల చేయడంతో రాష్ట్రంలోని పార్టీలలో మరోసారి ఎన్నికల హడావిడి కానుంది

# కొత్త వైరస్ వ్యాప్తిపై చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్



అమరావతి : భయపడినట్టే జరిగింది. దేశంలోకి కొత్త వైరస్ ప్రవేశించింది. కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలలో హెచ్ఎంపీవీ వైరస్ కేసులు వెలుగు చూశాయి. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తిపై వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సీఎం నారా చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అప్రమత్తంగా ఉండాలని.. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిపుణులతో టాస్కోర్స్ ఏర్పాటు చేయాలని.. పరిస్థితిపై టాస్క్ ఫోర్స్ ద్వారా సూచనలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రులలోనూ ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.

దేశంలో హ్యూమన్ మెటా నిమో వైరస్ (హెచ్ఎంపీవీ) కేసు నమోదవుతున్న నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. పొరుగున ఉన్న కర్ణాటకలో కేసులు నమోదైన నేపథ్యంలో ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.. కొత్త వైరస్ వ్యాప్తిపై అధికారులతో చర్చించారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా వైద్యారోగ్యశాఖ అధికారులతో సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇతర రాష్ట్రాలలో కేసులు నమోదైన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. శ్వాసకోశ వ్యాధులు, ఇన్ఫ్లుయెంజా వంటి కేసుల విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అలాగే చిన్నపిల్లల వైద్యులు, మైక్రోబయాలజిస్టులు, శ్వాసకోశ వ్యాధుల నిపుణులతో టాస్కోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. వైరస్ వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టాస్క్ ఫోర్స్ నుంచి సలహాలు తీసుకోవాలని సూచించారు. ఐసీఎంఆర్ వైరాలజీ రెడీ చేయాలని అధికారులకు చంద్రబాబు స్పష్టం చేశారు. మూడు వేల వరకూ టెస్టింగ్ కిట్లను తెప్పించుకోవాలని.. ఆదేశించారు. ఎన్95 మాస్కులు, పీపీఈ కిట్లు, ఔషధాల గురించి కూడా చంద్రబాబు అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. శానిటైజర్లు, ఔషధాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఆస్పత్రులకు ఆక్సిజన్ సరఫరాపై మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశించారు.

ఇక ప్రజలకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. వైరస్ వ్యాప్తి నేపథ్యంలో ముందు జాగ్రత్తలు పాటించాలని కోరారు. చేతులను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటుగా కనీసం 20 సెకన్లు సబ్బుతో క్లీన్ చేసుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలకు వెళ్లినప్పుడు మాస్కులు ధరించాలని.. పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. మరోవైపు హెచ్ఎంపీవీ వైరస్ గురించి ఆందోళన అవసరం లేదని వైద్యారోగ్యశాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇది 2001 నుంచి ఉనికిలో ఉందని.. ఏపీలో ఇప్పటిదాకా ఎలాంటి కేసులు రాలేదని వివరించారు. అలాగే రాష్ట్రంలోని బోధనాసుపత్రుల్లో 20 పడకల ఐసోలేషన్ వార్డులు సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉందని ముఖ్యమంత్రికి వైద్యారోగ్యశాఖ అధికారులు వివరించారు.

# ఆంధ్రప్రదేశ్ ఓటర్లు 4,14,40,447

## పెరిగిన పోలింగ్ కేంద్రాలు - తుది ఓటర్ల జాబితాను ప్రకటించిన ఎన్నికల సంఘం

అమరావతి: ఆంధ్రప్రదేశ్లో 2025 జనవరి 1 నాటికి తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447గా ఉందని ఎన్నికల సంఘం వెల్లడించింది. వారిలో మహిళా ఓటర్ల సంఖ్య 2,10,81,814, పురుష ఓటర్లు 2,02,88,543 మంది ఉన్నారు. సర్వీసు ఓటర్లు 66,690 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 3400 మంది ఉన్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. 18-19 ఏళ్ల మధ్య వయసున్న ఓటర్లు 5,14,646 మంది ఉన్నారు. రాష్ట్రంలో 46,397 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 232 పోలింగ్ కేంద్రాలు పెరిగాయని పేర్కొంది.

# కేవీ రావు ఎవరో నాకు తెలియదు

## వైకాపా ఎంపీ విజయసాయి రెడ్డి

హైదరాబాద్: కాకినాడ పోర్టు సెజ్కు సంబంధించిన కేసులో వైకాపా ఎంపీ విజయసాయి రెడ్డి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ ముగిసింది. విచారణ అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆరు గంటలపాటు అధికారులు ప్రశ్నించినట్లు చెప్పారు. మొత్తం 25 ప్రశ్నలు అడిగారన్నారు. "కేవీ రావు చేసిన ఆరోపణలపై నన్ను ప్రశ్నించారు. కేవీ రావు ఎవరో నాకు తెలియదు. ఆయన నా పేరు ఎందుకు చెప్పారో తెలీదు. ఆయన్ని నేనెక్కడా కలవలేదు. పలు విషయాలపై నన్ను అనేకమంది కలుస్తుంటారు. కాకినాడ సీ పోర్టుపై కేవీ రావుకు నేనెప్పుడూ ఫోన్ చేయలేదు. ఆయన్ని తిరుమల స్వామి వద్దకు రావాలని కోరుతున్నా. ఆయన ఫిర్యాదులు నిజమైతే వెంకటేశ్వరస్వామి ఎదుట చెప్పాలి. స్వామి సమక్షంలోనే నిజానిజాలు మాట్లాడుకుంటాం. మే నెలలోని కాల్ డేటా రికార్డ్ని తెప్పించండి.నేను కేవీ రావుకు ఫోన్ చేసినట్లు తేలితే చేసిన తప్పును అంగీకరిస్తాను. ఒకవేళ ఆయన చెప్పింది నిజమే అయితే.. ఇద్దర్నీ ఎదురెదురుగా కూర్చోబెట్టి విచారించండి. నేను ఎంపీని. నాకు ప్రభుత్వంలో జరిగేవి తెలీదు. ఈడీ అధికారులు అడిగినప్పుడు కూడా అదే చెప్పాను. శరత్ చంద్రరెడ్డితో నాకు బంధుత్వమే తప్ప వ్యాపార సంబంధాలు లేవు. కాకినాడ పోర్ట్స్ వ్యవహారంలో నాకు లుక్అవుట్ నోటీసులు వచ్చేంత వరకు నాకు తెలియదు. కేవీ రావు ఇచ్చిన ఫిర్యాదు తప్పని తేలితే అతడిపై పరువు నష్టం దావా వేస్తా" అని విజయసాయిరెడ్డి అన్నారు.

# ఐప్యాక్ రీ ఎంట్రీ.. జగన్ సంచలన నిర్ణయం!

అమరావతి వైసిపి అధినేత జగన్ పై పార్టీ శ్రేణులు ఒక రకమైన అసంతృప్తితో ఉన్నాయి. గత ఐదేళ్లుగా పార్టీ క్యాడర్ను పట్టించుకోకపోవడం ఒక కారణం అయితే.. తమకంటే రెండు వ్యవస్థలకు ఆయన అధిక ప్రాధాన్యం ఇచ్చారు. పార్టీలో ఇది సీనియర్లకు సైతం మింగుడు పడని విషయం. తొలుత వాలంటీర్లను బలంగా నమ్మారు. గ్రామాల్లో పార్టీ క్యాడర్ను పట్టించుకోలేదు. ఆ ప్రభావం స్పష్టంగా ఎన్నికల్లో కనిపించింది. తీరా ఎన్నికల సమయానికి వాలంటీర్లు చేతులెత్తేశారు. ఆ వ్యవస్థ పై ఎమ్మెల్యేలతో పాటు మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కానీ పెడచెవిన పెట్టారు జగన్. అందుకు తగిన మూల్యం చెల్లించుకున్నారు ఈ ఎన్నికల్లో. వాలంటీర్ వ్యవస్థను నమ్ముకొని పార్టీ క్యాడర్ను విడిచిపెట్టడంతో.. ఎన్నికల్లో నిండా మునిగిపోయారు. మరొకటి ఐ ప్యాక్ టీం. పార్టీ వ్యూహకర్తల బృందాన్ని బలంగా నమ్మారు. వారితోనే పార్టీని నడిపించారు. వారు సైతం సక్రమంగా పనిచేయలేదు అన్న విమర్శ ఉంది. ఈ రెండు వ్యవస్థల నుంచి గుణపాఠాలు నేర్చుకోవాల్సిన జగన్.. మరోసారి వారినే ప్రోత్సహించడం విశేషం.

**జిల్లాల పర్యటనకు సిద్ధం :** ఈ నెల చివరి నుంచి జిల్లాల పర్యటనకు జగన్ సిద్ధపడుతున్నారు. ఇంతలో విదేశీ పర్యటన ముగించుకుని రానున్నారు. అయితే మరోసారి ఐప్యాక్ టీం రంగంలోకి దిగినట్లు సమాచారం. ఎన్నికల అనంతరం ఐప్యాక్ టీం బ్యాక్ అయినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు జగన్ ప్రజల్లోకి వెళుతుండడం.. వచ్చే నాలుగేళ్ల కాలం ఐప్యాక్ సేవలను వినియోగించుకోవాలని జగన్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 2019 ఎన్నికల్లో ఐప్యాక్ వ్యూహాలు పనిచేశాయి. జగన్ అధికారంలోకి రాగలిగారు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం ఐ ప్యాక్ టీం వైసీపీని గట్టెక్కించలేకపోయింది. ఇప్పుడు అదే ఐప్యాక్ టీమ్ ను మరోసారి తెచ్చుకోవడం పై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

తప్పిన వ్యూహాలు : గత ఐదేళ్ల కాలంలో ఐప్యాక్ టీం అంచనాలు తప్పాయి. వ్యూహాలు సైతం పనిచేయలేదు. ముఖ్యంగా 2023 మార్చి



నుంచి ఐ ప్యాక్ వైఫల్యాలు బయటపడ్డాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఐప్యాక్ అతి నమ్మకం వైసీపీకి తీవ్ర నష్టం కలిగించింది. ఆ ఎన్నికల్లో వైసీపీ దే గెలుపు అని ఐప్యాక్ అధినేత జగన్ ను నమ్మించింది. కానీ అంచనాలు ఫలించలేదు. టిడిపి విజయం సాధించింది. అప్పటినుంచి వైసీపీ పరిస్థితి తారుమారయ్యింది. వైసీపీ ఎమ్మెల్యేలతో పాటు మంత్రులు ఐప్యాక్ టీం పై తీవ్ర అసంతృప్తితో రగిలిపోయారు. దానికి కారణాలు లేకపోలేదు. వారిని నిరంతరం వాచ్ చేసే ప్రతినిధులు తప్పుడు నివేదికలు అందించే వారన్నది అప్పట్లో ఉండే విమర్శ. చాలాచోట్ల ఐ ప్యాక్ ప్రతినిధులు ప్రత్యర్థులకు సహకరించాలన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పుడు అదే ఐప్యాక్ టీమును జగన్ రప్పించుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# భాగ్యనగరానికి మరో మణిహారం

**భాగ్యనగరం సిగలో ముస్తాబైన మరో మణిహారం ప్రారంభమైంది. చర్లపల్లి రైల్వే స్టేషన్ ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. సుమారు రూ. 413 కోట్ల వ్యయంతో, పర్యావరణ అనుకూలంగా నిర్మించిన చర్లపల్లి నూతన రైల్వే టెర్మినల్ను ప్రధాని మోదీ సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు ఇందుకు సంబంధించిన వివరాలలోకి వెళితే....**



■ ఆరంభమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ■ ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ ■ విమానాశ్రయం తరహాలో సమకూరిన హంగులు ■ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు తగ్గనున్న ప్రయాణీకుల రద్దీ ■ ఇకపై పలు ప్రాంతాలకు రైళ్లు ఇక్కడి నుంచే ఆరంభం



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నిత్యం వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో కిటకిటలాడుతుంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను ఆదునికీకరిస్తున్నప్పటికీ ప్రయాణికుల వత్తిడి తగ్గించడానికి మరో రైల్వే స్టేషన్ అవసరాన్ని గుర్తించిన రైల్వే శాఖ చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. చర్లపల్లి నుంచి అనేక రైళ్లు బయలుదేరి వెళతాయి. నగరానికి దూర ప్రాంతంలో ఉన్న వారు కూడా చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి తమ గమ్యస్థానాలకు చేరుకునే అవకాశాలున్నాయి. గత ఏడాది డిసెంబరు 28వ తేదీన ఈ టెర్మినల్ ను కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, అశ్వినీ వైష్ణవ్ లు ప్రారంభించాల్సి ఉన్నా మాజీ ప్రధాని మన్మోహన్ మృతితో ఆ కార్యక్రమం వాయిదా పడగా ఆజాగా ప్రధాని మోడీ దీనిని ఆరంభించారు.

## ప్రయాణికుల రద్దీ...

డిల్లి, మద్రాస్, కొలకత్తా, వైజాగ్ వైపు వెల్లె ట్రైన్ లు చర్ల పల్లి నుండి నడవనున్నాయి. ఇక్కడ ఈ రైళ్లు ఆగుతాయి.. సికింద్రాబాద్ నుంచి ఈ రైళ్లు రాకపోకలు సాగించకపోవచ్చు. ప్రయాణికుల రద్దీ కూడా స్టేషన్ లో తగ్గుతుంది. అనేక రైళ్లు ఈ చర్లపల్లి రైల్వే స్టేషన్ కు రానున్నాయి. ప్రధాన మార్గం నుంచి వెళ్లే రైళ్లన్నీ చర్లపల్లి రైల్వేస్టేషన్ లో ఆగుతాయని దక్షిణ మధ్య రైల్వే శాఖ ప్రకటించింది. దీంతో నగరానికి శివారు ప్రాంతం లో ఉన్న వాళు ట్రాఫిక్ రద్దీ ని తట్టుకుంటూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు రావాల్సిన పనిలేదు. ఇకపై చర్లపల్లి నుంచి తమ ప్రయాణాలను కొనసాగించే వీలు కలుగుతుంది. ప్రధాన మైన రైళ్లన్నీ చర్లపల్లి రైల్వేస్టేషన్ వద్ద ఆగుతుండటంతో ప్రయాణికులకు వెసులుబాటు కూడా లభిస్తుంది. నేడు ప్రధాని మోదీ ఈ చర్లపల్లి ర్వైల్వేస్టేషన్ ను ప్రారంభించిన తర్వాత దాదాపు అరవైకి పైగా రైళ్లు ఈ స్టేషన్ లో ఆగుతాయని దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు ప్రకటించారు. ప్రయాణికులు ఎక్కువ దూరం ప్రయాణించి సికింద్రాబాద్ కు రావాల్సిన అవసరం లేదని, చర్లపల్లి రైల్వే స్టేషన్ కు వచ్చి అక్కడ తాము ఎక్కాల్సిన రైలు ఎక్కితే సరిపోతుందని చెప్పారు.

## సుమారు రూ.430 కోట్ల నిర్మాణ వ్యయం

చర్లపల్లి రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.230 కోట్ల అంచనా వ్యయంతో మొదలయ్యాయి. ప్రస్తుతం నిర్మాణ వ్యయం సుమారు రూ.430 కోట్లకు చేరుకుంది. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి (హైదరాబాద్ డెక్కన్) స్టేషన్లు వందేళ్ల క్రితం నిర్మించినవి. తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ ఇన్నేళ్లకు అంతపెద్ద స్థాయిలో ఒక టెర్మినల్ అందుబాటులోకి రావడం చర్లపల్లిలోనే అని రైల్వే అధికారులు చెబుతున్నారు. సికింద్రాబాద్లో ప్రస్తుతం రోజుకు రెండు లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. 236 రైళ్లు వచ్చిపోతుంటాయని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే సికింద్రాబాద్ స్టేషన్కు వచ్చే 12 రైళ్లకు చర్లపల్లిలో హాల్టు కల్పిస్తున్నారు. చర్లపల్లి టెర్మినల్ను లక్ష మంది ప్రయాణికుల సామర్థ్యానికి తగ్గట్లుగా తీర్చిదిద్దారు. చర్లపల్లి రైల్వేస్టేషన్లో ప్రస్తుతం 13 రైళ్లకు హాల్టు సౌకర్యం ఉంది. కొత్త ట్రాకులు, ప్లాట్ఫాంలు అందుబాటులోకి వస్తే అదనంగా 15 రైళ్లు నిలిపేందుకు రైల్వే శాఖ సిద్ధమవుతోంది.

## విమానాశ్రయం తరహాలో

చర్లపల్లి రైల్వే టెర్మినల్ను విమానాశ్రయం తరహాలో నిర్మించారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ను విమానాశ్రయం తరహాలో నిర్మించారు. విశాలమైన పార్కింగ్, రహదారులు, సూచిక బోర్డులు, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ, దివ్యాంగులకు ర్యాంపులు, బుకింగ్ కౌంటర్, ఆటోలు, ట్యాక్సీలు, బస్సులకు ప్రత్యేక బే (మార్గం), డిజిటల్ డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు చేశారు.

## లక్ష మంది ప్రయాణికుల సామర్థ్యానికి తగ్గట్లుగా

చర్లపల్లి టెర్మినల్ను లక్ష మంది ప్రయాణికుల సామర్థ్యానికి తగ్గట్లుగా తీర్చిదిద్దారు. చర్లపల్లిలోని ఐదు ప్లాట్ఫామ్లను తొమ్మిదికి పెంచారు. చర్లపల్లిలో గతంలో తొమ్మిది ట్రాకులు ఉండగా ఇప్పుడు వాటి సంఖ్యను రైల్వేశాఖ 19కి పెంచింది. అలాగే ఐదు ప్లాట్ఫాంలను తొమ్మిదికి పెంచారు. స్టేషన్ అవరణలో దాదాపు 5500 మొక్కలు పెంచుతున్నారు.

## సంక్రాంతికి 30 రైళ్లు

సంక్రాంతి పండగను దృష్టిలో పెట్టుకుని దక్షిణమధ్య రైల్వే 52 స్పెషల్ ట్రెయిన్స్ నడిపేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ రైళ్లలో దాదాపుగా 30 రైళ్లను చర్లపల్లి నుంచి నడిపేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. 2025 జనవరి 17 వరకు రైళ్ల రాకపోకలు జరగనున్నాయి. ఇక్కడికి చేరుకోవడానికి సికింద్రాబాద్ బస్ స్టేషన్ నుంచి ప్రతి 10 నిమిషాలకో బస్సు (250సీ) ఉంటుంది. రైళ్ల రాకపోకలకు దృష్టిలో పెట్టుకుని చర్లపల్లికి మరిన్ని బస్సులను నడిపేందుకు ఆర్టీసీ ప్రయత్నాలు చేస్తుంది.

## ప్రయాణీకులకు కాస్త ఇబ్బందే

చర్లపల్లి రైల్వేస్టేషన్కు చేరుకునేందుకు ప్రజారవాణా సదుపాయాలు తగినన్ని అందుబాటులో లేవని ప్రయాణికులు చెబుతున్నారు. ఆటో, ట్యాక్సీల్లోలాంటి ప్రైవేటు వాహనాల్లో ఇక్కడికి వస్తున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి బస్సు సదుపాయం కల్పించాల్సి ఉంది. ఎంఎంటీఎస్ రెండో దశ కింద ఇక్కడికి రైళ్ల సంఖ్య మరింత పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## చర్లపల్లి నుంచి నడిచే రైళ్లు ఇవి

అలాగే సోమవారం నుంచి ఇక్కడ కొన్ని రైళ్లకు కొత్తగా హాల్టింగు ఇచ్చారు. ఇప్పటి వరకు ట్రైన్ నంబరు 12603 చెన్నై%-%సికింద్రాబాద్ పేరుతో నడుస్తున్న రైలు ఈ నెల 7 నుంచి ట్రైన్ నంబరు 12603 చెన్నై సెంట్రల్%-%చర్లపల్లి పేరుతో నడవనుంది. ట్రైన్ నంబరు 12604 సికింద్రాబద్-చెన్నై సెంట్రల్ రైలు, ట్రైన్ నంబరు 12604-చర్లపల్లి-చెన్నై సెంట్రల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ ఈ నెల 8 నుంచి ఇక్కడి నుంచే ప్రయాణికులకు అందుబాటులో ఉండనుంది. ఇప్పటి వరకు ఈ రైళ్లు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమై చెన్నై సెంట్రల్ కు వెళ్లేవి. ఇక 7వ తేదీ నుంచి ఈ రెండు రైళ్లు ఇక్కడ నుంచే ప్రయాణీకులకు అందుబాటులో ఉంటాయి. అలాగే ఇప్పటి వరకు ట్రైన్ నంబరు 12589 గోరక్ పూర్%-%-సికింద్రాబాద్ రైలు ఇక నుంచి గోరక్ పూర్-%-%చర్లపల్లి పేరుతో .. ట్రైన్ నంబరు 12590 సికింద్రాబాద్%-%గోరక్ పూర్రైలు ఇక నుంచి ట్రైన్నంబర్12590 చర్లపల్లి%-%-గోరక్ పూర్ ఎక్స్ ప్రెస్ గా.. ఈ నెల 12, 13 తేదీల నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. అలాగే సికింద్రాబాద్--సిర్పూర్ కాగజ్ నగర్, సిర్పూర్ కాగజ్నగర్%-%సికింద్రాబాద్-ఎక్స్ ప్రెస్, గుంటూరు -సికింద్రాబాద్, సికింద్రాబాద్ -గుంటూరు ఎక్స్ ప్రెస్ రైళ్లకు చర్లపల్లి టెర్మినల్ లో ఆగుతాయి. ఈ కొత్త టెర్మినల్ రాక తో సికింద్రబాద్, నాంపల్లి, కాచిగూడ స్టేషన్ ల పై ఒత్తిడి తగ్గనుంది.





## ఆధునిక హంగులతో

ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా ఆధునిక హంగులతో చర్లపల్లి రెండవ ప్రవేశద్వారం, నూతన రైల్వే టెర్మినల్ను అభివృద్ధి చేశారు. స్టేషన్లో 6 టికెట్ బుకింగ్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. స్త్రీ, పురుషులకు ప్రత్యేక విశ్రాంతి గదులు ఉన్నాయి. ఒక ప్లాట్ఫాం నుంచి మరో ప్లాట్ఫాంకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా 12 మీటర్ల వెడల్పుతో ఒక ఫుట్ఓవర్ బ్రిడ్జితోపాటు 6 మీటర్ల వెడల్పుతో మరో బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. మొత్తం 9 ప్లాట్ఫాంలలో 7 లిఫ్టులు, 6 ఎస్కలేటర్లు ఉన్నాయి. రైళ్ల నిర్వహణ కోసం ఆధునిక కోచ్ డిపోను కూడా నిర్మించారు. బస్బే తోపాటు కార్లు, బైక్లను నిలిపేందుకు విశాల పార్కింగ్ సదు-పాయం కల్పించారు.

# ఇక సెలక్టర్లే నిర్ణయించాలి: ఆకాశ్ చోప్రా



భారత జట్టు టెస్టు క్రికెట్ ఆడేందుకు దాదాపు ఐదు నెలల సమయం ఉంది. ఇక జూన్‌లోనే ఇంగ్లండ్‌తో సుదీర్ఘ ఫార్మాట్‌లో తలపడనుంది. అప్పటిలోగా వన్డేలు, టీ20లను ఆడనుంది. అయితే, ఇప్పుడు అందరి దృష్టి ఇద్దరు సీనియర్ క్రికెటర్ల పైనే ఉంది. ఆసీస్‌తో టెస్టు సిరీస్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అత్యంత దారుణమైన ప్రదర్శనతో నిరాశపరిచారు. ఒక దశలో వీరిద్దరూ టెస్టులకు వీడ్కోలు చెబుతారని అంతా భావించారు. కానీ.. అలాంటిదేమీ జరగలేదు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ నాలుగో సీజన్ జూన్ నుంచి ప్రారంభం కానుంది. ఆలోగా వీరిద్దరి టెస్టు భవితవ్యంపై ఓ నిర్ణయం తీసుకోవాలని భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా సూచించాడు. "గత ఐదేళ్లుగా సీనియర్ల గణాంకాలను చూస్తే.. ఎవరూ ప్రత్యేకంగా టార్గెట్ చేయాల్సిన అవసరం లేదు. స్వదేశంలోనైనా, విదేశంలోనైనా ఆటతీరు అత్యంత దారుణంగా ఉంది. ఆసీస్‌తో ఐదో టెస్టు మ్యాచ్ అనంతరం ఇర్ఫాన్ పఠాన్ కూడా కోహ్లీ చేసిన పరుగుల గురించి కామెంట్ చేశాడు. కనీసం కుర్రాళ్లు ఆడినవిధంగానూ విరాట్ పరుగులు చేయలేకపోయాడు. అతడు 25 సగటుతోనే ఆడాడు. ఇక్కడ మనం ఏం చేయలేం. ఇక అంతా సెలక్టర్లే చూసుకోవాలి. ఎందుకంటే అదే వారి బాధ్యత. రానున్న డబ్ల్యూటీసీ సీజన్‌కు వెళ్లేందుకు ఐదు నెలల సమయం ఉంది. అప్పుడు కూడా అర్హత సాధించడంలో విఫలమై.. రోహిత్ - విరాట్ పరుగులు చేయకపోతే జట్టు పరిస్థితి దారుణంగా తయారవుతుంది. అందుకే ఇప్పుడు బంతి సెలెక్టర్ల కోర్టులోనే ఉంది. ఏ నిర్ణయమైనా వారే తీసుకోవాలి" అని వెల్లడించాడు."విరాట్ కోహ్లీ 2020వ సంవత్సరంలో కేవలం మూడు టెస్టులే ఆడాడు. 116 పరుగులు చేశాడు. అందులో 74 పరుగులు అత్యధికం. సగటు కేవలం 19.33 మాత్రమే. కేవలం మూడే మ్యాచ్‌లు కావడంతో పెద్దగా పట్టించుకోనక్కర్లేదు. కొవిడ్ వల్ల ఎక్కువ మ్యాచ్‌లు ఆడే అవకాశం రాలేదు. కానీ, 2021లో 11 టెస్టులు ఆడాడు. అందులో 536 పరుగులు చేసినా ఒక్క సెంచరీ కూడా లేదు. అతడి యావరేజ్ కూడా 28 మాత్రమే. అతడి కోణంలో చూస్తే అత్యంత నిరాశపరిచిన ఏడాది అది.

# వైస్ కెప్టెన్‌గా బుమ్రా.. మరి రోహిత్ పరిస్థితి?




బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు టెస్ట్ ల సిరీస్ లో భారత జట్టు దారుణంగా విఫలమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాబోయే సిరీస్ లపై ఫోకస్ పెట్టింది టీమిండియా. ఈ నెల చివర్లో సొంత గడ్డపై ఇంగ్లాండ్ తో పరిమిత ఓవర్ల సిరీస్, ఆ తరువాత వచ్చే నెలలో ఛాంపియన్ ట్రోఫీ 2025 కోసం బరిలోకి దిగనుంది. వచ్చే నెల ఫిబ్రవరి 19 నుండి మార్చి 9 వరకు పాకిస్తాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నీ హైబ్రిడ్ మోడల్ లో జరగనున్న విషయం తెలిసిందే.
కేవలం టీమిండియా ఆడే మ్యాచ్ లు మాత్రమే దుబాయ్ వేదికగా జరగనున్నాయి. ఐసీసీ డెడ్ లైన్ ప్రకారం ఛాంపియన్ ట్రోఫీ బరిలోకి దిగే జట్లను ఈ నెల 12వ తేదీలోపు ప్రకటించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో భారత సెలక్టర్లు భారత జట్టు ఎంపికపై ఫోకస్ చేశారు. ముందు 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేసి.. ఆ తరువాత మార్పులు చేయనున్నారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఓటమి వల్ల సెలెక్టర్లపై కూడా విమర్శలు వెల్లివెత్తిన సందర్భంగా ఈసారి జట్టును ఆచితూచి ఎంపిక చేయనున్నారు.
50 ఓవర్ల క్రికెట్ ఫార్మాట్ లో జరగనున్న ఈ మెగా ఈవెంట్ లో భారత జట్టు రన్నరప్ హోదాలో బరిలోకి దిగనుంది. ఈ మెగా టోర్నీ ఫిబ్రవరి 19వ తేదీ నుండి ప్రారంభం అవుతుంది. ఇక భారత జట్టు తన తొలి మ్యాచ్ ని ఫిబ్రవరి 20వ తేదీన బంగ్లాదేశ్ తో ఆడబోతుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 23న పాకిస్తాన్ తో తలపడుతుంది. ఈ ట్రోఫీకి సంబంధించిన భారత జట్టు ప్రకటన కోసం ముహూర్తం ఖరారు అయినట్లు సమాచారం. జనవరి 11వ తేదీన భారత జట్టును ప్రకటించేందుకు బీసీసీఐ సిద్ధమవుతోంది.
అయితే దుబాయ్ లో పిచ్ లు స్పిన్ కి అనుకూలంగా ఉండనున్న నేపథ్యంలో ఈసారి జట్టులో స్పిన్నర్లకు అధిక ప్రాధాన్యత దక్కే అవకాశం ఉంది. ఇక ఈ టోర్నీలో భారత జట్టుకి రోహిత్ శర్మ కెప్టెన్ గా వ్యవహరిస్తాడు. కానీ వైస్ కెప్టెన్ విషయంలో టీమిండియా మేనేజ్మెంట్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత బౌలింగ్ దళాన్ని నడిపిస్తున్న జస్ప్రీత్ బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీలో వైస్ కెప్టెన్ గా వ్యవహరించనున్నారని తెలుస్తోంది.తాజాగా ముగిసిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 32 వికెట్లతో ఒంటరి పోరాటం చేసిన బుమ్రాకి ప్రమోషన్ ఇస్తూ.. వన్డే ఫార్మాట్ కి వైస్ కెప్టెన్ గా నియమించాలని బీసీసీఐ నిర్ణయించినట్లు సమాచారం. గతంలో కూడా కొన్ని వన్డే సిరీస్ లకి బుమ్రా వైస్ కెప్టెన్ గా వ్యవహరించాడు. అయితే ఈ వైస్ కెప్టెన్ రేసులో శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ కూడా ఉన్నారట.కానీ బీసీసీఐ బుమ్రా వైపే మొగ్గు చూపినట్లు సమాచారం. కానీ ప్రస్తుతం బుమ్రా వెన్నునొప్పితో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కి ముందు భారత జట్టు సొంత గడ్డపై ఇంగ్లాండ్ తో ఐదు టి20 లు, 3 వన్డేల సిరీస్ లు ఆడబోతోంది. ఈ సిరీస్ లకి వెన్ను నొప్పితో బాధపడుతున్న బుమ్రాకి రెస్ట్ ఇవ్వాలని సెలక్టర్లు భావిస్తున్నారు. దీంతో అతడు నేరుగా ఛాంపియన్స్ ట్రోఫీలో వైస్ కెప్టెన్ గా అడుగుపెట్టబోతున్నాడు.

# విరాట్ కోహ్లీ కొత్త బ్యాట్

## ఇక ఔట్ చేయడం సాధ్యం కాదట!



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024 - 25 ని భారత స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ పేలవ ప్రదర్శనతో ముగించాడు. ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఏకంగా 8సార్లు ఆఫ్ సైడ్ ఆఫ్ స్టంప్ బంతులకు అవుట్ కావడం గమనార్హం. గతంలో ఈ ఆఫ్ సైడ్ బంతులను అద్భుతంగా ఆడే కోహ్లీ.. ఇప్పుడు అదే బంతులకు తన వికెట్ ని కోల్పోతుండడం అభిమానులను నిరాశకు గురిచేస్తుంది. ఈ సిరీస్ లో కోహ్లీ మొత్తం 9 ఇన్నింగ్స్ లు ఆడితే.. ఇందులో 8 సార్లు ఇలాగే అవుట్ అయ్యాడు. కేవలం ఒక్కసారి సెంచరీతో చెలరేగి నాట్ అవుట్ గా నిలిచాడు. పెర్త్ వేదికగా జరిగిన టెస్ట్ లో సెంచరీ చేసిన కోహ్లీ.. ఆ తర్వాత ఒక్క ఇన్నింగ్స్ లో కూడా మెరుగైన ప్రదర్శన చేయలేదు. పింక్ బాల్ టెస్ట్ లో 7, 11 పరుగులు. బ్రిస్ బెన్ లో మూడు పరుగులకే పెవిలియన్ చేరాడు. ఇక మెల్బోర్న్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్ లో 36 పరుగులతో కాస్త రాణించినట్టే కనిపించి మళ్లీ ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బంతికే వెనుదిరిగాడు.రెండవ ఇన్నింగ్స్ లో ఐదు పరుగులే చేసి మళ్లీ అదే కథను రిపీట్ చేశాడు. ఇక సిడ్నీ టెస్ట్ లోని మొదటి ఇన్నింగ్స్ లో 17, రెండవ ఇన్నింగ్స్ లో ఆరు పరుగులే చేశాడు. విరాట్ వీక్నెస్ ని కనిపెట్టిన ఆసీస్ బౌలర్లు ఆఫ్ సైడ్ ఆఫ్ స్టంప్ బంతులతోనే కోహ్లీ వికెట్ ని పడగొడుతున్నారు. ఇక ఇప్పటికే విరాట్ కోహ్లీ బ్యాటింగ్ పై తీవ్ర విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. అతడు అంతర్జాతీయ క్రికెట్ కి వీడ్కోలు పలకాలని డిమాండ్లు వ్యక్తం అవుతున్నాయి.
ఆస్ట్రేలియా గడ్డపై టెస్టుల్లో అద్భుతమైన రికార్డ్ ఉన్న కోహ్లీ.. ఈసారి మాత్రం ఆ మార్క్ ని చూపించలేకపోయాడు. ఇలా తన బ్యాట్ తో విఫలం అవుతున్న విరాట్ కోహ్లీకి ఆయన అభిమాని ఓ అద్భుతమైన గిఫ్ట్ ని తయారు చేశాడు. విరాట్ కోహ్లీ కోసం ఓ బ్యాట్ ని తయారు చేశాడు. ఈ బ్యాట్ కి సంబంధించిన ఫన్నీ వీడియోని అతడు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో పెద్ద ఎత్తున వైరల్ గా మారింది. ఆఫ్ సైడ్ ఆఫ్ స్టంప్ బంతులను కోహ్లీ ఆడుతున్న సమయంలో ఆ బంతులు బ్యాట్ ఎడ్జ్ ని తగిలి కీపర్ లేదా స్లిప్ లో ఉన్న ఫీల్డర్ చేతులలోకి వెళుతుంటాయి. ఇలా బ్యాట్ ఎడ్జ్ కి తగిలి వెనకకి వెళ్లకుండా ఉండేందుకు అతడు ఆ బ్యాట్ ఎడ్జ్ సైజ్ ని పెంచి ఈ బ్యాట్ ని తయారు చేసినట్లుగా వీడియోలో చూపించాడు. ఈ బ్యాట్ వాడితే ఇక విరాట్ కోహ్లీని ఔట్ చేయడం సాధ్యం కాదని అతడు ఫన్నీగా చెబుతూ పోస్ట్ చేయడంతో వైరల్ గా మారింది.

# సానియా మీర్జా కొత్త ప్రయాణం..ఇక రచ్చ రచ్చే!




ఇప్పుడు పిల్లలంతా కంప్యూటర్లకు, ఐపాడ్ కు అతుక్కుపోతున్నారు. అన్నం తినే సమయంలో ఐపాడ్ చేతిలో లేకుంటే వారికి ముద్ద దిగడం లేదు. ఒక తల్లిగా నేను కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాను. అయితే పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణం, మంచి ఆరోగ్యం, ప్రశాంతమైన వాతావరణంలో చదువు అనేది చాలా ముఖ్యం. శ్రీజ కొణిదెల, స్వాతి గునుపాటి ఏర్పాటు చేసిన సీ సా స్పేసెస్ లో ఇప్పుడు నేను భాగస్వామురాలిని అవుతున్నాను.
చిన్నారులకు ఒక సరైన దిశా నిర్దేశం చూపే అద్భుతమైన ప్రాంతం ఇది అని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిని సానియా మీర్జా ( %ఖుఅఋ వీఅతీఓఋ% ) అన్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 10 ఏడాది కిందట సినీ నటుడు చిరంజీవి కుమార్తె శ్రీజ కొనిదెల, సహ భాగస్వామి స్వాతి గునుపాటి ఆధ్వర్యంలో సీ సా స్పేసెస్ పేరుతో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సంవత్సరం నుంచి 12 ఏళ్ల చిన్నారుల వరకు వారి ఆరోగ్యం, చదువు, నడవడికలపై దృష్టి పెట్టేందుకు ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.
ఇందులో భాగంగా ఈ సంవత్సరం నుంచి ఇక్కడికి వచ్చే చిన్నారులకు ఫిట్నెస్, ఆరోగ్యం విషయంలో తాను సీ సా స్పేసెస్ తో భాగస్వాము రాలినై పిల్లలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు సానియా మీర్జా తెలిపారు. ఒక ఆటలే కాకుండా ఆరోగ్యానికి కుటుంబ సభ్యులతో కలసి వచ్చి ఇక్కడ ఉండేలా ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దినట్లు తెలియజేశారు. హైదరాబాద్ ఒక టాడ్లర్ సిటీగా మారనుందని అన్నారు. 2025లో తాను తీసుకున్న నిర్ణయాలలో ఇది ఒకటి అని, కొత్తగా మార్పులు లేవని ప్రతి ఒక్కరు ఆనందంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లుగా తెలియజేశారు.
స్వాతి గునుపాటి సీ సా ఫౌండర్ మాట్లాడుతూ%ౌ%. పేరెంట్స్ కోసం కెఫే ఏర్పాటు చేసాం. ఇక్కడ ఏడాది వయసున్న పిల్లల నుంచి టీనేజర్ల వరకు ఇక్కడ అవకాశం కల్పిస్తున్నట్లుగా తెలియజేశారు. శ్రీజ కొనిదెల కో-ఫౌండర్ మాట్లడుతూ%ౌ%.సానియా మీర్జా పిల్లలను తన క్రీడల ద్వారా మరింత ప్రభావితం చేయనుందన్నారు. ఈ కేంద్రాన్ని ఒక బిజినెస్ ల కాకుండా చిన్నారులకు ఉపయోగపడేలా ఇక్కడ తీర్చిదిద్దామన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు రోల్ మోడల్ అని అన్నారు. పిల్లలను తీసుకొని ఇక్కడికి వస్తే పిల్లలు చాలా ఎంజాయ్ చేస్తారని చెప్పారు. తల్లిదండ్రులు ఇక్కడ తమ పని తాము చేసుకునేలా ఏర్పాటు చేశామని అన్నారు. త్వరలోనే దీనిని హైదరాబాద్ తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఇది ఇలా ఉండగా..ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిని సానియా మీర్జా ఇప్పటికే విడాకులు తీసుకున్న సంగతి తెలిసిందే. విడాకులు తీసుకున్న ఆమె% కెరీర్ పై దృష్టి పెట్టారు.

# ఐర్లాండ్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు రెడీ

## కెప్టెన్‌గా లేడీ కోహ్లీ.. స్టార్ బౌలర్‌కు మొండి చేయి..



ఐర్లాండ్ తో జరిగే మూడు వన్డేల సిరీస్ కు భారత మహిళల క్రికెట్ జట్టును ప్రకటించారు. స్మృతి మంధాన సారథ్యంలోని ఈ సిరీస్ కు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) జట్టును ఎంపిక చేసింది. దీప్తి శర్మ వైస్ కెప్టెన్ గా ఎంపికైంది. జనవరి 10 నుంచి రాజ్‌కోట్ లో భారత్, ఐర్లాండ్ మధ్య సిరీస్ జరగనుంది. ఆ తర్వాత చివరి రెండు మ్యాచ్‌లు జనవరి 12, 15 తేదీల్లో జరగనున్నాయి. అన్ని మ్యాచ్‌లు నిరంజన్ షా స్టేడియంలో జరుగుతాయి. టీమిండియా రెగ్యులర్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, స్టార్ బౌలర్ రేణుకా సింగ్ ఠాకూర్ ల ను ఈ సిరీస్ కు దూరంగా ఉంచారు. ఇద్దరికీ విశ్రాంతి ఇచ్చారు. భారత్ ఇటీవల స్వదేశంలో వెస్టిండీస్‌తో వన్డే, టీ20 సిరీస్‌లు ఆడి రెండింటిలోనూ విజయం సాధించింది. ఇందులో హర్మన్‌ప్రీత్, రేణుక ఇద్దరూ ఆకట్టుకున్నారు. ఐర్లాండ్ సిరీస్ కోసం సయాలీ సత్‌ఘరే రూపంలో టీమిండియా లో కొత్త ముఖాన్ని చేర్చారు. ముంబై కి చెందిన ఈ ఆల్‌రౌండర్, గత ఏడాది ఇండియా ఎతో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లింది.
సయాలీ తో పాటు రాఘవి బిష్ట్ కూడా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసే అవకాశం ఉంది. వెస్టిండీస్ తో ఆడిన టీమిండియా ఆటగాళ్ల నుంచి హర్మన్ ప్రీత్, రేణుక మాత్రమే తప్పుకున్నారు. గత నెల లో వెస్టిండీస్ తో స్వదేశంలో జరిగిన సిరీస్ లో హర్మన్‌ప్రీత్ మోకాలికి గాయమైంది. ఈ గాయం కారణంగా ఆమె తొలి రెండు టీ20 మ్యాచ్‌లు ఆడలేకపోయింది. ఆమె మూడో టీ20లో తిరిగి జట్టు లోకి వచ్చింది. ఆ తర్వాత 3 మ్యాచ్‌ల ఓడిఐ సిరీస్‌లో జట్టుకు నాయకత్వం వహించింది.

**ఐర్లాండ్‌తో భారత మహిళల క్రికెట్ జట్టు..**

స్మృతి మంధాన (కెప్టెన్), దీప్తి శర్మ (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, ఉమా చెత్రీ (కీపర్), రిచా ఘోష్ (కీపర్), తేజల్ హస్బానిస్, రాఘవి బిష్ట్, మిన్ను మణి, ప్రియా మిశ్రా, తనుజా కన్వర్, టిటాస్ సాధు , సైమా ఠాకోర్, సయాలీ సత్ఘరే.

**స్వదేశం లోనే 2025 ప్రపంచ కప్..**

ఈ ఏడాది మహిళల ప్రపంచకప్ 2025కి భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. దీనికి ముందు స్వదేశంలో రెండు వన్డే సిరీస్ లు ఆడాల్సి ఉంది. వీటిలో ఐర్లాండ్ మొదటిది. ఆ తర్వాత, ఫిబ్రవరిలో జరిగే మహిళల ప్రీమియర్ లీగ్ లో ఆటగాళ్లు బిజీ కానున్నారు. జూన్-జూలై లో టీ20, వన్డే సిరీస్‌ల కోసం అతడు ఇంగ్లండ్ లో పర్యటించాల్సి ఉంది. ఆ తర్వాత సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియా తో మూడు వన్డేల సిరీస్ ని కలిగి ఉంది. దీని తర్వాత ప్రపంచకప్ న కు భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అక్టోబర్‌లో ఈ టోర్నీ జరగాల్సి ఉంది.


## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ 2025-27లో

# టీమిండియా షెడ్యూల్ ఇదే




బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024 2025 టోర్నమెంటులో టీమిండియా కు ఘోర పరాభవం ఎదురైంది. ఈ టోర్నమెంటులో ఐదు టెస్టులు ఆడిన టీమిండియా%ౌ% ఒకే ఒక్క టెస్ట్ మ్యాచ్ గెలిచింది. ఒక మ్యాచ్ డ్రా గా%ౌ% మూడు మ్యాచ్లు ఆస్ట్రేలియా విజయం సాధించింది. ముఖ్యంగా.. బుమ్రా రూపంలో టీమిడియాకు ఎదురు దెబ్బ తగిలింది. జస్ప్రీత్ బుమ్రా లేడనే ధైర్యంతో భారత్ ఇచ్చిన స్వల్ప లక్ష్యాన్ని ఆసీస్ ఊదేసింది. ప్రసిద్ధి కృష్ణ ఎంతో ప్రయత్నించినప్పటికీ టార్గెట్ చిన్నది కావడంతో ఆస్ట్రేలియా సిడ్ని మ్యాచ్ ను గెలిచింది.
పదేళ్ల తర్వాత బోర్డర్-గవాస్కర్ కరెక్ట్ ట్రోఫీని 3-1 తేడాతో కైవసం చేసుకుంది. రెండవ రోజు ఆట ముగిసే సమయానికి ఆరు వికెట్ల నష్టానికి 141 పరుగుల ఓవర్ నైట్ స్కోర్ తో ఉన్న టీమిండియా మూడవ రోజు ఉదయం 157 పరుగులకే ఆల్ అవుట్ అయి-పోయింది. మొదటి ఇన్నింగ్స్ లో లభించిన నాలుగు పరుగుల లీడ్ తో కలిపి ఆస్ట్రేలియాకు 162 పరుగుల టార్గెట్ ని మాత్రమే పెట్టగలిగారు. కెప్టెన్ స్టార్ పెసర్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా మ్యాచ్ లోకి దిగకపోయాడు.
దీంతో భారత్ ను తీవ్రంగా దెబ్బతీసింది. మొదటి ఓవర్ నుంచి ఎదురు దాడి మొదలుపెట్టిన ఆస్ట్రేలియా ఈ క్రమంలోనే 58 పరుగులకే మూడు వికెట్లను కోల్పోయినప్పటికి ఎటాక్ చేయడం ఏమాత్రం ఆపలేదు. ప్రసిద్ధ్ కృష్ణ మూడు వికెట్లు, సిరాజ్ ఒక వికెట్ తీసిన జస్ప్రీత్ బుమ్రా లేని లోటు మాత్రం స్పష్టంగా కనిపించింది. అదే అడ్వాంటేజ్ గా హెడ్ టీం చెలరేగిపోయి ఆడి ఆసిస్ కు కావలసిన లక్ష్యాన్ని ఛేదించింది. ఫలితంగా ఆస్ట్రేలియా ఖాతాలో ఈ సిరీస్ లో మూడవ విజయం పడి 3-1 తేడాత పదేళ్ల తర్వాత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సొంతం చేసుకుంది.చివరిసారిగా 2014-15 సీజన్ లో ఆస్ట్రేలియాలో జరిగిన టెస్ట్ సిరీస్ ను ధోని కెప్టెన్సీలో టీమిండియా ఓడిపోయింది. ఆ తర్వాత ఇంటా బయట ఆసిస్ ను చిత్తు చేసిన భారత్ వరుసగా నాలుగు సార్లు బీజీటీ సిరీస్ ను సొంతం చేసుకున్న ఈసారి మాత్రం ఓటమి తప్పలేదు.ఇది ఇలా ఉండగా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ 2025 అలాగే 2027 సైకిల్ కు సంబంధించిన భారత షెడ్యూల్ కూడా ఆ ఖరారు అయింది. ఈ మేరకు సోషల్ మీడియాలో దీనికి సంబంధించిన షెడ్యూల్%ౌ% వైరల్ చేస్తున్నారు క్రికెట్ అభిమానులు. ఇందులో భాగంగా జూన్ నుంచి ఆగస్టు మధ్య ఇంగ్లాండ్ తో ఐదు టెస్టులు ఆడనుంది టీం ఇండియా. ఆ తర్వాత అక్టోబర్ మాసంలో వెస్టిండీస్ జట్టుతో రెండు టెస్టులు ఆడనుంది. అనంతరం నవంబర్ అలాగే డిసెంబర్ నెలలో సౌత్ ఆఫ్రికా తో తలపడబోతోంది.ఇక 2026 ఆగస్టు మాసంలో శ్రీలంకతో 2 టెస్ట్ మ్యాచ్లు ఆడనుంది. 2026 అక్టోబర్ మాసంలో%ౌ% అలాగే నవంబర్ లో న్యూజిలాండ్ తో రెండు టెస్టులు ఉంటాయి. 2027 జనవరి అలాగే ఫిబ్రవరిలో%ౌ% బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ లో భాగంగా.. ఆస్ట్రేలియాతో మళ్ళీ ఐదు టెస్టులు ఆడనుంది టీమిండియా.

## టీమ్ ఇండియాకు ఇప్పుడేమైంది..?: హర్భజన్ సింగ్



కొన్ని నెలలుగా వన్డేలు, టెస్టుల్లో టీమ్‌ఇండియా ప్రదర్శన చెప్పుకోదగ్గ స్థాయిలో లేదు. ముఖ్యంగా టెస్టుల్లో పేలవ ఆటతీరుతో వరుస ఓటములు చవిచూస్తోంది. స్వదేశంలో కివీస్ చేతిలో వైట్వాష్.. తాజాగా బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ను టీమ్‌ఇండియా 1-3తో కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత జట్టు ఆటతీరు గురించి మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఘాటుగా స్పందించాడు. రాహుల్ ద్రవిడ్ కోచ్గా ఉన్నంత వరకు అంతా బాగుందని, ఈ ఆరు నెలల్లో ఏమైంది? అని ప్రశ్నించాడు. టీమ్‌ఇండియా సూపర్స్టార్ సంస్కృతిని వీడాలని సూచించాడు. 'రాహుల్ ద్రవిడ్ టీమ్‌ఇండియా కోచ్గా ఉన్నంత కాలం అంతా బాగుంది. స్వదేశంలో ఇంగ్లాండ్పై టెస్టు సిరీస్ సాధించాం. తర్వాత భారత జట్టు టీ20 ప్రపంచ కప్ కూడా గెలిచింది. కానీ, ఆ తర్వాత సడెన్గా ఏమైంది? నాకైతే ఏమీ అర్థం కావడం లేదు. గడిచిన ఆరు నెలల్లో శ్రీలంక చేతిలో వన్డే సిరీస్ కోల్పోయాం. న్యూజిలాండ్తో టెస్టు సిరీస్లో వైట్ వాష్ అయ్యాం. ఇప్పుడు ఆస్ట్రేలియాలో 3-1తో ఓడిపోయాం. అంతా పతనమైనట్లు కనిపిస్తోంది' అని హర్భజన్ అన్నాడు. ద్రవిడ్ తర్వాత గౌతమ్ గంభీర్ కోచ్గా నియమితుడైన సంగతి తెలిసిందే.
ఆసీస్ పర్యటనలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తీవ్ర నిరాశపర్చారు. ఈ అంశంపై భజ్జీ స్పందిస్తూ.. 'ప్రతి ఆటగాడికి ఎంతో కొంత పాపులారిటీ, పేరుప్రఖ్యాతలు ఉంటాయి. అయితే, ఆట కంటే ఏదీ ముఖ్యం కాదు. కపిల్దేవ్, అనిల్ కుంబ్లే లాంటి పెద్ద పెద్ద మ్యాచ్ విన్నర్లను కూడా జట్టు నుంచి తప్పుకోవాల్సిన సమయం వచ్చిందని అప్పట్లోనే బీసీసీఐ, సెలక్టర్లు చెప్పారు. టీమ్‌ఇండియా సూపర్స్టార్ సంస్కృతిని వదిలిపెట్టాలి. అభిమన్యు ఈశ్వరన్ను ఆస్ట్రేలియా టూర్కు ఎంపిక చేసి ఒక్క మ్యాచ్లోనూ ఆడించలేదు. సర్ఫరాజ్ ఖాన్ పరిస్థితి ఇదే. పేరున్న ఆటగాళ్లని కాకుండా బాగా ఆడే ప్లేయర్లనే ఎంపిక చేయాలి' అని హర్భజన్ సూచించాడు.

సూర్య
విజయవాడ
మంగళవారం
7 జనవరి 2025
10
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా



# భారతీయ సినీ చరిత్రలో రికార్డులను తిరగరాసిన పుష్ప-2

ఇండియన్ బాక్సాఫీస్‌పై పుష్పరాజ్ రూల్.. రూ.1831 కోట్ల వసూళ్లతో ఇండియన్ సినీ చరిత్రలో సరికొత్త రికార్డు! డిసెంబరు 4న ప్రీమియర్స్ షోస్‌తో ఇండియన్ బాక్సాఫీస్‌పై మొదలైన 'పుష్ప-2' ది రూల్ వసూళ్ల రికార్డుల పరంపర సరికొత్త అధ్యాయాన్ని సృష్టించింది. కేవలం 32 రోజుల్లోనే భారతీయసినీ చరిత్రలో ఇండియాలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా కొత్త రికార్డును క్రియేట్‌చేసింది. కేవలం 32 రోజుల్లోనే రూ. 1831 కోట్ల రూపాయాలు వసూలు చేసి పుష్ప ది రూల్ భారతీయ సినీ చరిత్రలో తన పేరు మీద తిరగరాసుకుంది. రూ. 1810 కోట్ల రూపాయాలు వసూలు చేసిన బాహుబలి-2 వసూళ్లను క్రాస్ చేసి పుష్ప-2 కొత్త రికార్డును క్రియేట్ చేసింది. ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్‌ల కలయికలో రూపొందిన పుష్ప-2 ది రూల్..ఈ సన్సేషన్ కాంబినేషన్‌లో అత్యున్నత నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ సుకుమార్ రైటింగ్ సంస్థతో కలిసి ఈ ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సినిమాను నిర్మించింది. విడుదలకు ముందే ప్రీరిలీజ్ బిజినెస్‌లో ఇండియాలో సరికొత్త రికార్డును నెలకొల్పిన ఈ చిత్రం సినిమా విడుదల రోజు ప్రీమియర్‌స్ నుంచే సన్సేషనల్ బ్లాకబస్టర్ అందుకుంది. అల్లు అర్జున్ నట విశ్వరూపంకు, సుకుమార్ వరల్డ్ క్లాస్ టేకింగ్.. ప్రపంచ సినీ ప్రేమికులు ఫీదా అయిపోయారు. ముఖ్యంగా ఇండియాలో ఈ చిత్రం సృష్టించిన రికార్డుల పరంపరకు ఆకాశమే హద్దుగా ఉంది. సినిమా తొలి రోజు నుంచే 32 రోజు వరకు వసూళ్లలో వరుసగా ఇండియా ఆల్‌టైమ్ రికార్డులు సృష్టించిన తాజాగా ఈ చిత్రం కేవలం 32 రోజుల్లో 1831 కోట్లు వసూలు చేసి ఇండియా చరిత్రలో ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది.



# యష్ టాక్సిక్ గ్లింప్స్ రిలీజ్

రాకింగ్ స్టార్ యష్.. కె.జి.యఫ్ ఫ్రాంచైజీ చిత్రాలతో గ్లోబల్ రేంజ్ స్టార్ డమ్‌ను సొంతం చేసుకున్న కథానాయకుడు. ఈ సినిమాతో అన్నీ రికార్డులను క్రాస్ చేసి సరికొత్త రికార్డులను క్రియేట్ చేశారు యష్. తాజాగా ఈయన కథానాయకుడిగా నటిస్తోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోనప్స్' . తాజాగా ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. రా లుక్‌తో కనిపిస్తోన్న పోస్టర్‌లో తెలియని రహస్యమేదో దాగుందని అర్థమవుతుంది. యష్ పుట్టినరోజు సందర్భంగా ఓ సర్‌ప్రైజ్ ఉంటుందని మేకర్స్ పోస్టర్ ద్వారా ప్రకటించారు. యష్ తన సోషల్ మీడియాలో పోస్టర్‌ను పోస్ట్ చేసి, అతన్ని పరిచయం చేయబోతున్నాం అంటూ రాశారు. పోస్టర్‌ను గమనిస్తే టక్సెడో, ఫెడోరా డ్రెస్‌లో యష్ ఓ వింటేజ్ కారుని అనుకుని స్టైల్‌గా సిగరెట్ తాగుతున్నారు. 'అతని అంతులేని ఉనికి మీ అస్తిత్వానికి సంక్షోభం' అనే ట్యాగ్ లైన్ అతని నిగూఢమైన ప్రయాణాన్ని తెలియజేస్తోంది. పోస్టర్ ఇంటర్నేషనల్ లుక్‌లో కనిపిస్తోంది. యష్ రాబోతున్న సినిమా 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోనప్స్'పై అంచనాలను పెంచుతోంది. యష్ పుట్టినరోజు సందర్భంగా జనవరి 8 ఉదయం 10 గంటల 25 నిమిషాలకు సర్‌ప్రైజ్‌నిస్తామిన ఈ సందర్భంగా మేకర్స్ తెలియజేశారు.

# జనవరి7 బి ఏ రాజు 65వ జయంతి

తెలుగు సినీ పరిశ్రమలో 40 ఏళ్ళ పాటు నెంబర్ వన్ స్థానంలో సినీ జర్నలిస్టుగా, పిఆర్‌ఓగా, సినీ వార పత్రిక, వెబ్సైట్ అధినేతగా, నిర్మాతగా అందరికీ తలలో నాలుకగా వ్యవహరించిన బిఏ రాజు (జనవరి 7న) 65వ జయంతి సందర్భంగా ఒక స్పెషల్ స్టోరీ చూద్దాం. సూపర్ స్టార్ కృష్ణ వద్ద పబ్లిసిటీ వ్యవహారాలను చూసే పిఆర్‌ఓగా సినీ కేరీర్ ని ఆరంభించిన బిఏరాజు ఆ తరువాత ఆయన ప్రోత్సహంతోనే సినీ పాత్రికేయుడిగా రాణించారు. ఆంధ్రజ్యోతి, జ్యోతి చిత్ర, ఉదయం, శివరంజని, వంటి దిన, వార పత్రికలలో వివిధ హోదాలలో పనిచేసి అనంతరం తన సతీమణి బి జయ సహచర్యంతో 1994లో సూపర్ హిట్ వార పత్రిక స్థాపించి, తెలుగు సినీ వార్తాపత్రికలలో సంచలనం సృష్టించారు. ఆయన మరణం వరకు ఒక్క సంచిక మిస్సవకుండా 27 సంవత్సరాలపాటు పత్రికను దిగ్విజయంగా నిర్వహించారు అంటే ఆయన అఖుంటిత దీక్ష ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.



# నా కెరీర్‌లో బెస్ట్ కారెక్టర్ 'గేమ్ చేంజర్'

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ క్రమంలో చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా అంజలి మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన విశేషాలివే..

**సంక్రాంతికి మీ రెండు చిత్రాలు వస్తున్నాయి? దాని గురించి చెప్పండి?**

ఏ యాక్టర్‌కి అయినా సరే సంక్రాంతికి సినిమా వస్తుందంటే ఆనందంగా ఉంటుంది. తెలుగులో గేమ్ చేంజర్, తమిళంలో విశాల్ చిత్రం రాబోతోంది. ఈ రెండు చిత్రాలకు మంచి రెస్పాన్స్ వస్తుందని ఆశిస్తున్నాను.

**గేమ్ చేంజర్‌లో మీ కారెక్టర్ గురించి చెప్పండి?**

గేమ్ చేంజర్‌లో నా పాత్ర పేరు పార్వతి. మా అమ్మ పేరు కూడా పార్వతి. శంకర్ కథ చెప్పినప్పుడు.. కారెక్టర్ పేరు చెప్పినప్పుడు మా అమ్మే గుర్తుకు వచ్చారు. ఆ విషయాన్ని ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చెబుదామని అప్పటి నుంచీ వెయిట్ చేస్తూనే వచ్చాను. ఈ కారెక్టర్ నా నుంచి చాలా డిమాండ్ చేసింది. నేను కూడా అదే స్థాయిలో నటించానని అనుకుంటున్నాను. శంకర్ నా పర్ఫామెన్స్‌ను చూసి చాలా చోట్ల మెచ్చుకున్నారు. ఇది నా కెరీర్‌లో ది బెస్ట్ చిత్రం, కారెక్టర్ అవుతుంది. సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ మంచి పేరు వస్తుంది.

**మీ పాత్ర కోసం మీరు చేసుకున్న ప్రిపరేషన్స్ ఏంటి?**

పార్వతి పాత్ర కోసం నేనేమీ ప్రత్యేకంగా ప్రిపేర్ అవ్వలేదు. నా పాత్రలో సస్పెన్స్, ట్విస్ట్ ఉంటుందని శంకర్ ఆల్రెడీ చెప్పారు. కాబట్టి ఇంకా నేను ఆ కారెక్టర్ గురించి ఎక్కువగా చెప్పకూడదు. అది థియేటర్‌లో ఆడియెన్స్ చూసినప్పుడు చాలా ఫ్రెష్‌గా ఉంటుంది. సెట్స్ నుంచి వచ్చినా కూడా ఈ పాత్ర చాలా రోజులు నన్ను వెంటాడుతూనే వచ్చింది. నా కెరీర్‌లో ఇదే బెస్ట్ కారెక్టర్.

**మీ పాత్రకు నేషనల్ అవార్డు వస్తుందని అంతా అంటున్నారు?**

నేను కూడా కథ విన్నప్పుడు అలానే అనుకున్నాను. నాక్కూడా అలానే అనిపించింది. అంతా అంటున్నట్టుగా అదే నిజమైతే అంతకంటే గొప్ప విషయం, సక్సెస్ ఇంకేం ఉంటుంది. ఆ దేవుడి దయ వల్ల అది నిజం కావాలి.





# పార్వతీ మాతగా కాజల్ అగర్వాల్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి వస్తున్న అప్డేట్లు అందరిలోనూ ఆసక్తిని పెంచేస్తున్నాయి. ఇక ప్రతీ సోమవారం ఒక అప్డేట్ ఇస్తూ 'కన్నప్ప'ని జనాల్లోకి మరింత తీసుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో పార్వతీ మాతగా నటించిన కాజల్ అగర్వాల్ లుక్‌ను రీసెంట్‌గా కన్నప్ప టీం రివీల్ చేసింది. ఇప్పటికే ఈ సినిమాలోని విభిన్న పాత్రలను పోషించిన దిగ్గజ నటీనటుల పోస్టర్‌లను రిలీజ్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ చిత్రం నుంచి మోహన్‌బాబు, మోహన్‌లాల్, మధుబాల, శరత్‌కు మార్, దేవరాజ్, హీరోయిన్ ప్రీతి ముకుందన్ పాత్రలకు సంబంధించిన లుక్‌ను రివీల్ చేశారు. తాజాగా కాజల్ అగర్వాల్ కారెక్టర్‌ను రివీల్ చేశారు. పార్వతీ దేవీగా కాజల్ అగర్వాల్ కన్నప్ప చిత్రంలో ఆడియెన్స్‌ను మెప్పించనున్నారు. ముల్లో కాలు ఏలే తల్లి.. భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి.. శ్రీకాళ హస్తిలో వెలసిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక అంటూ పార్వతీ మాతను విశ్లేషిస్తూ కాజల్ అగర్వాల్ లుక్‌ను రివీల్ చేశారు. ఈ లుక్‌ను చూస్తుంటే కాజల్ కెరీర్ బెస్ట్ కారెక్టర్ కాబోతోందని అనిపిస్తోంది. దైవత్వం ఉట్టి పడేలా ఈ లుక్ కనిపిస్తోంది.

# ఉత్కంఠభరితంగా 'కానిస్టేబుల్' టీజర్

క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌లకు ఆడియెన్స్ ఎప్పుడూ మొగ్గు చూపుతూనే ఉంటారు. అలాంటి ఓ ఇంటెన్స్ జానర్ మూవీతో వరుణ్ సందేశ్ రాబోతున్నారు. వరుణ్ సందేశ్ హీరోగా ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వం లో జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై బలగం జగదీష్ నిర్మిస్తున్న చిత్రం "కానిస్టేబుల్". ఈ చిత్రంతో మధులిక వారణాసి హీరోయిన్‌గా పరిచయం కానున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన రిలీజ్ చేశారు. ఈ టీజర్ చూస్తుంటే సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ మూమెంట్స్ ఇచ్చేలా ఉంది. ఓ అమ్మాయి అతి దారుణంగా హత్యకు గురవ్వడం, ఆ



హత్యను ఛేదించే పోలీస్ కానిస్టేబుల్ పాత్రలో వరుణ్ సందేశ్ కనిపించబోతున్నారని టీజర్ చూస్తే తెలుస్తోంది. ఇక ఈ టీజర్‌లోని విజువల్స్ మరియు ఆర్ఆర్ క్రైమ్, థ్రిల్లర్ జానర్‌కు తగ్గట్టుగా ఉన్నాయి. ఈ టీజర్‌తో ఒక్కసారిగా అంచనాలు పెంచేసింది చిత్రయూనిట్. నాలుగు భాషల్లో ఈ టీజర్ అందుబాటులో ఉంది. ఈ టీజర్‌ను రిలీజ్ చేసిన అనంతరం ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన మాట్లాడుతూ..లి 'కానిస్టేబుల్ టీజర్ ఉత్కంఠభరితంగా ఉంది. వరుణ్ సందేశ్ కానిస్టేబుల్‌గా ఓ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతున్నారని అర్థం అవుతోంది. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలి. వరుణ్ సందేశ్‌కు మరింత మంచి పేరు రావాలి. దర్శక, నిర్మాతలు ఇలాంటి డిఫరెంట్ కంటెంట్‌తో సినిమాలు చేసి సక్సెస్ కొట్టాలి. త్వరలోనే ఈ చిత్రం ఆడియెన్స్ ముందుకు వస్తుంది. తప్పకుండా చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

# ఇలాంటి సినిమా మీరెప్పుడు చూసుండరు ట్రైలర్ రిలీజ్



రాజాకృష్ణ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్న తాజా చిత్రం 'ఇలాంటి సినిమా మీరెప్పుడు చూసుండరు'. తెలుగులోనే కాదు ప్రపంచ సినిమా చరిత్రలోనే ఎవరు చేయని విధంగా ఒకే షాట్లో సినిమా మొత్తాన్ని తెరకెక్కించి అందరిని ఆశ్చర్యశకితులను చేశాడు ప్రొడ్యూసర్, రైటర్, డైరెక్టర్, హీరో. అంతే కాకుండా ఇంతవరకు ఎవరు చేయలేని రీతిలో ట్రైలర్‌ను సైతం ఎంతో వినుత్నంగా, ఎంతో వైవిధ్యభరితంగా కట్ చేసి.. సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తున్నారు. ఎంతో గ్రాండ్‌గా జరిగిన ట్రయిలర్ రిలీజ్ ఈవెంట్‌కు సంబంధించి విశేషాలు తెలుసుకుందాం. ఈ సందర్భంగా హీరో సూపర్ రాజా మాట్లాడారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కు వచ్చిన మీడియా మిత్రులకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా తనకోసం మహబూబాబాద్, నెల్లూరు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సినిమాను తెరకెక్కించడమే కాదు ప్రమోషన్స్ కూడా చాలా వినూత్నంగా చేసినట్లు వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 17 నగరాల్లో 924 ప్రమోషన్లు చేసినట్లు తెలిపారు.

# కళావేదిక ఫిల్మ్ మ్యూజిక్ అవార్డ్స్

కళావేదిక అవార్డ్స్ 59వ వార్షికోత్సవం సంద ర్భంగా బస్సా శ్రీనివాస్ గుప్త, భువన ఆధ్వ ర్యంలో గీతరచయితలకు, గాయనీగాయకులకు, సంగీతదర్శకులకు అవార్డులు అందించడం జరిగింది. ఆర్.వి. రమణమూర్తి ఎటువంటి ఆశయాల మేరకు కళావేదికను స్థాపించారో ఆ ఆశయాలను ఆయన కుమార్తె భువన సఫలం చేస్తూ ఈ అవార్డుల కార్యక్రమం నిదర్శనంగా చెప్పవచ్చు. జనవరి 4వ తేదీన హైదరాబాద్ లోని ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్ లో జరిగిన ఈ కార్యక్రమానికి వాసవి గ్రూప్స్, ఉప్పల ఫౌండేషన్, మనెపల్లి జ్యువలరీ శ్రీ చరణ, కమ్యూనికేషన్ సదరన్ ట్రావెల్స్ పార్టీలు స్పాన్సర్లు సహాయక సహకా రాలతో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి కల్వ సుజాత గుప్త, దర్శకులూ ముప్పలనేని శివ, ఇంద్రగంటి మోహన్ కృష్ణ, సంగీత దర్శకులు ఆర్.పి.పట్నాయక్, ఎమ్ ఎమ్ శ్రీలేఖ, సింగర్ కౌసల్య, ప్రఖ్యాత సినీనటులు నందమూరి తారక రామారావు మనవరాలు నందమూరి రూపాదేవి, కొల శ్రీనివాస్, గంధం రాములు, ఎల్.ప్రసన్నకు మార్, వినయ్ హరిహారన్ తదితరులు పాల్గొన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044